సమావేశము - IV
వాల్యూము - I
నెం. 9

వెల : రూ. 90-00
21 సెప్టెంబరు, 2019
శనివారం,
(శక సం. 1941,
భాద్రపదం బ. - 7)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజీ. నెం.

1. ప్రశ్నోత్తరాలు ... 1
2. వాయిదా ప్రతిపాదన ... 24
3. ప్రభుత్వ బిల్లులు : ... 25
   1. 2019, తెలంగాణ సివిల్ కోర్టుల (సవరణ) బిల్లు
      (2019 సం.వు ఎల్. ఎ. బిల్లు నెం. 10)
   2. 2019, తెలంగాణ పురపాలికల బిల్లు (2019 సం.వు. ఎల్. ఎ. బిల్లు నెం.11)
4. ప్రకటన : ... 27
   నక్షత్రపు గుర్తుగల మరియు నక్షత్రపు గుర్తులేని ప్రశ్నల గురించి
5. 2019-2020 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ- వ్యయ పట్టిక (బడ్జెట్) ... 40
   క్రింద పేర్కొన్న గ్రాంట్ల మంజూరు కొరకు :
   1. గవర్నరు మరియు మంత్రిమండలి
   2. సాధారణ పరిపాలన మరియు ఎన్నికలు
   3. సమాచారం మరియు పౌరసంబంధాలు
   4. రాష్ట్రశాసనమండలి
   5. న్యాయపాలన
   6. విత్త పాలన, ప్రణాళిక, సర్వేలు మరియు గణాంకాలు

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి
		శ్రీ బి. కమలాకర్
		శ్రీ ఇ. సంజీవరావు
		శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(నాలుగవ సమావేశము – తొమ్మిదవ రోజు)

శనివారము, సెప్టెంబరు 21, 2019

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్:– అందరికీ నమస్కారం. ప్రశ్నోత్తరాలను ప్రారంభించడానికి ముందు గద్వాల నియోజకవర్గ గౌరవ శాసన సభ్యులు శ్రీ బి. కృష్ణమోహన్‌రెడ్డిగారికి నా తరఫున మనందరి తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియపరుస్తున్నాను. అదే విధంగా పరిగి నియోజకవర్గానికి చెందిన మరొక గౌరవ సభ్యులు శ్రీ కె. మహేష్‌రెడ్డిగారు నిన్న కారు ప్రమాదానికి గురై, గాయాలతో ఆసుపత్రిలో చేరారు. వారు త్వరగా కోలుకోవాలని మనందరి తరఫున భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

ప్రశ్న నెం.49 (10)

శ్రీమతి గొంగిడి సునీత, శ్రీమతి ఎమ్. పద్మా దేవేందర్ రెడ్డి, శ్రీమతి అజ్మీరా రేఖ:– వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) పేద కుటుంబాలలోని ఆడబిడ్డల వివాహాల కోసం ఆర్థిక సహాయం అందించడానికి ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఈ పథకాల క్రింద ఇప్పటివరకు ఆర్థికంగా లబ్ధి పొందిన కుటుంబాల సంఖ్య ఎంత;

(ఇ) ఈ పథకాల కోసం ఖర్చు చేస్తున్న నిధుల వివరాలు ఏమిటి?

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ గంగుల కమలాకర్):– (అ) అవునండీ.

(ఆ) ఈ పథకాల క్రింద లబ్ధిదారుల సంఖ్య దిగువ పేర్కొనడమయింది.

	2014-15	2015-16	2016-17	2017-18	2018-19	2019-20	మొత్తం
బీసీ	-	-	26046	57753	74472	30472	188743
ఇబీసీ	-	-	752	3722	8103	4001	16578
ఎస్‌టి	2482	17353	13516	16326	16500	7148	73325
మైనారిటి	5443	27695	23521	24941	34244	11930	127774
ఎస్‌సి	5105	30568	22454	25224	30606	12074	126031
మొత్తం	**13030**	**75616**	**86289**	**127966**	**163925**	**65625**	**532451**

(ఇ) పథకాల కోసం ఖర్చు చేస్తున్న నిధుల వివరాలను దిగువ పేర్కొనడమయింది.

(రూ. లక్షలలో)

	2014-15	2015-16	2016-17	2017-18	2018-19	2019-20	మొత్తం
బీసీ	-	-	13283.00	36342.00	62443.00	29239.00	141307.00
ఇబీసీ	-	-	383.00	2340.00	6641.00	3762.00	13126.00
ఎస్‌టి	1265.00	8850.00	6893.00	10862.00	14678.00	6888.00	49436.00
మైనారిటీ	2775.00	14124.00	11995.00	16223.00	29184.00	11554.00	85855.00
ఎస్‌సి	2603.00	15589.00	11451.00	16602.00	27406.00	11833.00	85484.00
మొత్తం	**6643.00**	**38563.00**	**44005.00**	**82369.00**	**140352.00**	**63276.00**	**375208.00**

శ్రీమతి గొంగిడి సునీత:- ధన్యవాదాలు అధ్యక్షా. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఈ రెండు పథకాలు కూడా భారతదేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో అమలు చేస్తున్నది. ప్రతి పేదింటి ఆడపిల్లకు మేనమామ లాగా వారు ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. అందుకు మేమంతా గర్విస్తున్నాము. కళ్యాణలక్ష్మి అందుకుంటున్న సందర్భంలో మొన్న జరిగిన ఎన్నికల సందర్భంగా కొంత ఆటంకం రావడం, చెక్కుల పంపిణీ విషయంలో జాప్యం జరిగిందన్న ఫిర్యాదులు వచ్చినప్పటికీ అప్పుడు ఎన్నికల సమయం కావడం వలన మేము ప్రభుత్వంలో లేము అని చెప్పగలిగాము. ఈ సందర్భంగా మంత్రిగారిని నేను కోరేది ఏమిటంటే మొదటగా బి.సి. కార్పొరేషన్ నుండి రావలసిన నిధులు ఆలస్యంగా వస్తున్నాయి. ఎస్.టి.లకు తొందరగా వస్తున్నాయి. ఈ విషయంలో త్వరితగతిన వారికి ఇందుకు సంబంధించిన డబ్బులు ఇప్పించవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే ఈ పథకం ద్వారా మన ప్రభుత్వానికి చాలా మంచి పేరు వచ్చింది. దాన్ని కొనసాగించవలసిన అవసరం ఉంది. అదే విధంగా తహసీల్దార్లకు క్షేత్రస్థాయిలో సరైన మార్గదర్శకాలు లేవు. ఉదాహరణకు ఒక అమ్మాయికి 12 లేదా 13 ఏళ్ల వయసున్నప్పుడు పెళ్లి చేసినట్లయితే, అది చట్టప్రకారం చెల్లదు. తరువాత ఆ అమ్మాయికి 18 ఏళ్ల తరువాత పెళ్లి చేస్తే, ఈ కళ్యాణలక్ష్మి వర్తించదని, తిరస్కరించిన సందర్భాలున్నాయి.

మరొక విషయం ఏమిటంటే- అబ్బాయికి అది రెండవ వివాహం అయితే, అమ్మాయికి అది మొదటి పెళ్లి అయినప్పటికీ, కేసులను తిరస్కరిస్తున్నారు. ఇటువంటి రెండు సందర్భాలలో కేసులను రిజెక్ట్ చేయవలసిన అవసరం లేదనే విధంగా వారికి ఆదేశాలు జారీ చేయవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎం.వద్మా దేవేందర్‌రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రిగారు పేదింటి ఆడపిల్ల పెళ్లికొరకు ప్రవేశపెట్టిన అద్భుతమైన పథకం ఈ కళ్యాణలక్ష్మి. ముఖ్యంగా ఏ లక్ష్యాల కొరకైతే ఈ పథకాన్ని అమలు చేస్తున్నారో ఆ లక్ష్యాలకు మనం చేరువవుతున్నాము. ఒకటేమో పేదింటి ఆడపిల్ల పెళ్లి చేయడం, మరొక ముఖ్యమైన అంశం బాల్య వివాహాలను అరికట్టడం కూడా జరుగుతున్నది. ఇదివరకు గూడేలలో నివసించే గిరిజనులు తమ ఆడపిల్లలను అమ్ముకునేవారు. అక్కడి నుంచే ఈ పథకం పుట్టింది. ఒక్కవైపు రెసిడెన్షియల్ స్కూళ్లు, మరొక పక్క ఈ కళ్యాణలక్ష్మి పథకం ద్వారా పేదింటి ఆడపిల్లకు న్యాయం జరుగుతున్నది. అయితే, ఈ సందర్భంగా నేను రెండు విషయాలను తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడగదలచుకున్నాను.

ఈ పథకం కొరకు మీసేవ ద్వారా ధరఖాస్తు చేసుకుంటున్నారు. ఆన్‌లైన్ ద్వారా కూడా ధరఖాస్తులు చేసుకుంటున్నారు. మీసేవ ద్వారా అప్లై చేసుకున్నవారికేమో వారి దగ్గర ఫిజికల్ డాక్యుమెంటేషన్ ఉంటుంది కాబట్టి వారికి తొందరగా డబ్బులు అందుతున్నాయి. ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్నవారికి మాత్రం ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాబట్టి ఈ విధానాన్ని మీసేవ ద్వారానైనా కొనసాగించాలి లేదా కళ్యాణలక్ష్మి పథకాన్ని అమలు చేయడం కోసం ఎమ్మార్వో ఆఫీసుల్లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా ప్రేమ వివాహాలు మరియు కులాంతర వివాహాలు ఈ మధ్యకాలంలో ఎక్కువగా జరుగుతున్నాయి. సాధారణంగా మనం తల్లి పేరు మీద చెక్కులు ఇస్తున్నాము. కానీ, ఇటువంటి సందర్భాల్లో ఆ తల్లిదండ్రులు ఇటువంటి పెళ్లిళ్లను ఆమోదించకపోవడం వల్ల, ప్రేమ వివాహాలు చేసుకున్నవారికి ఈ పథకం అమలు కావడం లేదు. దీని ప్రయోజనం వారికి దక్కకుండా పోతున్నది. అదే విధంగా వరుడు ఉద్యోగస్తుడు అయినప్పుడు, ఈ కళ్యాణలక్ష్మి వర్తింపచేయడానికి నిరాకరిస్తున్నారు. ఇటువంటి గొప్ప పథకాన్ని చిన్నచిన్న లోపాలను సవరించుకున్నట్లయితే, భవిష్యత్తులో మనం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండే విధంగా ఈ పథకాన్ని అమలు చేయడానికి అవకాశం ఉంది. కాబట్టి ఈ అంశాలన్నిటికి సమాధానం ఇవ్వవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(JANAB SYED AHMED PASHA QUADRI, YAKUTPURA CONSTITUENCY) جناب سید احمد پاشاہ قادری

اسپیکر صاحب! حکومت تلنگانہ کی جانب سے سب سے زیادہ کامیابی کے ساتھ آج اگر کسی اسکیم پر عمل ہو رہا ہے تو وہ شادی مبارک و کلیانہ لکشمی ہے۔ میں یاد دلانا چاہتا ہوں کہ ہمارے فلور لیڈر جناب اکبر الدین اویسی صاحب نے ڈاکٹر وائی ایس راج شیکھر ریڈی صاحب کے دور میں سب سے پہلے شادی مبارک اسکیم کی تجویز پیش کی تھی جس پر ان کی حکومت نے اچھی شادیوں کا اہتمام کیا تھا۔ غریب لوگ قابل رحم ضرور ہوتے ہیں، لیکن ان کے بھی ناموس، عزت و وقار کا مسئلہ رہتا ہے، اس لئے وہ ان میں حصہ نہیں لے رہے تھے۔ 2014ء کے بجٹ سیشن میں اکبر الدین اویسی صاحب نے شادی مبارک اسکیم کی تجویز پیش کرتے ہوئے کہا تھا کہ اس میں یکمشت رقم دی جائے تو بہتر ہوگا۔ سی ایم صاحب نے اس کو فوری قبول کیا اور اس وقت سے لے کر آج تک سب سے زیادہ کامیابی کے ساتھ اگر کسی اسکیم پر عمل ہو رہا ہے تو وہ شادی مبارک و کلیانہ لکشمی اسکیم ہے۔ اس سلسلہ میں مجھے صرف یہی کہنا ہے کہ حالیہ چند سالوں میں اس کے چیکس کی اجرائی میں تاخیر ہوئی اور اس کی ایک وجہ یہ تھی کہ الیکشن کوڈ کی بنیاد پر اس کو روکا گیا تھا اور بعد میں اس کو جاری کیا گیا، لیکن ابھی بھی بہت سارے چیکس جاری ہونے ہیں۔ اس سلسلہ میں تحصیلدار کی جانب سے تحقیقات کی جاتی ہیں۔ اس میں تیزی پیدا کرتے ہوئے جلد سے جلد ان چیکس کی اجرائی کے انتظامات کرنے کے لئے آپ ہدایت دیں اور منڈل ریونیو دفاتر کو پابند کریں کہ حکومت نے اس میں جو سہولتیں فراہم کی ہیں، ان سے لوگوں کو استفادہ کا موقع دیا جائے۔ اکبر صاحب کے سب سے زیادہ بولنے پر سی ایم صاحب نے اس کے قواعد میں نرمی پیدا کی تا کہ غریبوں کو اس سے استفادہ کا موقع ملے۔ اس کے شرائط و قواعد میں زیادہ سختیاں نہیں ہیں۔ شناخت کے صرف ایک ثبوت کی بنیاد پر سی ایم صاحب نے اس کی منظوری کا اعلان کیا۔ بہر حال آج یہ سب سے اچھی اسکیم ہے جس پر عمل ہو رہا ہے۔ میں سمجھتا ہوں کہ 99% مستحق لوگوں کو اس اسکیم سے فائدہ حاصل ہو رہا ہے۔ ایک فیصد درخواستیں جو تکنیکی اعتبار سے قواعد کے خلاف ہوتی ہیں صرف ان ہی کو مسترد کیا جا رہا ہے۔ ان چیکس کی اجرائی میں جو تاخیر ہو رہی ہے میری گزارش ہے کہ اس کو ختم کر کے جلد سے جلد اجرائی کے انتظامات کریں تو بہتر ہوگا۔ شکریہ۔

10.10 ఉ. **శ్రీ నోముల నర్సింహయ్య:-** అధ్యక్షా, ఇంత గొప్ప పథకం దేశంలో ఎక్కడా లేదు. గతంలో ఆన్‌లైన్‌లో అప్లై చేసినప్పుడు దీనికి సంబంధించిన చెక్ లేకపోవడం వలన తల్లి పేరు మీద మరియు పిల్ల పేరు మీద వేర్వేరుగా కళ్యాణలక్ష్మి పథకానికి అప్లై చేసుకునే పరిస్థితి ఉండేది. నేను స్వయంగా మా జిల్లా కలెక్టరు గారికి లేఖలు వ్రాసి తద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి వెళ్లిన తర్వాత కొంత బాగానే ఉంది. అప్లై చేసుకునే ముందే వీఆర్ఓ, ఎమ్మార్వో సంతకాలు అవసరమని ఉండడం వలన ఆయన నెలల తరబడి తిప్పుతున్నారు. అందువలన ఆన్‌లైన్‌లో సర్పంచ్ సంతకం పెట్టిన తరువాత ఆర్డీఓకి పంపించేస్తే ఎమ్మెల్యే కౌంటర్ సంతకం చేస్తున్న సందర్భంలో ఖచ్చితంగా అప్లై చేసుకునే వారితో మాట్లాడుతున్నాము. వేలు వంకర పెడితే వెన్న వస్తుంది అన్న విధంగా వీఆర్వోలతో సంబంధం లేకుండా ఉండే విధంగా మంత్రి గారు ఆలోచించాలని తమరి ద్వారా ఈ చిన్న సబ్మిషన్ చేస్తున్నాను.

శాసనసభలో నేను అడిగిన 15 ప్రశ్నలకు ఒక్క సమాధానం కూడా రాలేదు. నిన్న సోషల్ మీడియాలో నాగార్జునసాగర్‌కి సంబంధించి శాసనసభ నిద్రపోతున్నదని ఇచ్చారు. ఇది చాలా అన్యాయం. కాబట్టి ఈ విషయాన్ని పరిశీలించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ గంగుల కమలాకర్:- అధ్యక్షా, గౌరవసభ్యులు మాట్లాడుతూ, ఇది చాలా మంచి పథకమని అన్నారు. ముఖ్యమంత్రిగారు ప్రమాణస్వీకారం చేసిన తర్వాత పేద బిడ్డలు వారి తలిదండ్రులకు భారం కాకూడదని ప్రభుత్వం ఏర్పడిన 4నెలల్లోనే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశ పెట్టారు. అంటే ముఖ్యమంత్రిగారికి పేదల పట్ల ఉన్న సానుభూతి ఏమిటనేది కనపడుతోంది. ప్రపంచంలోని ఏ దేశం గానీ, దేశంలోని ఏ రాష్ట్రం గానీ ఈ పథకం గురించి ఆలోచించలేదు. ఇది చట్టాల్లో ఉండి చేసింది కాదు. పోరాట యోధుడు పాలకుడు అయ్యాడు. కాబట్టి, ప్రజా సమస్యలు తెలిసిన వ్యక్తిగా, ప్రజల మధ్య ఉన్న వ్యక్తిగా వారి బాధలను అర్థం చేసుకుని హృదయంలో నుండి వచ్చిన పథకం. ఇది ముఖ్యమంత్రిగారికి ఇష్టమైన పథకంగా, మానస పుత్రికగా భావిస్తున్నాము. ముఖ్యమంత్రిగారు ఒక చోటకు వెళ్లినప్పుడు ఒక తల్లి ఏడ్చుకుంటూ వచ్చి, నా అల్లుడు నా బిడ్డను తీసుకుని వెళ్లడం లేదని చెప్పింది. ఎందుకు అని అడిగితే, మా అల్లుడికి ఇవ్వాల్సిన కొన్ని బకాయిలు ఉన్నాయని చెప్పింది. అప్పుడు ఈ తల్లి ఒక్కతే కాదు. మన రాష్ట్రంలోని చాలా మంది తల్లులు ఇలా బాధ పడుతూ ఉండవచ్చని కేసీఆర్ గారు ఆలోచించారు. తమ తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోయినప్పుడు, పుట్టిన పసిపాప తల్లిదండ్రులకు బిడ్డ కావచ్చు కానీ, నా తెలంగాణ బిడ్డ అని కేసీఆర్ గారు భావించుకుని నేనే ఒక మేనమామగా ఈ కళ్యాణలక్ష్మి పథకాన్ని తీసుకునిరావడం జరిగింది.

2014 సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు రూ.51వేలతో మొదలు పెట్టినప్పుడు ప్రజలలో ఈ పథకం యొక్క ఆవశ్యకత ఇంకా బాగా పెరిగిపోయింది. అందరూ సంతోషంగా ఉన్నారు. అల్లుడు వచ్చి బిడ్డలను తీసుకుని వెళ్లడం వలన చాలా కుటుంబాలు సంతోషంగా ఉన్నాయి. ఆయా కుటుంబాలు నవ్వితే ముఖ్యమంత్రిగారు నవ్వుతారు. ఈ పథకాన్ని ఇంకా పెంచాలనే ఉద్దేశంతో రూ.75వేల వరకు పెంచడం జరిగింది. తర్వాత రూ.1,00,116 చేశారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో మొదలైన ఈ పథకం రాను రాను బీసీలకు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల ఆడబిడ్డలకు కూడా వర్తింపచేయడం జరిగింది. అందువల్లనే నిరుపేద కుటుంబానికి చెందిన ఏ తల్లి కూడా నా బిడ్డ నాకు భారం కాదని ఆలోచిస్తోంది.

ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొంత మందికి కళ్యాణలక్ష్మి పథకం అందలేదని గౌరవ సభ్యురాలు శ్రీమతి గొంగిడి సునీత గారు అన్నారు. మార్చి మాసం కన్నా ముందు అప్లై చేసినవన్నీ క్లియర్ అయ్యాయి. మార్చి మాసం కన్నా ముందు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో రూ.300 కోట్లు కేటాయించడం జరిగింది. బీసీల్లో చాలా మంది లబ్ధిదారులు కళ్యాణలక్ష్మి పథకానికి అప్లై చేసుకున్నారు. ఈ పథకానికి ఎక్కువ డిమాండ్ బీసీల్లో ఉంది. కాబట్టి, ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ తర్వాత క్లియర్ చేద్దామని అనుకున్నాము. ప్రస్తుత బడ్జెట్‌లో రూ.700కోట్లు పెట్టుకోవడం జరిగింది. శాసనసభా సమావేశాలు ముగిసిన తరువాత కళ్యాణలక్ష్మి పథకానికి సంబంధించిన పెండింగ్ డబ్బులు యధావిధిగా ఇవ్వడం జరుగుతుంది. ఆర్థిక మాంద్యం వెంటాడుతున్నప్పటికీ, ఎక్కడా కళ్యాణలక్ష్మికి సంబంధించి బడ్జెట్ కేటాయింపులలో ఒక రూపాయి కూడా తగ్గించలేదు. ఈ విషయంలో ఎక్కడా అవినీతి జరగడంలేదు.

గౌరవ సభ్యురాలు పద్మాదేవేందర్‌రెడ్డి గారు మాట్లాడుతూ, మీసేవలో అప్లై చేసిన తర్వాత ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలా అని అడిగారు. మీసేవలో అప్లై చేస్తే సరిపోతుంది. లేకపోతే ఎమ్మార్వో ఆఫీసులో నేరుగా ధరఖాస్తు ఇవ్వవచ్చు. ఏ విధంగా అప్లై చేసినా క్రాస్ వెరిఫికేషన్ జరుగుతుంది. ఎమ్మార్వో నుండి ఆర్డీఓ వరకు ఎక్కడా అవినీతికి తావులేకుండా 99శాతం న్యాయబద్ధంగానే జరుగుతున్నాయి. ఎక్కడైనా ఒక శాతం అవినీతి ఉంటే దానిని ప్రభుత్వం అరికడుతుంది.

قادری صاحب السلام علیکم! شادی مبارک اسکیم کی ادائیگیاں چوبیسات ماہ سے رکی ہوئی نہیں ہیں۔ جاری بجٹ اجلاس کے ختم ہوتے ہی اس کے چیکس جاری کردئے جائیں گے۔ شادی مبارک اسکیم کی درخواستیں نہیں بلکہ کیا یہ کلیانا لکشمی اسکیم کی ہی زیادہ تر درخواستیں زیر التوا ہیں۔ اسمبلی کے اس اجلاس کے ختم ہوتے ہی اندرون ہفتہ ان شاء اللہ تمام کے تمام چیکس تقسیم کردئے جائیں گے۔

గౌరవ సభ్యులు నోముల నర్సింహయ్య గారు మాట్లాడుతూ, వీఆర్వో, ఎమ్మార్వో, సర్పంచ్‌ను పెట్టాలని అన్నారు. ప్రభుత్వం అధికారుల మీద బాధ్యత పెట్టాలి. కానీ, అధికారులు తప్పు చేయవద్దు అనే భావనతోనే ఎమ్మార్వో, వీఆర్వో, ఆర్డీఓలను బాధ్యులను చేయడం వలన ఎక్కడా తప్పులు జరగడంలేదు. బాల్య వివాహాలను అరికట్టడానికి ఆధార్ కార్డును ప్రవేశ పెట్టాలి. 18 సంవత్సరాల వయస్సు దాటి ఉండాలి. అక్కడక్కడా చిన్న చిన్న టాంపరింగ్‌లు జరిగినట్లు తెలిసింది. ఈ విషయంలో చర్యలు చేపట్టి వంద శాతం లబ్ధిదారులకు మాత్రమే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు మిస్‌యూజ్ కాకుండా చెందాలనేది ప్రభుత్వ లక్ష్యం. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పొందుతున్న వారి కుటుంబ సభ్యుల దీవెనలు ముఖ్యమంత్రిగారికి చెందుతున్నాయి. కాబట్టే, తెలంగాణలో బ్రహ్మాండంగా పరిపాలన జరుగుతోంది.

శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి:- అధ్యక్షా, అధికారుల వద్ద గాని, మరే విధంగానైనా డిలే అయినప్పుడు పెండింగ్ ఫర్ ఎమ్మెల్యే సిగ్నేచర్ అని వస్తుంది. కాబట్టి, ఆ కాలమ్‌ను తీసేయాలి. ఎందుకంటే ఎమ్మెల్యే సంతకం పెట్టడం లేదు అనే అపవాదు మనకు వచ్చే అవకాశం ఉన్నందున ఆ కాలమ్‌ను తొలగించాల్సిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి గొంగిడి సునీత:- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు నేను అడిగిన ప్రశ్నను మరచిపోయినట్లున్నారు. నేను అడిగిన ప్రశ్న ఏమంటే, చిన్న తనంలో అమ్మాయికి పెళ్లి అయినప్పటికీ, అది చట్ట ప్రకారం చెల్లదు. 18 సంవత్సరాలు నిండిన తర్వాత మరలా పెళ్లి చేసినప్పుడు కళ్యాణలక్ష్మి పథకం వర్తించదు అని అంటున్నారు. అదే విధంగా అబ్బాయికి ఇంతకు ముందు పెళ్లి జరిగి, అమ్మాయికి మొదటి పెళ్లి అయినప్పటికీ ఈ పథకం వర్తించకపోవడం, అబ్బాయి ప్రభుత్వ ఉద్యోగి లేక ఆర్టీసి ఉద్యోగి అయినప్పుడు అమ్మాయికి ఈ పథకం వర్తించకపోవడం అనే విషయాలను గమనించాలి. వీలైనంత వరకు జాప్యం లేకుండా అందరికీ సకాలంలో ఈ పథకాన్ని అందిస్తామని మంత్రి గారు చెప్పారు. రైతు చనిపోయిన తర్వాత వారం పది రోజుల్లో వారి కుటుంబ సభ్యులకు చెక్కు అందుతున్నందున రైతు బీమా పథకానికి చాలా మంచి పేరు వచ్చింది. కళ్యాణలక్ష్మి చెక్కును కూడా అవకాశాన్ని బట్టి, ఆ విధంగా అందజేస్తే మనకు ఉన్న గౌరవం ఇంకా రెట్టింపు అవుతుందని గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

10.20 ఉ. **శ్రీ గంగుల కమలాకర్:-** గౌరవ సభ్యురాలు శ్రీమతి పద్మాదేవేందర్‌రెడ్డిగారు చెప్పిన మాట వాస్తవం. ఎక్కడ పెండింగ్‌లో ఉన్నా ఎమ్ఎల్ఏ దగ్గర పెండింగులో ఉన్నట్లు చెబుతున్నారు. లబ్ధిదారులు అప్లై చేసుకోగానే మొదట ఎమ్ఆర్ఓ ఆఫీసుకు వెళతారు. ఎమ్ఆర్ఓ ఆఫీసులో పెండింగులో ఉందని భావిస్తారు. ఎమ్ఎల్ఏ గారిని డైరెక్టుగా అడగకుండా ఎమ్ఆర్ఓలను ప్రెజర్ చేస్తున్నారు. కొంత మంది ఒత్తిడి తట్టుకోలేక పెండింగు అని రాసుకుంటారు. ఎమ్ఎల్ఏల మీద ప్రెషర్ పడుతుంది. ఎమ్ఎల్ఏల వద్ద పెండింగులో ఉండదు. ఫైల్ వచ్చిన వెంటనే సైన్ చేసి పంపిస్తారు. ఎక్కడ ఫైల్ ఉన్నదని కంప్యూటర్‌లో కూడా అప్‌డేట్ చేస్తాము. ఫైల్ ఎమ్ఎల్ఏ ఆఫీసు నుంచి ఎమ్ఆర్ఓ ఆఫీసుకు వెళ్లగానే ఎమ్ఆర్ఓ ఆఫీసులో పెండింగులో ఉండదని ఆన్‌లైన్‌లో తెలుస్తుంది. చిన్నచిన్న సమస్యలు ఉన్నాయి. అవి కూడా పరిగణనలోకి తీసుకుంటాము. సునీతగారు ఒక ప్రశ్న అడిగారు. 16 సంవత్సరాలకు అమ్మాయి వివాహం చేసుకుంటే మాత్రం ఎట్టి పరిస్థితిలో కళ్యాణలక్ష్మి పథకం వర్తించదు. బాల్యవివాహాలు అరికట్టాలనే ఉద్దేశంతో 18 సంవత్సరాలు నిండిన వారికి మాత్రమే ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము. వారు చెప్పిన సమస్యలను పరిగణనలోకి తీసుకుంటాము. ఇంకా చాలా అంశాలను పరిశీలిస్తాము. ఇందులో ఏ విధంగా అయితే సరళీకృతం అవుతాయో అ విధంగా చేస్తాము. కళ్యాణలక్ష్మి పథకంద్వారా ఎలాంటి ఆటంకం లేకుండా ఇంకా సరళీకృతం చేస్తాము. ప్రభుత్వ ఉద్యోగులకు ఈ పథకం వర్తించదు. గ్రామీణ ప్రాంతాల్లో 1.5 లక్షల రూపాయలు, రెండు లక్షలు రూపాయలు అర్బన్‌లో ఆదాయం ఉన్న వారికే ఈ పథకం వర్తిస్తుంది. ఆ పరిమితి దాటి ఉంటే ఈ పథకం వర్తించదు. ఈ పథకం ముఖ్య ఉద్దేశం నిరుపేదలకు మేలు చేయాలని ప్రవేశపెట్టాము కాబట్టి ప్రభుత్వ ఉద్యోగులకు ఈ పథకం వర్తింప చేసే అవకాశం లేదు.

శ్రీ వంచిరెడ్డి కిషన్‌రెడ్డి:- అధ్యక్షా, అమ్మాయి తల్లిదండ్రులు ఆర్థిక స్థోమత లేని వారు అయి ఉండి వారి జీవన ప్రమాణాలు బాగుండాలని చిన్న ఉద్యోగి ఫ్యూన్ లేక ప్రైవేటులో పని చేస్తున్న అబ్బాయికి ఇచ్చి వివాహం చేస్తే దాన్ని పరిగణలోకి

తీసుకుని వీరికి వర్తించదు అని చెప్పడం కరెక్టు కాదు. తల్లిదండ్రుల స్థోమతను బట్టి మనము ఇస్తున్నాము. అబ్బాయి ఆర్థికంగా బాగున్నాడని రిజెక్ట్ చేయడం కరెక్ట్‌కాదు. చాలా మంది ఇవే ప్రశ్నలు మమ్మల్ని అడుగుతున్నారు. ఈ విషయంలో ఆలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ గంగుల కమలాకర్:- సునీతగారు అడిగినట్లు అమ్మాయికి రెండవ పెళ్లి అయితే కూడా స్కీమ్ వర్తిస్తుంది. అబ్బాయికి ప్రభుత్వ ఉద్యోగం ఉండి అమ్మాయి నిరుపేద కుటుంబానికి చెంది ఉంటే ఈ పథకం వర్తిస్తుంది. తప్పకుండా దాన్ని కూడా సరళీకృతం చేసుకోవాలి.

ప్రశ్న నెం.11 (33)

సర్వశ్రీ రసమయి బాలకిషన్, బాల్కసుమన్, శ్రీమతి గొంగిడి సునీత, శ్రీ వై. అంజయ్య:- పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) అసరా పింఛను పథకం క్రింద రాష్ట్రంలో ఫించన్లు పొందుతున్న వ్యక్తుల సంఖ్య ఎంత;

(ఆ) ఈ విషయం పై జిల్లావారీ, కేటగిరివారీ వివరాలు ఏమిటి;

(ఇ) సదరు ప్రయోజనం ఇచ్చినట్లుగా, వయోపరిమితిని 57 సంవత్సరాలకు తగ్గించిన తర్వాత కొత్తగా ఫించన్లు పొందే వ్యక్తుల సంఖ్య ఎంత;

(ఈ) ఆ వివరాలేమిటి ?

పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు):- (అ) ఆసరా ఫించన్లు పథకం క్రింద రాష్ట్రంలో 31-08-2019 తేదీ నాటికి మొత్తం 39,41,976 మంది వ్యక్తులు లబ్ధి పొందుతున్నారు.

(ఆ) జిల్లా వారీ, కేటగిరివారీ అసరా ఫించనుదారుల వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

(ఇ) ఇప్పటివరకు, సదరు ప్రయోజనం కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం రూ.23019.31 కోట్లు. ఆర్థిక సంవత్సరం వారీ వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

(ఈ) ప్రభుత్వ హామీ ఇచ్చిన విధంగా వయోపరిమితిని 57 సంవత్సరాలకి తగ్గించిన తర్వాత పింఛన్లను పొందేవారి సంఖ్యను కలెక్టర్ల ద్వారా నిర్ధారించడమవుతున్నది.

(ఉ) వర్తించదు.

ANNEXURE - I

Details to Answer (b) of LAQ.No.11 (Starred)

District and Pension category wise beneficiaries (as on 31.08.2019)

S.No	District Name	Total	OAP	Widow	Disabled	Toddy Tappers	Weavers	HIV	Filaria	FA To Beedi Workers	FA to Single Women
1	2	3	4	5	6	7	8	9	10	11	12
1	Adilabad	70821	24439	29637	7344	46	22	927	590	5518	2298
2	Badradri	106643	38441	48009	12906	151	20	1112	152	3	5849

3	Hyderabad	205562	59443	99058	27897	0	5	9840	37	54	9228
4	Jagtial	217339	55280	42190	17909	3587	2262	599	1410	89462	4640
5	Jangaon	78495	29599	27332	11989	3296	1679	432	480	2029	1659
6	Jayashankar	54387	22470	21204	6870	1668	861	0	38	41	1235
7	Jogulamba	68474	23803	28694	11336	393	2102	0	0	53	2093
8	Kamareddy	161060	47313	50042	18932	730	662	1262	535	37081	4503
9	Karimnagar	125559	47630	34543	21229	3759	2822	2299	576	9380	3321
10	Khammam	170155	61905	65895	26722	3213	472	2610	1266	1	8071
11	Komaram Bheem	51306	19893	20974	6621	133	503	0	485	83	2614
12	Mahabubabad	102379	40030	40271	15595	2975	383	0	230	13	2882
13	Mahabubnagar	99011	32402	43241	13777	649	511	2198	53	1805	4375
14	Mancherial	92349	33877	39158	12964	946	310	0	264	2334	2496
15	Medak	102410	35478	42741	8744	826	523	0	285	9638	4175
16	Medchal-Malkajigiri	111812	31898	53113	20625	427	153	0	129	170	5297
17	Mulugu	37253	14704	16466	4043	234	201	0	26	88	1491
18	Nagarkurnool	106745	45010	43182	13776	747	247	0	13	23	3747
19	Nalgonda	191911	64248	76342	30869	7610	2967	1771	717	0	7387
20	Narayanpet	78946	28883	31431	10133	999	2899	0	137	1232	3232
21	Nirmal	146210	32594	37251	10505	283	47	0	223	63157	2150
22	Nizamabad	260902	58932	72090	19883	1084	206	1679	401	96475	10152
23	Peddapalli	83447	32522	29875	13278	2272	793	1207	366	694	2440
24	Rajanna	116310	29919	23051	10747	2249	3932	0	917	43628	1867
25	Rangareddy	175639	60091	78826	27721	2115	784	0	43	16	6043
26	Sangareddy	142887	51965	64904	14935	771	773	2012	382	89	7056
27	Siddipet	167927	56437	51389	14999	2725	2250	843	1595	34415	3274
28	Suryapet	139738	46820	55117	20403	6977	925	838	1934	0	6724
29	Vikarabad	104896	35824	49363	12978	473	168	1137	217	41	4695
30	Wanaparthy	71606	27399	27812	11648	460	690	0	6	1001	2590
31	Warangal Rural	95666	37147	35466	13635	3275	1523	0	144	2042	2434
32	Warangal Urban	112811	35988	42946	15457	2536	2748	2813	424	7078	2821
33	Yadadri	91320	32558	32807	13266	5649	3212	0	450	900	2478
	Total	3941976	1294942	1454420	499736	63258	37655	33579	14525	408544	135317

ANNEXURE – II

Details to Answer (c) of LAQ.No.11 (Starred)

Financial Year wise funds spent by the Government

S.no	Financial Year	Funds spent by the Govt. (in crores)
1	2014-15	1,972.62
2	2015-16	3,066.34
3	2016-17	4,438.82
4	2017-18	5,301.83
5	2018-19	5,173.29
6	2019-20 (Upto July, 2019)	3,066.41
Total		23,019.31

శ్రీ బాల్కసుమన్:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారి మానవీయ కోణానికి మచ్చుతునక ఆసరా పించన్ల పథకం. నాకు తెలిసి భారతదేశంలో ఎక్కడా, ఏ రాష్ట్రంలో లేని అద్భుతమైన కార్యక్రమం. దిక్కుమొక్కులేని జనానికి నేనే పెద్ద దిక్కుగా అండగా ఉండాలని ముఖ్యమంత్రిగారు తీసుకొచ్చిన సమకాలీన సమాజంలో వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా తీసుకొచ్చిన మంచి కార్యక్రమం ఆసరా పించన్ల పథకం. నేను గౌరవ మంత్రిగారిని అడుగుతున్నదేమంటే ప్రభుత్వం సమర్పించిన లెక్కల ప్రకారం 31.08.2019నాటికి ముప్పై తొమ్మిది లక్షల నలభై ఒక్క వేల తొమ్మిది వందల డెబ్భై ఆరు మందికి ఈ పథకం వర్తిస్తుంది. రాష్ట్రప్రభుత్వం ఇప్పటివరకు 2329కోట్ల 31లక్షల రూపాయలు ఖర్చుపెట్టినట్లుగా ప్రభుత్వం చెబుతున్నది. ప్రభుత్వం గడిచిన 5 సంవత్సరాలుగా ఖర్చు పెట్టి పేదలకు అండగా ఉంటున్న ప్రయత్నంలో కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ పథకానికి సంబంధించి మనకు వస్తున్న మొత్తం నిధులెన్ని అని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

బయట కొంత మంది మేము ఫించ ఇస్తున్నాము, అంత ఇస్తున్నామని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకంలో భాగంగా ఇస్తున్న నిధులు ఎన్ని? గతంలో 29 రాష్ట్రాలు ఉండేవి, ఇప్పుడు 28 రాష్ట్రాలు ఉన్నాయి. భారతదేశంలో ఏ రాష్ట్రంలోనైనా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మన రాష్ట్రంలోలాగ రూ.2016, రూ.3016 ఆసరా పించన్ పథకం ఏదైనా రాష్ట్రంలో ఉన్నదా? ఈ పథకంలో రెండు, మూడు చిన్న చిన్న గ్యాప్స్ ఉన్నాయి. తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని నేను కోరుతున్నాను. భర్త చనిపోయిన తర్వాత విడోలకు వెంటనే డెత్ సర్టిఫికేట్ జారీ చేసి వాళ్లను కూడా ఆసరా ఫించను పథకంలోకి తీసుకొచ్చే విషయంలో కొంత డిలే అవుతున్నది. దాని విషయంలో ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా అని అడుగుతున్నాను. తంబ్ ఇంప్రెషన్ వల్ల పెద్ద వయస్సు వాళ్లకు ఇబ్బంది జరుగుతున్నది. ఆ ఇబ్బందులను అధిగమించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటో తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులను అడుగుతున్నాను.

శ్రీమతి గొంగిడి సునీత:- అధ్యక్షా, రెండు, మూడు విషయాలను క్లారిఫై చేయాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. గత ప్రభుత్వాలు ఆసరా ఫించన్లను ఏ విధంగా ఇచ్చే వారు, తెలంగాణ ప్రభుత్వం ఏ విధంగా ఇస్తున్నదనే విషయాన్ని తెలియజేయాలి. మంత్రిగారు చెప్పిన సమాధానంలో 23కోట్ల రూపాయలు ఇప్పటి వరకు ఆసరా ఫించన్ల ద్వారా ఇచ్చామని చెప్పాము. ఇందులో కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న వాటా ఎంత? రాష్ట్రప్రభుత్వం ఇస్తున్న వాటా ఎంత అనే విషయాలను స్పష్టంగా తెలియజేయాలని కోరుతున్నాను. ఎందుకంటే ఇతర పార్టీల నాయకులు కేంద్రప్రభుత్వం నుంచి షేర్ ఎక్కువగా వస్తున్నది. వీళ్లు ఇచ్చేదేమి లేదని బయట మాటలు మాట్లాడుతున్నారు. ఈ వేదిక ద్వారా ప్రజలకు స్పష్టంగా విషయం చెప్పాల్సిన అవసరం ఉంది కాబట్టి దయచేసి మంత్రిగారు ఈ విషయంలో ఖచ్చితమైన వివరాలు తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీల్లో ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు అప్‌లోడ్ కావట్లేదనే అపోహ ఉన్నది. ఈ విషయాన్ని కూడా క్లారిఫై చేయాల్సిందిగా కోరుతున్నాను. నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీల్లో నూతన ఫించన్లు అంటే ఎవరైతే 65సంవత్సరాలు దాటిన వాళ్లు,విడోలుగా ఉన్న వాళ్లు ఫించన్ కోసం అప్లై చేసుకోవడానికి అప్‌లోడ్ చేస్తుంటే ఆన్‌లైన్‌లో స్వీకరించడం లేదనే విషయాన్ని చెబుతున్నారు త్వరలోనే అన్ని మున్సిపాలిటీల్లో అమలయ్యే విధంగా చూడాలని గౌరవ మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

10.30 ఉ. **శ్రీ వై. అంజయ్య:–** అధ్యక్షా, ఆసరా పింఛను చాల మంచి పథకం. బయోమెట్రిక్ మిషన్లు 2జి నుంచి 4జికి మారిస్తే బాగుంటుంది. కొన్ని పోస్టాఫీసులు మరియు బ్యాంకులలో ఈ ఆసరా పింఛన్‌ను ఇస్తున్నారు. పింఛను తీసుకునే వారిలో గుడ్డి వారు, అంగవైకల్యం ఉన్నవారు, ముసలి వాళ్లకు బ్యాంకుల చుట్టూ తిరగడానికి ఇబ్బంది అవుతున్నది. ప్రతి ఊరికి పోస్టాఫీసు లేదు. పింఛను తీసుకోవడానికి 10, 15 కిలోమీటర్ల దూరం నుండి రావాలంటే, వారికి రూ.300/–ల నుండి రూ.400/–లు ఆటో కిరాయి అవుతుంది. ఈ పథకానికి ఇప్పటి వరకు రూ.23.00 కోట్ల డబ్బులు ఖర్చు చేశారు. కాబట్టి క్షేత్ర స్థాయిలో వారికి ఇబ్బంది కలుగకుండా చూస్తే బాగుంటుంది.

గ్రామాలలో బయోమెట్రిక్ మిషన్లు ఇచ్చి, విలేజ్ సెక్రటరీల ద్వారా పంపిణీ చేస్తే బాగుంటుంది. కల్లు మరియు వైన్ షాపుల వారు చిరిగిన నోట్లను తీసుకుని వెళ్లి బ్యాంకులకు ఇస్తారు. బ్యాంకు వారు ఆ నోట్లను పింఛనుదారులకు చెల్లిస్తారు. ఆ నోట్లు ఎక్కడా చెల్లుబాటుకాక తిరిగి కల్లు దుకాణాల వారికే ఇస్తే, తీసుకుంటారు. ఈ విధంగా జరగకుండా వంద రూపాయల నోట్లో లేకపోతే ఐదు వందల రూపాయల నోట్లో ఇచ్చే ప్రయత్నం చేయాలి. వారికి చాలా ఇబ్బంది కలుగుతుంది. ప్రతి గ్రామంలో అక్కడే విలేజ్ సెక్రటరీ ఆధ్వర్యంలో బయోమెట్రిక్‌తో ఇప్పించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ దానం నాగేందర్:– ధన్యవాదాలు అధ్యక్షా. ఈ ఆసరా పింఛను పథకం భారతదేశంలోని ఏ ముఖ్యమంత్రికి రానటువంటి గొప్ప ఆలోచన. పేద ప్రజలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఇటువంటి చారిత్రక నిర్ణయం తీసుకోవడం జరిగింది. మొన్న జరిగిన శాసనసభ ఎన్నికలలో ముఖ్యమంత్రి గారు ఎన్నికల ప్రణాళికలో ఒంటరి మహిళలు, వితంతువులు, వికలాంగులు అందరినీ ఈ పరిధిలోకి తీసుకువచ్చి, 57 సంవత్సరాల నుండే పింఛన్‌ను ఇవ్వాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చారు. ఆసరా పింఛను విషయంలో సంబంధిత మంత్రితోపాటు పౌర సరఫరాల శాఖకు కూడా ప్రమేయం ఉంటుంది.

హైదరాబాద్‌లో చాలా మందికి తెల్ల రేషన్‌కార్డు లేనందువల్ల పింఛన్లు ఆగిపోయాయి. నేను ఇంతకుముందే సివిల్ సప్లైస్ కమిషనర్ గారికి రెండు, మూడు రిప్రజంటేషన్లు పంపించడం జరిగింది. వారు ఇచ్చిన దాంట్లో జిల్లా వారీగా ఇచ్చారు. హైదరాబాద్‌కు సంబంధించి కల్లు గీత కార్మికులు ఎవరూ లేరని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మొత్తం పరిధిలోనా లేక కేవలం హైదరాబాద్, సికింద్రాబాద్‌లో లేరా అని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

హైదరాబాద్‌లో నాకు తెలిసి ముషీరాబాద్‌లో గాని, ఖైరతాబాద్‌లో గాని మిగతా నియోజకవర్గాలలో చాలా మంది పద్మశాలీలు ఉన్నారు. హైదరాబాద్‌లోని మణికొండకు వెళితే ఈరోజు కూడా కల్లు గీత కార్మికులు అక్కడ కల్లు గీస్తున్నారు. ఇవన్నీ ఆయన పరిధిలోకి ఎందుకు రాలేదు? ఒకవేళ ఇచ్చినటువంటి స్టేట్‌మెంట్ తప్పయితే, దానిని సరిదిద్ది, ఈ పరిధిలోకి అందరిని తీసుకురావాలి. అదేవిధంగా తెల్ల రేషన్‌కార్డు లేని చాలా మందికి ఆసరా పింఛన్లు ఆగిపోయాయి. వారందరూ ఈ పింఛను కోసం చాలా ఆత్రుతగా నిరీక్షిస్తున్నారు.

గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఆసరా పింఛన్ల విషయంలో ఎటువంటి ఇబ్బంది లేదని మొన్ననే చెప్పడం జరిగింది. ఈ క్రెడిట్ అంతా ముఖ్యమంత్రి గారికే దక్కుతుంది. ఆసరా పింఛను వల్ల లబ్ధిపొందే ప్రతి కుటుంబం ముఖ్యమంత్రి గారిని సంపూర్ణంగా ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను. ప్రస్తుతం ఉన్న చిన్న చిన్న సమస్యలను అధిగమించడానికి, సవరించాల్సిన లోపాన్ని సరిచేయడానికి ఎంత సమయం పడుతుందో, తెలియజేయాలని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ నండ్ర వెంకట వీరయ్య:– ధన్యవాదాలు అధ్యక్షా. నేను మూడు విషయాలు చెప్పదలచుకున్నాను. ఈ ఆసరా పింఛన్లలో వికలాంగులకు జిల్లా కేంద్రంలోనే మనం సర్టిఫికెట్లు ఇస్తున్నాం. మొన్న మా ఖమ్మంలో ఐదారు వేల మంది ఒకే రోజు వచ్చారు. నిజమైన వికలాంగులు అక్కడ సర్టిఫికెట్లు పొందలేకపోతున్నారు. ఎవరికైతే ఆసుపత్రిలో డాక్టర్లతో కొద్దిగా పరిచయం ఉందో, పైరవీకారులు కొంతమంది ఉన్నారో వాళ్లే సర్టిఫికెట్లు పొందుతున్నారు. ఆ విధంగా జరగకుండా 6 నెలలకు ఒకసారైనా నియోజకవర్గ కేంద్రాలలో క్యాంపులు ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

ఒంటరి మహిళలుగా నిర్ధారించే ఎంఆర్ఓలు ఈ అంశం మా పరిధిలోకి రాదని అంటున్నారు. ఎంపిడిఓలను అడిగితే ఎంఆర్ఓ సంతకం కావాలంటున్నారు. మరి దీనిని గ్రామ పంచాయతీ విఆర్ఓ ఇవ్వాలా, పంచాయతీ సెక్రెటరీ ఇవ్వాలా? అది రెండు శాఖల సమన్వయంతో ముడిపడి ఉంది. దానిని ప్రభుత్వం సరిచేయాలి.

వితంతువులకు సంబంధించి ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు తీసుకోవడం గాని, నింపడం గాని ఒక సంవత్సరం నుండి మా జిల్లాలో చేయడం లేదు. దానిని ప్రభుత్వం ఎప్పటిలోగా చేస్తుంది? కొన్ని చోట్ల సిగ్నల్స్ అందక కూడా ఫించన్లు లేటవుతున్నాయి. కాబట్టి బయోమెట్రిక్ సిస్టంలో వేలిముద్ర పద్ధతిని మార్చాలని డిఆర్‌డిఎ పి.డి. గారి దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగింది. సిగ్నల్స్ అందని ప్రాంతంలో ప్రత్యామ్నాయంగా ఎటువంటి చర్యలు తీసుకుంటారో, చెప్పవలసిందిగా కోరుతున్నాను. అలాగే వారి వయోపరిమితి 57 సంవత్సరాలకు తగ్గించారు. అది ఎప్పటి నుండి అమలు చేస్తారని, తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎల్విస్ స్టీఫెన్‌సన్:– అధ్యక్షా, మా క్రైస్తవులకు కొన్ని ఇబ్బందికర పరిస్థితులున్నాయి. తార్నాక, మారేడ్‌పల్లి ప్రాంతాలలో 70, 80 సంవత్సరాలు ఉన్న వృద్ధులు, ఎవరూ లేని వారు, బిడ్డ దగ్గరో, లేదా బంధువుల దగ్గరో ఉంటున్నారు. అటువంటి ఏరియాలలో వారికి ఆసరా పింఛన్లు ఇవ్వమని అంటున్నారు. కాబట్టి అటువంటి వారికి పింఛన్లు ఇవ్వాలని మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

(JANAB KAUSAR MOHIUDDIN, KARWAN CONSTITUENCY) جناب کوثر محی الدین

اسپیکر صاحب! آنریبل منسٹر صاحب سے میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ 2017 اور 2018 کے درمیان شہر حیدرآباد کے تمام منڈلس میں ماہانہ 1,000 روپئے پنشن دی جارہی تھی۔ میں سمجھتا ہوں کہ 2018 میں شہر کے تمام منڈلس میں چار تا پانچ مہینے تک لوگوں کو پنشن نہیں دی گئی تھی۔ اس سلسلہ میں ہم نے کئی مرتبہ ضلع کلکٹرس اور متعلقہ عہدیداروں سے ملاقات کرکے ان کو تفصیلات سے واقف کروایا۔ میں آپ کے ذریعہ حکومت کو بتانا چاہ رہا ہوں کہ غریب لوگوں کی پنشن تین تین، چار چار مہینے تک روک دی جاتی ہے جس کی وجہ سے انہیں بہت ساری تکالیف کا سامنا کرنا پڑتا ہے۔ میں ساتھ ہی ساتھ یہ بھی بتانا چاہ رہا ہوں کہ پنشن کے لئے ہمارے سی ایم صاحب نے حد عمر گھٹا کر 57 سال کی ہے۔ ہزاروں لوگ منڈل ریونیو دفاتر میں پنشن کے لئے اپنے فارمس داخل کرنے کے لئے آرہے ہیں لیکن ان کے فارمس کو قبول نہیں کیا جارہا ہے۔ آپ ان کی درخواستوں کو کب سے قبول کریں گے، اس کی تفصیلات آپ کو بتانے کی ضرورت ہے۔ میں یہی کہنا چاہ رہا ہوں۔ شکریہ۔

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు బాల్కసుమన్ గారు, సునీత గారు, అంజయ్య గారు, దానం నాగేందర్ గారు, సండ్ర వెంకట వీరయ్య గారు చాలా విషయాల గురించి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. వారు చెప్పిన అంశాలలో ఇబ్బందులు ఎక్కడా లేవు. చిన్న చిన్న పొరపాట్లు ఉన్నా, వాటిని మేము సవరించడం జరుగుతున్నది. ముఖ్యమంత్రి గారికి అత్యంత ప్రధానమైన పథకం ఇది. దేశంలో ఇంత పెద్ద పథకాన్ని ప్రవేశపెట్టి, ఇంత అమౌంటు ఇచ్చిన రాష్ట్రాలు కూడా లేవు. మనల్ని చూసి పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కూడా ఈ విధంగా ప్రజలకు కొంత సహాయం చేస్తున్నది.

ప్రభుత్వం ఈ పథకం క్రింద ఎంత ఖర్చు పెడుతుందని గౌరవ సభ్యులు అడిగారు. తెలంగాణ రాష్ట్రంలో ఆసరా పింఛను కింద ప్రతి సంవత్సరం ఇస్తున్నది రూ.9402.48 కోట్లు. దీని మీద రూ.9192.88 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది. కేంద్ర ప్రభుత్వం యొక్క వాటా ఎంత అని చాలా మంది సభ్యులు అడిగారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వాటా మొత్తం రూ.209.60 కోట్లు. చాలా చోట్ల ఇది మా కేంద్ర ప్రభుత్వ పథకమని గొప్పగా చెప్పుకుంటున్నారు. వారు ఇచ్చే వాటా ఎంత అని కూడా మీరు తెలుసుకోవాలి. ఇతర రాష్ట్రాలలో కూడా చాలా మంది దీని గురించి అడిగారు.

10.40 ఉ. ఉదాహరణకు కొన్ని రాష్ట్రాలలో పెన్షన్ విధానం ఏ విధంగా ఉందో మీకు వివరిస్తాను. రాజస్థాన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం 750 రూపాయలు, మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వం 600 రూపాయలు, భారత ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో 500 రూపాయలు, పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ 500 రూపాయలు,పంజాబ్ రాష్ట్రంలో 500 రూపాయలు చెల్లిస్తున్నారు. అంటే భారతదేశంలో ఎక్కువ మందికి ఎక్కువ పెన్షన్ ఇచ్చేది మన తెలంగాణ ప్రభుత్వమే అని గర్వంగా

తెలియజేస్తున్నాను. నేను దాదాపుగా 38సంవత్సరాల నుంచి రాజకీయాల్లో ఉన్నాను. ఒక గ్రామంలో పెద్ద మనిషి చాలా సంవత్సరాల నుంచి పరిచయం. నేను వస్తున్నాని తెలిస్తే రాయపర్తి దగ్గర రోడ్డు మీద కుర్చోని ఎదురు చూస్తుంటుంది. గతంలో నేను గ్రామానికి వెళ్లినప్పుడు 50,100 రూపాయలు ఇచ్చే అలవాటు ఉండేది. ఈ రెండు సంవత్సరాల క్రితం వెళితే వచ్చి నిలబడ్డది. నేను పలకరించి డబ్బులు ఇవ్వడానికి పోతే వద్దొద్దు నా పెద్ద కొడుకు కేసీఆర్ పెన్షన్ ఇస్తున్నాడు. మీరు ఇవ్వనవసరం లేదని మొక్కింది. మీ కోడలు మంచిగా చూసుకుంటున్నదా అని అడిగితే, అంతకు ముందు కోడలు సరిగా పలకరించకపోయేది, మనవడు, మనవరాలు కూడా నా దగ్గరికి రాకపోయేది. వెయ్యి రూపాయల పెన్షన్‌ను ఇచ్చినప్పుడు అత్తా బాగున్నావా? అని అడిగింది. 2,016 రూపాయలు పెన్షన్ ఇస్తున్నప్పటి నుంచి అత్తా చాయి తాగుతావా? కాఫీ తాగుతావా? మందులు వేసుకున్నావా? అని వూ కోడలు మంచిగా గౌరవిస్తుంది. మనవడు, మనవరాలు చాక్లెట్లకి, పిప్పరమెంట్లకి నా దగ్గరికి వస్తున్నారు. అదే నాకు సంతోషం. చనిపోయే ముందు నాకు కావలసింది నా కోడలు పలకరించాలి. మనవడు, మనవరాలు దగ్గరకి రావాలనే ఆశ ఉంటుంది. వృద్ధులు దేవునితో సమానంగా గౌరవ ముఖ్యమంత్రిగారిని పొగుడుతున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. చిన్న చిన్న లోపాల గురించి గౌరవ సభ్యులు చెప్పారు. అవి పెద్దగా ఇబ్బంది లేదు. పోస్టాఫీస్ వద్దు, పంచాయతీ కార్యదర్శి ద్వారా పెన్షన్ ఇవ్వాలని కొంత మంది గౌరవ సభ్యులు చెప్పారు. గతంలో కార్యదర్శులకు ఇస్తే నెలా, రెండు నెలలు, మూడు నెలలు దుర్వినియోగం చేసేవారు. దయచేసి మనం అర్థం చేసుకోవాలి. పోస్టు ఆఫీస్ ద్వారానే సరియైన రీతిలో ఇస్తున్నారు. ఇంకా అవసరమైతే గ్రామాలకు వెళ్లి ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. కొత్త పెన్షన్లు గురించి కూడా సర్వే చేయించాము. ఆ సర్వే ద్వారా ఇప్పటి వరకు ఆరు లక్షల మందిని గుర్తించడం జరిగింది. హైదరాబాద్ నగరంలో ఇంకా పూర్తి కాలేదు. ఈ నెలా చివరి వరకు సర్వే పూర్తి చేస్తాం. గౌరవ ముఖ్యమంత్రిగారు మొత్తం సర్వే రికార్డు తెప్పించుకొని 60 సంవత్సరాలు పూర్తి అయిన వారికే కాకుండా 57 సంవత్సరాలు నిండిన వారికి కూడా పెన్షన్లు ఇచ్చే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. హెచ్ఐవి బాధితులకు కూడా పెన్షన్లు ఇస్తున్నాము. గతంలో భర్త వదిలేసిన ఒంటరి మహిళల పరిస్థితి దయనీయంగా ఉండేది. మన భారతదేశంలో ఒంటరి మహిళలకు పెన్షన్లు ఇచ్చిన ఘనత మన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ గారికే దక్కుతుంది. "సదరన్" క్యాంపులకు గ్రామాలలో టోకెన్‌లు ఇస్తున్నాం. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా కేంద్రంలో, ప్రతి ఆరు నెలలకు ఒకసారి నియోజకవర్గాల్లో "సదరన్" క్యాంపు ఏర్పాటు చేస్తున్నాము. ఎక్కడైన చేయకపోతే సంబంధిత అధికారుల మీద చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ప్రశ్న నెం . 16 (9)

సర్వశ్రీ గువ్వల బాలరాజు, దుర్గం చిన్నయ్య, మహరెడ్డి భూపాల్ రెడ్డి :– రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) వ్యవసాయ అవసరాల కోసం వినియోగించే ఆటోరిక్షాలు, ట్రాక్టర్ ట్రేలర్లపై రవాణా పన్నును ప్రభుత్వం మినహాయించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఇప్పటి వరకు మినహాయించిన మొత్తం పరిమాణం ఎంత;

(ఇ) ఈ మినహాయింపు వల్ల లబ్ధి పొందిన వ్యక్తుల సంఖ్య ఎంత;

(ఈ) ఆ వివరాలేమిటి ?

రవాణా శాఖ మంత్రి (శ్రీ పువ్వాడ అజయ్ కుమార్):–

(అ) అవునండీ .

(ఆ) 1963, తెలంగాణ మోటారు వాహనాల పన్ను విధింపు చట్టం క్రింద 30/9/2019 త్రైమాసిక చివరి నాటికి రూ . 306.09 కోట్లను మినహాయించడమయింది.

(ఇ) 8,01,379 మంది (ఎనిమిది లక్షల ఒకవేయి మూడు వందల డెబ్భై తొమ్మిది మంది మాత్రమే) లబ్ధి పొందారు .

(ఈ) దిగువ పేర్కొన్న వాహనాల కేటగిరీకి ప్రభుత్వం మోటారు వాహనాల పన్నును మినహాయించింది లబ్ధిదారుల సంఖ్య క్రింది విధంగా వుంది.

వరుస సంఖ్య	వాహనాల కేటగిరీలు	లబ్ధిదారుల సంఖ్య
1	ఆటో రిక్షాలు	415801
2	వ్యవసాయ ప్రయోజనాల కోసం ట్రాక్టర్లు	183790
3	వ్యవసాయ ప్రయోజనాల కోసం ట్రైలర్	105642
4	మూడు చక్రాల గూడ్స్ క్యారియేజ్‌లు	96146
	మొత్తం :	801379

శ్రీ గువ్వల బాలరాజు:- అధ్యక్షా, తమరు గతంలో వ్యవసాయ శాఖామాత్యులుగా ఉన్నప్పుడు మా నియోజకవర్గానికి 150 ట్రాక్టర్లు ఇవ్వడం జరిగింది. దానికి గాను తమరికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వ్యవసాయం దండగ అన్న రోజులలో గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం ఏర్పాటైన తరువాత వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి రైతుల అవసరాలను గుర్తించి ఇటువంటి సహకారాన్ని అందించినందుకు ఎంతో మంది దళిత, బంజార, ఆదీవాసిలకు సబ్సిడిలపై ట్రాక్టర్లు రావడంతో వ్యవసాయంపై వారికి మక్కువ పెరిగినట్లుగా నేను భావిస్తున్నాను. మంత్రిగారు చెప్పిన సమాధానంలో నాకు ప్రత్యేకంగా కొంత సమాచారం అవసరం ఉంది. ట్రాక్టర్లకు, ట్రైలర్‌లకు విడివిడిగా ట్యాక్స్ మినహాయింపు ఇచ్చారా? లేదా మొత్తం కలిపి చెబుతున్నారా? ఒక వేళ మినహాయింపు చేసినట్లయితే మొత్తం గణాంకాలు తెలియపరచాలని కోరుతున్నాను. గత ప్రభుత్వంలో ఉన్న మినహాయింపు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత మినహాయింపు కలిపి ఫిగర్ చెబుతున్నారా? దానిని కూడా వర్గీకరించి చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను. త్రీటైర్ వాహనాలకు ట్యాక్స్ మినహాయింపు ఇచ్చినట్లు చెబుతున్నారు. ఆ వాహనాలకు ఎంత మేరకు ఇచ్చారు, పేద రైతాంగం ఉపయోగించుకొని వారి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. కాబట్టి, వారికి కూడా మేలు జరిగినట్లైతే మేము దీనిని విస్తృతంగా ప్రచారం చేసి రైతాంగానికి వ్యవసాయంపై ఇంకా శ్రద్ధ పెరిగే విధంగా తెలంగాణ ప్రభుత్వం సహకారం అందిస్తుందని అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తాము. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత వ్యవసాయంపై శ్రద్ధ పెట్టి వ్యవసాయ శాఖలో కొత్తగా 2,700 మందిని క్షేత్ర స్థాయిలో రైతులకు ప్రభుత్వ నుంచి అందే లబ్ధి గురించి సమాచారం అందిస్తూ రైతులకు ధైర్యాన్ని, వ్యవసాయం పట్ల మక్కువ పెంచే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తు సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ దుర్గం చిన్నయ్య:- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వచ్చిన తరువాత వ్యవసాయానికి ఉపయోగించే ట్రాక్టర్లు గానీ, వస్తువులను తరలించే మూడు చక్రాల ట్రాలీ ఆటోలకు సంబంధించి పన్ను బకాయిలను ఏ సంవత్సరంలో రద్దు చేయడానికి ఉత్తర్వులను జారీ చేసిందనేది ఒక ప్రశ్న, ఆటోరిక్షాలు సుమారుగా నాలుగు లక్షలని, వ్యవసాయ ట్రాలీలు 91వేలు అని, మొత్తం 8లక్షల వాహనాలు యజమానులు లబ్ధి పొందారని మంత్రిగారు సమాధానంలో చెప్పారు. 2014-2018 వ సంవత్సరం మార్చి 31 తారీఖు వరకు ఎంత మంది రైతులు ఎన్ని కోట్ల రూపాయలు లబ్ధి పొందారనే విషయాన్ని మంత్రిగారు తమరి ద్వారా తెలియజేయాలని కోరుకుంటున్నాను. అదేవిధంగా సంవత్సరానికి ప్రభుత్వంపై ఎన్ని కోట్ల రూపాయల భారం పడుతుందన్న విషయాన్ని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. 2014-2018వ సంవత్సరం వరకు వ్యవసాయ రంగంలో ఎంత మందికి ట్రాక్టర్లు, ట్రాలీలు, ఆటోరిక్షాలు అందజేశామనే విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను.

10.50 ఉ. అలాగే 2014 నుంచి 2018 వరకు ఈ రాష్ట్రంలో ఎంత మంది రైతులకు వ్యవసాయ ట్రాక్టర్స్, ట్రైలర్స్‌కు, ఆటోరిక్షాలకు రవాణా పన్ను మినహాయింపు ఇచ్చారో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు కోనప్ప:- అధ్యక్షా, రాష్ట్రంలో కొన్ని సామాజిక సేవా సంఘాలు, కొంత మంది వ్యక్తులు శవ దహనాలకు సహరిస్తున్నారు. ఆ కార్యక్రమానికి వాళ్లు వాహనాలు వాడుతున్నారు. ఆ విధంగా శవ దహనాలకు ఉపయోగించే వాహనాలకు పన్ను మాఫీ చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్:- అధ్యక్షా, మన తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఏర్పడిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రివర్యులు మూడు జీఓలు జారీ చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం

16.10.2014 నాడు జీ.ఓ.ఎంఎస్. నెం. 9, 10, 11 లను జారీ చేసింది. జీ.ఓ.ఎంఎస్. నెం..9 ద్వారా ట్రాక్టర్స్ మరియు ట్రైయిలర్స్‌కు రవాణా పన్ను మినహాయింపు ఇవ్వడం జరిగింది. జీ.ఓ.ఎంఎస్. నెం.10 ద్వారా ఆటోరిక్షాలు, మూడు చక్రాల రవాణా వాహనాలకు పన్ను మినహాయింపు ఇవ్వడం జరిగింది. 16.10.2014కు ముందు, ఈ మూడు జీఓలు రాక ముందు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందున్న రూ.76.26 కోట్ల అరియర్స్ ఏవైతే ఉన్నాయో వాటిని జీ.ఓ.ఎంఎస్. నెం.11 ద్వారా రైటాఫ్ చేయడం జరిగింది.

తెలంగాణ రాష్ట్రంలో ఎంతో మంది యువకులు స్వయం ఉపాధి కోసం ఆటోలు నడుపుకుంటున్నారు. ప్రయాణికుల రవాణ మీద వారి నిత్య జీవితం ఆధారపడి ఉంటుంది. స్వయం ఉపాధి కోసం ఉపయోగిస్తున్న 4,15,801 ఆటోలకు పన్ను మినహాయింపు ఇవ్వడం జరిగింది, అంటే 4,15,801 మందికి లబ్ధి చేకూర్చడం జరిగింది. వ్యవసాయ ప్రయోజనాల కోసం వాడుతున్న 183790 ట్రాక్టర్లు, 105642 ట్రైలర్స్‌కు పన్ను మినహాయింపు ఇవ్వడం జరిగిందని నేను ఇంతకు ముందు సమాధానంలో స్పష్టంగా చెప్పడం జరిగింది. 96146 మూడు చక్రాల గూడ్స్ క్యారేజ్‌లకు కూడా మనం పన్ను మినహాయింపు ఇచ్చాం. అయితే, గువ్వల బాలరాజు గారు మాట్లాడుతూ, ట్రాక్టర్స్, ట్రైలర్స్ వేరు వేరా అని అడిగారు. అవును సార్, ఈ రెండూ వేరు వేరుగా ఉంటాయి. పన్ను మినహాయింపు ఈ రెండింటికీ వేరు వేరుగా ఉంటుంది. అరియర్స్ రూ.76.26 కోట్లు రైటాఫ్ చేయడం జరిగింది. మూడు చక్రాల గూడ్స్ వాహనాల గురించి అడిగారు. అగ్రికల్చర్ పర్పస్, అగ్రికల్చర్ మార్కెటింగ్‌కి తీసుకెళ్లే మూడు చక్రాల గూడ్స్ వాహనాలు కావచ్చు, మూడు చక్రాల ఆటో రిక్షాలకు పన్ను మినహాయింపు ఇవ్వడం జరిగింది. దుర్గం చిన్నయ్య గారు అడిగిన ప్రశ్నలకు ఆల్‌రెడీ సమాధానం చెప్పాను. సభ్యులు కోనప్ప గారు మాట్లాడుతూ, శవ దహనాలకు, అంత్యక్రియలకు వాడే వాహనాలకు పన్ను మినహాయింపును వర్తింపజేయాలని కోరారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం 85 (8)

సర్వశ్రీ షకీల్ అమీర్ మహమ్మద్, దాస్యం వినయ్ భాస్కర్:– షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి,మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో ఇమామ్‌లు, మౌజంలకు గౌరవ వేతనాన్ని ప్రభుత్వం ఇస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఇప్పటి వరకు లబ్ధిపొందుతున్న ఇమామ్‌ల మొత్తం సంఖ్య ఎంత;

(ఇ) ఆ వివరాలేమిటి?

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కొప్పుల ఈశ్వర్):– (అ) అవునండీ.

(ఆ) 8013 మంది ఇమామ్‌లు , మౌజంలు లబ్ధి పొందారు.

(ఇ) వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది.

STATEMENT TO L.A.Q.NO.85 (STARRED) (PART-C)

Sl.No.	District	Total No. of Imams & Mouzans
1.	Adilabad	118
2.	Nirmal	159
3.	Mancherial	88
4.	Komarambheem Asifabad	91
5.	Karimnagar	298
6.	Jagtial	302
7.	Peddapalli	160
8.	Rajanna Sircilla	129
9.	Warangal (U)	206
10.	Warangal (R)	150
11.	Jangaon	118
12.	Jayashankar Bhupalapalli	150
13.	Mahabubabad	123
14.	Medak	259
15.	Sangareddy	834
16.	Siddipet	286
17.	Khammam	188
18.	Bhadradri Kothagudem	53
19.	Nalgonda	371
20.	Yadadri Bhuvanagiri	150
21.	Suryapet	233
22.	Nizamabad	577
23.	Kamareddy	286
24.	Mahabubnagar	483
25.	Nagarkurnool	222
26.	Jogulamba Gadwal	251
27.	Wanaparthy	105
28.	Ranga Reddy	257
29.	Medchal-Malkajgiri	127
30.	Vikarabad	149
31.	Hyderabad	1090
	Total	8013

శ్రీ దాస్యం వినయ్ భాస్కర్:- అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్న ఇమామ్‌లు, మౌజంలకు ఇస్తున్నటువంటి గౌరవ వేతనం విషయం మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం రాకముందు మేము మైనారిటీ సోదరుల ఆహ్వానం మేరకు రంజాన్, బక్రీద్ వంటి శుభ సందర్భాలలో మసీదులకు వెళ్లినపుడు అక్కడ ఉండే ఇమామ్‌లు, మౌజంల దయనీయ పరిస్థితులను మేము గమనించాము. వాళ్లు చాలా పేదరికంలో ఉండేవారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి గారు పెద్ద మనసుతో, నిత్యం ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు చేసే వారికి గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించి ముందు నెలకు మూడు వేల రూపాయలు ఇచ్చి, అనంతరం దాన్ని ఐదు వేల రూపాయలకు పెంచడం చాలా సంతోషం. వాళ్లు కూడా చాలా సంతోషంగా ఉన్నారు. ఈ ప్రభుత్వాన్ని, కేసీఆర్ గారిని వాళ్లు దీవించడం జరుగుతోంది. మొన్న పండుగ సందర్భంగా వెళ్లినపుడు వాళ్లందరూ ఒక విషయాన్ని మాకు విన్నవించు కున్నారు. వాళ్లకు రెండు నెలలకు, మూడు నెలలకు, ఒక్కొక్కసారి ఆరు నెలలకు ఈ గౌరవ వేతనం ఇస్తున్నట్లుగా చెప్పారు. అలా కాకుండా అది రెగ్యులర్‌గా అందేలా చేస్తే బాగుంటుంది. గ్రామ దేవతల గుళ్లల్లో కొంత మంది పూజారులు పని చేస్తున్నారు. వాళ్లకు కూడా ఏమైనా గౌరవ వేతనం ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? దయచేసి తెలియజేయాలని కోరుతున్నాను.

(JANAB MOHD.MOAZAM KHAN, BAHADURPURA CONSTITUENCY) جناب محمد معظم خاں

اسپیکر صاحب! میں آپ کے ذریعہ وزیر برائے اقلیتی بہبود سے یہ کہنا چاہ رہا ہوں کہ حکومت تلنگانہ اور ٹی آر ایس صاحب کی جانب سے جو قدم اٹھایا گیا ہے کہ ہر امام و موذنین کو اعزازیہ دیا جائے، ایم آئی ایم پارٹی اس کا خیر مقدم کرتی ہے۔ یہ بہت اچھا کام ہو رہا ہے۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے کہنا چاہ رہا ہوں کہ تلنگانہ میں ہزاروں امام و موذنین وقف بورڈ میں اپنی درخواستیں داخل کر چکے ہیں مگر وقف بورڈ کے عہدیداروں کی نااہلی کی وجہ سے ان درخواستوں کو ہنوز محمد دراز سے زیر التوا ہیں، منظور نہیں کیا جا رہا ہے۔ ائمہ و موذنین مجبور ہو کر ہمارے دفتر کو آ کر اس کی شکایت کر رہے ہیں۔ جب کوئی ایم ایل اے فیلڈ وزٹ کرتا ہے تو اس وقت متعلقہ فائل آگے بڑھتی ہے۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہ کہنا چاہ رہا ہوں کہ وقف بورڈ میں جتنی بھی درخواستیں زیر التوا ہیں، ان کی یکمشت کی جائے۔ حکومت اس نے پہلے تین ہزار روپئے ماہانہ اعزازیہ دینے کی تھی جس کو بڑھا کر اب پانچ ہزار روپئے کر دیا گیا ہے، لیکن کئی مہینوں سے وہ پیسے رکے ہوئے ہیں۔ میں منسٹر صاحب سے یہ گزارش کرنا چاہتا ہوں کہ جتنی بھی درخواستیں زیر التوا ہیں، آپ فوری وقف بورڈ کے ذریعہ ان کو منظور کروائیے اور ائمہ و موذنین کے جتنے پیسے رکے ہوئے ہیں، وہ پیسے فوری ان کو دلوائیے۔ شکریہ۔

శ్రీ కె.పి.వివేకానంద:- అధ్యక్షా, మా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సుమారు 120కి పైన మసీదుల్లో 50 శాతం పైన మసీదులకు చెందిన ఇమామ్‌లకు, మౌజంలకు గౌరవ వేతనం వస్తోంది. గౌరవ సభ్యులు మోజంఖాన్ గారు చెప్పినట్లు, 60 మసీదులకు సంబంధించిన అప్లికేషన్స్ వక్ఫ్‌బోర్డు దగ్గర పెండింగులో ఉన్నాయి. వీలైనంత త్వరగా వాటిని సమీక్షించి వీళ్లందరికీ కూడా మంజూరు చేయవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

శ్రీ కొప్పుల ఈశ్వర్:- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మైనారిటీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంలో మన గౌరవ ముఖ్యమంత్రి గారు కడు నిరుపేదలైన ఇమాములు, మౌజంలకు కూడా గౌరవ వేతనాలు ఇవ్వాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. ముస్లిం సమాజానికి సంబంధించిన అన్ని విషయాలు తెలిసిన వారు ఈ ఇమామ్‌లు, మౌజంలు. ఖురాన్ పట్ల మంచి అవగాహన ఉన్న వాళ్లకు కొంత శిక్షణ ఇచ్చి వాళ్లను ముస్లిం ప్రార్థనా మందిరాలైన మసీదుల్లో ఉంచడమన్నది అనేక సంవత్సరాలుగా జరుగుతున్నటువంటి విషయం.

11.00 ఉ. ఈ సందర్భంగా మసీదులలో ప్రార్థనలు నిర్వహించడం, వారి మత విశ్వాసాలను కాపాడటం, అదే విధంగా పండగల సందర్భంగా వారి బాధ్యతలను గుర్తుచేసి ముస్లింల సాంప్రదాయాలను కాపాడే బాధ్యతలో ఉండేవారు. మౌజంలు మసీదులకు సంబంధించిన మంచి, చెడులు చూసేటటువంటి వాళ్లు. ప్రధానంగా వీళ్లిద్దరూ మసీదులకు సంబంధించిన అన్ని విషయాలను పరిరక్షించే వ్యక్తులుగా ఉన్నవాళ్లు. గతంలో వీరి పరిస్థితి చాలా దయనీయంగా ఉండేది. మసీదు కమిటీలలో ఉండేవారు కొంత డబ్బులు కలెక్ట్ చేసి వారికి జీతం రూపంలో ఇస్తే తప్ప వారి జీవనోపాధి లేని సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత కచ్చితంగా వీరిని ఆదుకోవాలనే

ఉద్దేశంతోనే మంత్రిగారు ఈ యొక్క మంచి నిర్ణయాన్ని తీసుకోవడం వలన కోట్లాది మంది ముస్లిం సోదరులున్నటువంటి ఈ దేశంలో ఏ రాష్ట్రంలో ముస్లింల కోసం ఇంతమంచి కార్యక్రమం అమలు చేయలేదు. మొట్టమొదటగా మన రాష్ట్రంలోనే 5వేల మసీదులలో ఉన్నటువంటి 8013 మంది ఇమాములు, మౌజంలకు గౌరవ వేతనాన్ని ఈ టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2015 సంవత్సరంలోనే రూ.1000 గౌరవ వేతనంగా ప్రకటించి ఆ తరువాత మళ్లీ దానిని పునరాలోచించి 2017వ సంవత్సరంలో కూడా వారికిచ్చే గౌరవ వేతనాన్ని రూ.1000 నుంచి రూ.1500లకు పెంచడం జరిగింది. అదే విధంగా మళ్లీ మళ్లీ వారు రిక్వెస్ట్ చేసిన ప్రకారం ముస్లిం సోదరుల నుంచి వస్తున్న స్పందనను ఆధారం చేసుకొని ఇమాములు, మౌజంలకు ఇంకొంచెం గౌరవ వేతనాన్ని పెంచితే బాగుంటుందనే ఉద్దేశంతో 2018వ సంవత్సరంలో వారి గౌరవ వేతనాన్ని రూ.5,000లకు పెంచడం జరిగింది. ఇది చాలా సంతృప్తికరమైన పరిస్థితులలో ఈ గౌరవాన్ని పొందడం జరుగుతున్నది. దీనికి సంబంధించి ప్రభుత్వం ఖర్చు పెడుతున్నది 2016-17 సంవత్సరానికి 6 కోట్ల 94 లక్షల రూపాయలు. 2017-18 సంవత్సరానికి 10 కోట్ల 71 లక్షల రూపాయలు. 2018-19 సంవత్సరానికి 26 కోట్ల 48 లక్షల రూపాయలు. 2019-20 సంవత్సరానికి 67 కోట్ల 86 లక్షలా 24 వేల రూపాయలు వారి కోసం వెచ్చించడం జరిగింది. గౌరవ సభ్యులు ముంతాజ్ అహ్మద్ గారు, వివేకానంద గారు, వినయ్ భాస్కర్ గారు కూడా కొన్ని అనుబంధ ప్రశ్నలు అడగడం జరిగింది. ఇప్పటివరకు పెండింగులో ఉన్న కొన్ని అప్లికేషన్‌లను క్లియర్ చేస్తే బాగుందని చెప్పారు. అయితే గతంలో 6వేలు మాత్రమే ఉండేవి. గత సంవత్సరమే వాటన్నింటిని పరిశీలించి నిర్ణయం తీసుకోవడం వల్లనే 2వేల పైచిలుకు పెంచడం జరిగింది. ఇంకా పెండింగులో ఉన్న అప్లికేషన్‌లను త్వరలోనే పరిశీలించి అర్హత ఉన్న వారందరికీ ఇచ్చే ప్రయత్నం తప్పకుండా చేస్తామని మనవిచేస్తున్నాను. ఇమాంలు, మౌజంల గౌరవ వేతనానికి సంబంధించి వినయ్ భాస్కర్ గారు మాట్లాడుతూ వారికి మూడు, నాలుగు నెలలకొకసారి వేతనం వస్తుందని చెప్పారు. మే మాసం వరకు పూర్తి స్థాయిలో అందరికీ గౌరవ వేతనం చెల్లించడం జరిగింది. మే మాసం తరువాత పెండింగు ఉన్న వాటికి కూడా డబ్బు సిద్ధంగా ఉన్నందున ప్రభుత్వపరంగా చెల్లించడానికి సిద్ధంగా ఉన్నాము. మొత్తం ప్రతి నెలా 4 కోట్ల 50 లక్షల పేమెంట్లు జరుగుతున్నాయి. ఇంకా ఎక్కడైనా పెండింగు ఉంటే వాటిని మా దృష్టికి తీసుకొచ్చిన యెడల తప్పకుండా క్లియర్ చేస్తామని తెలియజేస్తున్నాను.

MR.SPEAKER:- Now, it is 11.00 A.M. Hereafter, I will allow only single signatory supplementary question. దయచేసి గౌరవ సభ్యులు సహకరించాల్సిందిగా కోరుతున్నాను.

ప్రశ్న నెం.30 (71)

సర్వశ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మల్లు భట్టి విక్రమార్క:- పురపాలక మరియు పట్టణాభివృద్ధి, పరిశ్రమలు, సమాచార, సాంకేతిక మరియు ప్రసార శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అప్పటి యు.పి.ఎ. ప్రభుత్వం హైదరాబాద్‌కు ఐ.టి.ఐ.ఆర్. ప్రాజెక్టును మంజూరు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు ఐ.టి.ఐ.ఆర్. ప్రాజెక్టును కోట్ల రూపాయలతో, వేల ఎకరాలలో స్థాపించవలసి యుండిన విషయం వాస్తవమేనా;

(ఇ) ఐ.టి.ఐ.ఆర్. ప్రాజెక్టును స్థాపించటం ద్వారా ప్రత్యక్షంగాను, పరోక్షంగాను లక్షల ఉద్యోగాలు కల్పించబడి వుండేవన్న విషయం కూడ వాస్తవమేనా;

(ఈ) రాష్ట్ర ప్రభుత్వం ఐ.టి.ఐ.ఆర్. ప్రాజెక్టును హైదరాబాద్‌కు తీసుకురాని విషయం వాస్తవమేనా;

(ఉ) అయినచో, అందుకుగల కారణములెవ్వి మరియు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన పురపాలక మరియు పట్టణాభివృద్ధి, పరిశ్రమలు, సమాచార, సాంకేతిక మరియు ప్రసార శాఖ మంత్రి (శ్రీ కె.తారక రామారావు):- (అ) అవునండీ.

(ఆ) అవునండీ . బాహ్య మౌలిక సదుపాయల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుండి రూ.3275 కోట్ల పెట్టుబడి మద్దతులో 202 చదరపు కిలోమీటర్ల (49,913 ఎకరాలు)లో ఐటిఐఆర్ ప్రాజక్టును ఏర్పాటు చేయాలని యోచించడమయినది.

(ఇ) అవునండీ. ఐటిఐఆర్ ప్రాజక్టును 20 సంవత్సరాలలో పూర్తి చేసిన మీదట మొదటి, రెండవ దశలలో 1.54 మిలియన్ ప్రత్యక్ష ఉద్యోగాలు, 5.04 మిలియన్ పరోక్ష ఉద్యోగాలు కల్పించడమవుతుందని అంచనా వేయడమయింది.

(ఈ) ఐటిఐఆర్ ప్రాజక్టును కేంద్రప్రభుత్వ కమ్యూనికేషన్లు ఐటి మంత్రిత్వ శాఖ (ఐటిఐఆర్ అభివృద్ధికి నోడల్ ఏజెన్సీగా వున్నది.) 2013, నవంబరులో మంజూరు చేసింది. బాహ్య మౌలిక సదుపాయాల నిమిత్తం అవసరమైన నిధుల కోసం రాష్ట్ర ప్రభుత్వం సవివర బడ్జెటరీ మద్దతు విజ్ఞాపనను, డిపిఆర్‌ను సమకూర్చింది. అప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వం వ్యక్తిగత సమావేశాల ద్వారా, వివిధ అధికారిక కమ్యూనికేషన్ల ద్వారా, ఐటి, రవాణా, రైల్వే, ఆర్థిక, ఇంధనశాఖలతో పాటూ కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలతో ముమ్మరంగా సంప్రదిస్తున్నది.

(ఉ) ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఐటిఐఆర్ విధానాన్ని ప్రక్కన పెట్టినది. 2018, జూన్‌లో హైదరాబాద్‌ను సందర్శించిన సమయంలో కేంద్ర ఐటి మంత్రి ఈ విషయాన్ని ప్రకటించారు.

ఐటిఐఆర్‌పై ఎటువంటి పురోగతి లేనప్పటికీ, కొత్తగా ఐటి క్లస్టర్లను ఏర్పాటుచేసి, ఉపాధి అవకాశాలను ఏర్పాటు చేయడంతో పాటు ఐటిలో కొత్తగా పెట్టుబడులను ఆకర్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నది.

శ్రీ వుల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, రాష్ట్రం సాధించుకున్నదే ఉద్యోగాల కోసం. అట్లాగే కొత్త రాష్ట్రం ఏర్పడితే పెద్దఎత్తున అభివృద్ధి జరుగుతుంది, ఆ నిధులతో ఇతర ప్రాంతాలను, రంగాలను కూడా అభివృద్ధి చేసుకోవచ్చనే ఆలోచనతోనే రాష్ట్రాన్ని సాధించుకున్నాము. ఐ.టి మంత్రిగారు దీనికి సంబంధించిన సమాచారంపైన వారు కొంత సభ దృష్టికి తీసుకొచ్చారు. కానీ నా దగ్గర ఉన్నటువంటి సమాచారం ప్రకారం ఈ రాష్ట్రానికి ఈ ప్రాజెక్టు ఆనాటి యూపిఏ ప్రభుత్వం మంజూరుచేసి దీనిద్వారా వచ్చే ఫలితాలను హైదరాబాదు మరియు దాని పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రజానీకానికి పెద్దఎత్తున ఉపయోగపడే విధంగా రూపకల్పన చేయడం జరిగింది. దీనిని ఇక్కడ అమలు చేస్తే డైరెక్ట్ రెవెన్యూస్ 3 లక్షలా 10వేలా 849 కోట్లు డైరెక్ట్ రెవెన్యూస్ వస్తాయని అలాగే ఐ.టి ఇన్‌వెస్ట్‌మెంట్ పొటెన్షియల్ 2 లక్షలా 19వేలా 440 కోట్లు ఉన్నదని, ఐ.టి ఎక్స్‌పోర్ట్స్ దాదాపు 2 లక్షలా 35వేల కోట్లకు పెరుగుతుందని, నేరుగా ఉద్యోగాలు 15 లక్షల మందికి దొరుకుతాయని, ఇన్‌డైరెక్ట్ ఎంప్లాయ్‌మెంట్ 53 లక్షల మందికి అంటే దాదాపు డైరెక్ట్, ఇన్‌డైరెక్ట్ కలిపి 70 లక్షల మందికి ఉద్యోగాలు దీనిద్వారా వస్తాయని ఒక అంచనా వేయడం జరిగింది.

11.10 ఉ. అట్లాగే రాష్ట్రానికి టాక్స్ రెవెన్యూ రూ.30,170కోట్లు వస్తాయని అంచనాలు వేయడం జరిగింది. ఇంత గొప్ప ప్రాజెక్టుని మన రాష్ట్రప్రభుత్వం పెద్దఎత్తున పోరాటం చేసి కేంద్రం నుండి తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది. దీనికి సంబంధించి హైదరాబాద్ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో 202 Square Kilometersలో దాదాపు రూ.50,000కోట్ల పెట్టుబడితో Cyberabad Development Authority including Gachibowli, Madhapur, Hyderabad Airport, Mamidipally, Ravirala, Adibatla, Maheshwaram, Uppal, Pocharam, Hyderabad and Rangareddy District. ఈ ప్రాంతాలన్నింటిలో క్లస్టర్స్ రావడానికి అవకాశం ఉండేటట్లుగా దీనిని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అట్లాగే దీనిని అమలు చేసుకోవడం కోసం కేంద్రం దాదాపు రూ.2,189కోట్లు ఇచ్చేటట్లుగా చూడడం జరిగింది. రాష్ట్రంతోపాటు కేంద్ర ప్రభుత్వం కేటాయించే నిధులతో ఏర్పాటు చేసుకునే మౌలిక వసతులు చూసుకుంటే కేవలం ఐటిఐఆర్‌కే కాకుండా హైదరాబాద్ నగరానికి కూడా ఉపయోగపడే విధంగా ఉన్నాయి. Srisailam highway connecting Chandrayangutta, Mahbubnagar – 4 lane to 8 lane, Srisailam highway to Sagar Highway – 2 lane to 4 lane, Srisailam highway (NH-7) 2 lane to 4 lane, extension of MMTS from Falaknuma, upgradation of 11 radial roads and development of 6220 KV Sub-Stations in ITIR. ఇవన్నీ ఈ ప్రాజెక్టులో చేసుకోవడానికి అవకాశం ఉన్నది. వీటితోపాటు రాష్ట్రప్రభుత్వం కూడా కొంత పెట్టుబడి పెట్టి దీనిని ముందుకు తీసుకొని పోయినట్లయితే మనం అనుకున్నట్లుగా దాదాపు 70లక్షల మందికి ఇక్కడ ఉద్యోగ

అవకాశాలు దొరికేవి, వేల కోట్ల రాబడి వచ్చేది. హైదరాబాద్ నగరం ఐటి ఎగుమతులకి బాగా అనువుగా ఉంటుందని, ఇంతమంచి బృహత్తర ప్రాజెక్టును ఆనాటి యుపిఏ ప్రభుత్వం ఇక్కడికి కేటాయిస్తే, కేంద్రంలో ఇప్పుడున్నటువంటి ఎన్‌డిఏ ప్రభుత్వంతో మన రాష్ట్రంలో ఉన్నటువంటి టిఆర్ఎస్ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలుగా అత్యంత సన్నిహితంగా మెలిగి కేంద్రం నుండి నిధులు తీసుకువచ్చి ఈ ప్రాజెక్టును ఎందుకు రియాలిటీలోకి తీసుకురాలేకపోయిందని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

వీటన్నింటినీ చూస్తూ ఉంటే కేవలం ఈ రాష్ట్ర ప్రభుత్వం కావాలని ఉదాసీనతతో ఇంతమంచి ప్రాజెక్టును వదిలేసిందని చెప్పడానికి నాకు ఎటువంటి సందేహం లేదు. ఇప్పటికైనా ఐటి మంత్రి గారు ఐటి ఎగుమతులు బ్రహ్మాండంగా ఉండాలని అనుకుంటే, అందరికీ ఉద్యోగాలు రావాలని కోరుకుంటే, రాష్ట్రం బాగా అభివృద్ధి చెందాలని కోరుకుంటే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో ఫైట్ చేయాలి, అవసరమైతే ఈ ప్రాజెక్టును మన రాష్ట్రానికి ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసైనా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, ముందుగా మా మిత్రుల అపోహలు కొన్ని తొలగించాల్సిన అవసరం ఉంది. వారు చెప్పిన అంకెలు, సంఖ్యలు అన్నీ కూడా ప్రాజెక్షన్స్ మాత్రమే. ఇట్లా అయితే బాగుంటుంది, అట్లా అయితే బాగుంటుందని అన్నారు. 49ఎకరాల్లో ఇది వస్తే బాగుంటుంది, అది వస్తే బాగుంటుంది అని ఒక ఊహాజనితమైన ప్రాజెక్షన్ అది. Projection is nothing but a hypothetical analysis. ఇరవై సంవత్సరాల పరిధిలో ఇట్లా వచ్చే అవకాశాలున్నాయని ఒక ఊహ. అయితే, ఇక్కడ రెండు, మూడు ముఖ్యమైన అంశాలున్నాయి.

యుపిఏ ప్రభుత్వంలో వారేదో చేసినట్లుగా చెప్పారు. యుపిఏ ప్రభుత్వం 2013 నవంబర్ ఆ ప్రాంతంలో నాలుగు నగరాలైన Bangalore, Hyderabad, Hubli and Vizag ల నుండి దరఖాస్తులు ఆహ్వానించింది. దాంతో ఈ నాలుగు నగరాలు మాకు ఐటిఐఆర్ మంజూరు చేయండని కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఫైనల్‌గా బెంగళూరు, హైదరాబాద్‌కి అప్రూవల్ ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం మార్చి వరకు cut off date పెట్టుకున్నట్లు ఉంది. నవంబర్ తరువాత వచ్చే మార్చి లోపల చెన్నై మరియు భువనేశ్వర్ నగరాలకు అనుమతులు ఇచ్చారు.

ఇక్కడ రెండు విషయాలు ఉన్నాయి. ఇది ఇప్పుడు ఎట్లా ఉందంటే, ఉదాహరణకు మన రాష్ట్ర ప్రభుత్వం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక కారిడార్లు అభివృద్ధి చేయాలని లేదా కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేకమైన దృష్టిపెట్టి ఆయా ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధి చేయాలని కొన్ని ప్రాజెక్షన్స్ తయారు చేస్తుంది. ఉదాహరణకి మా నిజామాబాద్ మంత్రి గారు ఉన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఇన్ని వేల ఎకరాల్లో పార్క్ పెట్టినట్లయితే, ఇన్ని వేల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది, రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇంత ఇస్తాం, ఇంత మీరు స్థానికంగా చేసుకోండి అని ఒక సూత్రప్రాయమైన అంగీకారం తెలుపవచ్చు. ఒక ప్రాజెక్షన్ తయారు చేసి ఇవ్వవచ్చు.

అంతే తప్ప, ఒక్కటంటే ఒక్క రూపాయి కూడా, ఒక్కటంటే ఒక్కటి, నేను అడిగేది నయా పైసా కూడా యుపిఏ ప్రభుత్వం దిగిపోయేవరకు ఐటిఐఆర్‌కు ఇచ్చిందీ లేదు, చేసింది లేదు. ఐటిఐఆర్ అనేది ప్రాజెక్ట్ కాదు. ఐటిఐఆర్ అనేది Information Technology Investment Region (ITIR). దాని క్రింద ఒక ప్రాంతాన్ని గుర్తిస్తూ, యుపిఏ ప్రభుత్వం ఐటిఐఆర్ కార్యక్రమాన్ని ప్రతిపాదించినా కూడా కేంద్ర ప్రభుత్వం నుండి మాకు వారు over a period of 20 years ఇరవై సంవత్సరాల కాలంలో హైదరాబాద్ ఐటి ఎగుమతులు రెండు లక్షల కోట్లకు చేరుకుంటాయని అంచనా వేశారు, వాటిని ఇప్పుడే భట్టి గారు చదివారు. భట్టిగారు మీరు సంతోషపడాల్సిన అంశం ఏమనంటే, ఇరవై సంవత్సరాల కాలంలో హైదరాబాద్ ఐటి ఎగుమతులు రెండు లక్షల కోట్లకు చేరుకుంటాయని మీరు చెప్పినా, గతంలో మీ యుపిఏ ప్రభుత్వం చేసినా కేవలం ఐదు సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే లక్షా తొమ్మిదివేల కోట్లకి చేరుకుంది. కాబట్టి, మిత్రులకు ఏ ఆందోళనకూడా అవసరం లేదు.

ఇరవై సంవత్సరాల కాలంలో నేరుగా 15లక్షల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందని అన్నారు. అధ్యక్షా మన ప్రభుత్వం వచ్చినప్పటి నుండి నేటి వరకు, ఆనాటికి-ఈనాటికి ఐదేళ్ల కాలంలోనే హైదరాబాద్‌లో, తెలంగాణ ప్రాంతంలో ప్రస్తుతం ఇప్పుడు ఐటి రంగంలో పని చేస్తున్న ఉద్యోగుల సంఖ్య ఆనాడు మూడులక్షలుంటే, ఈరోజు మరొక రెండున్నర లక్షలు పెరిగి ఐదున్నర లక్షలకు ఇప్పటికే చేరుకున్నది. పరోక్ష ఉపాధి అవకాశాలు దానికి రెట్టింపు ఉన్నాయి. గ్రోత్ రేట్ పరంగా Hyderabad IT growth rate is the highest growth rate in the Country. మన భారత జాతీయ సగటు 13శాతం ఉంటే, 17శాతం పైన మనం అభివృద్ధి సాధిస్తున్నాం. Office Space Absorptionలో హైదరాబాద్ నగరం బెంగుళూరును దాటిపోతుందని నిన్ననే నేను చెప్పాను. కానీ, నేను బయటకు వెళ్లాక కొంతమంది మా ఐటి మిత్రులు, మా ఐటి శాఖ సెక్రెటరీ గారు చెప్పిందేమంటే, దాటిపోవడమని చెప్పడం కాదు సార్, ఈ first quarterలోనే బెంగుళూరును దాటిపోయామని చెప్పడం జరిగింది. నాకు సవరించుకునే అవకాశం వచ్చింది. కాబట్టి, నేను సవరించుకుంటున్నాను. అందుకని సభ్యులు శ్రీధర్‌బాబు గారు మరియు భట్టి విక్రమార్క గారు ఇదైనా అభినందిస్తూ మీరేమీ చేయలేదనే మాటను సవరించుకొని ఉపసంహరించుకుంటారని అనుకుంటున్నాను.

అలాగే కేంద్ర ప్రభుత్వంతో మీరు చాలా సఖ్యతగా, ఉదాసీనంగా ఉన్నారు కానీ ఏమీ చేయలేకపోయారని గౌరవ సభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్కగారు మాట్లాడడం జరిగింది. ఎక్కడ ఉదాసీనంగా ఉన్నాం సార్. వాళ్లు పైనుంచి ఏమైనా ఇచ్చినా, ఇవ్వకపోయినా మా పని మేము చేసుకుంటూపోయాం. ఢిల్లీ పెద్దలు వచ్చి ఏదో చేస్తారని, మమ్మల్నేదో ఉద్ధరిస్తారని మేము చూడలేదు. ఇది చూడండి సార్ straight గా ఢిల్లీ పెద్దలు చెప్పిన మాట ఏమిటంటే, "Centre gives thumbs down to ITIR Project"

(సభలో పత్రికా స్టేట్‌మెంట్ చూపించడం జరిగింది)

"ఐటిఐఆర్ యుపిఏ ప్రాజెక్ట్, ఎన్‌డిఏ చేయబోదు" అని కుండబద్దలు కొట్టాడు. చేయనని అన్నంత మాత్రాన మేము ఏమైనా ఆగామా? మా పని మేము చేసుకుంటూ పోతున్నాము. ఆగింది ఎవరంటే, కర్నాటకలో వారి ప్రభుత్వం ఉన్నది. ఐటిఐఆర్ ప్రాజెక్ట్ వారికి కూడా మంజూరయింది. ఐటిఐఆర్ ప్రాజెక్టులో వాళ్లు ఒక్క ఇటుకనైనా పేర్చారా. మిత్రులకి తెలియకుండా మాట్లాడడం మంచిది కాదు. గడచిన ఐదేళ్లు కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది, ఇక్కడ టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నది. మరి ఈ ఐదేళ్ల కాలంలో అక్కడెంత అభివృద్ధి జరిగిందో, ఇక్కడెంత అభివృద్ధి జరిగిందో లెక్కలు చూడండి. నిన్న ఆయన మాట్లాడుతూ, నాచురల్ గ్రోత్ ఉంది తప్ప, మీరేమి చేయలేదన్నారు. నాచురల్ గ్రోత్ ఉంటే, ఐటి రంగంలో దిగ్గజాలైన కంపెనీలు Facebook, Google, Amazon and Apple. ఈ నాలుగు కంపెనీలు ప్రపంచంలోనే టాప్-5 స్థానంలో ఉంటాయి. ఈ నాలుగు బెంగుళూరును కాదని హైదరాబాద్‌కు ఎందుకు వచ్చాయి? టిఆర్ఎస్ ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి గారి సమర్థత కాదా అధ్యక్షా. ఆయన మాట్లాడితే ఉద్యోగాల కోసమే తెలంగాణ తెచ్చుకున్నామని మాట్లాడుతున్నారు. అవును, ఉద్యోగాల కోసమే తెలంగాణ వచ్చింది. నిన్న నేను చెప్పాను, 12,67,000 ఉద్యోగాలు TS i-pass ద్వారా సృష్టించాము. ఐటి రంగంలో కూడా గతంలో మూడు లక్షల ఉద్యోగాలుంటే, ఈరోజు ఐదున్నర లక్షలకు వచ్చింది. అందుకే తెలంగాణకి వృద్ధి రేటు ఉంది. ఈరోజు తెలంగాణ 17శాతం వృద్ధి రేటు సాధిస్తుందంటే, అన్ని రంగాల్లో ముందుకు పోతుంది. పరిశ్రమ రంగంలో, వ్యవసాయ రంగంలో అన్నింటా ముందుకు పోతున్నాము కాబట్టే వృద్ధి రేటు ఉంది. మిత్రులు ఆలోచించి విమర్శ కోసం విమర్శ అన్నట్లుగా పదే, పదే ఐటిఐఆర్ ప్రాజెక్టును అదేదో వారు తెచ్చారు, ఉద్ధరించారు. మేమేదో దానిని నాశనం చేశామన్నట్లుగా చెప్పడం మంచిది కాదు. అధ్యక్షా, ఐటిఐఆర్‌లో వాళ్లది చిన్న నయాపైసా లేదు. కాదంటే రుజువు చేయమనండి. ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. ఏదో కాగితం పారేసి పోయారు అంతే. ఒక్క కాగితం తీసి అక్కడ పారేసి 20 సంవత్సరాల్లో మా ఇంట్లో లడ్డూల భోజనం ఎప్పుడో ఉంటుంది అన్నట్లుగా, 20 ఏళ్లలో ఫలానా ఏదో అవుతుంది అని ఒక అంచనా వేసి పోయారు. వారి అంచనాలను పూర్తిస్థాయిలో ఇంకా ద్విగుణీకృత ఉత్సాహంతో, అంచనాలను తలదన్నే విధంగా ఈ ప్రభుత్వం పని చేస్తున్నది, పని చేస్తది. రాష్ట్రంలోని యువతకి కేసీఆర్ గారిమీద విశ్వాసం ఉన్నది. మీ ప్రభుత్వాలు 55 ఏళ్లలో చేయలేని పనిని ఈ ఐదేళ్లలో చేశాం. మరింత చేస్తాం ఈ విషయంలో గౌరవ సభ్యులు భట్టి విక్రమార్క గారికి అనుమానం అవసరం లేదు.

11.20 ఉ. ప్రశ్న నెం. 102(30)

సర్వశ్రీ హన్మంత్ షిండే,పెద్ది సుదర్శన్‌రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్:- వెనుకబడిన తరగతుల సంక్షేమం, వినియోగదారు వ్యవహారాలు, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) తెలంగాణ ఏర్పడిన తరువాత ప్రభుత్వం పౌరసరఫరాల శాఖలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) ఈ సంస్కరణల ద్వారా సాధించిన ఫలితాలు ఏమిటి?

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, వినియోగదారు వ్యవహారాలు, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి (శ్రీ గంగుల కమలాకర్):- (అ) అవునండీ.

(ఆ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పౌరసరఫరాల శాఖలో అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగింది. వివరాలను అనుబంధం-1 రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

(ఇ) సాధించిన ఫలితాల వివరాలను అనుబంధం-2 రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

అనుబంధం - I

1) ఆధార్ అనుసంధానం : 2.81 కోట్ల మంది లబ్ధిదారులలో 95.39% మంది ఆధార్ నెంబర్లతో ఆధార్ అనుసంధానం పూర్తిచేసి తెలంగాణ దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా వుంది. ఇ.పి.డి.ఎస్ సాఫ్ట్‌వేర్ ద్వారా ఆధార్ అనుసంధానం, ఉనికిలో లేని / చనిపోయిన / వలసపోయిన వ్యక్తుల పేర్లతో ఉన్న డూప్లికేట్ కార్డులను తొలగించడంలో శాశ్వత సహాయపడింది.

2) పూర్తి స్థాయి కంప్యూటరైజేషన్ : 33 జిల్లాలన్నింటిలోని టి.పి.డి.ఎస్ కార్యకలాపాల పూర్తిస్థాయి కంప్యూటరైజేషన్ క్రింద ప్రజా పంపిణీ వ్యవస్థ కార్యకలాపాలు అనగా చౌకధర దుకాణాలు, కార్డు హోల్డర్లు, డైనమిక్ కీ రిజిస్టర్ తయారీలో ఆధార్‌ను ఉపయోగించడం, వివిధ స్థాయిలలో నిత్యావసర వస్తువుల ఆన్‌లైన్ కేటాయింపు మొదలైన వాటిని కంప్యూటరీకరించడమయింది.

3) నవ్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్ : 17,015 చౌకధర దుకాణాలను వర్తింప చేస్తూ 170 ఎంఎల్ఎస్ పాయింట్లన్నింటిలో నవ్లయి చెయిన్ మేనేజ్‌మెంట్ కంప్యూటరీకరణను పూర్తి చేయడమయింది. సిడబ్ల్యుసి/ఎస్‌డబ్ల్యుసి నుండి ఆహారధాన్యాల తరలింపు పర్యవేక్షణను, స్టేజ్-I క్రింద బఫర్ గోదాముల నుండి ఎంఎల్ఎస్ పాయింట్లకు, స్టేజ్-II క్రింద ఎంఎల్ఎస్ పాయింట్ల నుండి చౌకధర దుకాణాల వద్దకు నవ్లయి చెయిన్ మేనేజ్‌మెంట్ ద్వారా చేయడమవుతున్నది.

4) ఇవిఓఎస్ మెషీన్ల ఏర్పాటు : ఎఫ్‌పిఎస్ ఆటోమేషన్ క్రింద, తెలంగాణ రాష్ట్రం ఎఫ్‌పిఎస్ ఆటోమేషన్‌ను 2018 ఫిబ్రవరి చివరి నాటికి పూర్తి చేసింది. ప్రస్తుతం, రాష్ట్రంలోని 33 జిల్లాలలోవున్న చౌకధరల దుకాణాలన్నింటిలో 16871 ఇవిఓఎస్ మెషీన్లను ఏర్పాటు చేయడమయింది. వీటిలో నెట్‌వర్క్ లేకపోవడం / తక్కువ నెట్‌వర్క్ కారణంగా రాష్ట్రంలోని 144 చౌకధరల దుకాణాలు నిత్యావసర వస్తువులను మాన్యువల్‌గా పంపిణీ చేస్తున్నాయి.

5) ఐరిస్ స్కానర్లు : ఇవిఓఎస్ మెషీన్లలో ఆధార్ బయోమెట్రిక్ బొటనవేలి ముద్రలు పడకపోవడాన్ని అధిగమించడానికి, జిహెచ్ఎంసి ప్రాంతం మినహా, చౌకధర దుకాణాలన్నింటిలో ఐరిస్ అథంటికేషన్ స్కానర్ల ద్వారా తమ రేషన్‌ను కార్డు హోల్డర్లు తీసుకోవడానికి వీలుగా ఐరిస్ సౌకర్యాన్ని కూడా కల్పించడమైంది.

6) రేషన్ పోర్టబిలిటీ : 2018 ఏప్రిల్ 1వ తేదీనుండి తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర పోర్టబిలిటీ సౌకర్యాన్ని అమలు చేయడం జరుగుతున్నది.

7) ఇపిఓఎస్ పరికరాల ద్వారా కిరనాయిల్‌ను నరఫరా చేయడం : కార్డు హోల్డర్లకు ఇపిఓఎస్ పరికరాల ద్వారా కిరనాయిల్ పంపిణీని రాష్ట్రమంతటా 2019, జనవరి 1వ తేదీనుండి అమలు చేయడమవుతున్నది.

8) కమాండ్ కంట్రోల్ సెంటర్ : కొత్త టెక్నాలజీలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను రూపొందించి, I వ & II వ దశలలో ప్రమేయమున్న 1583 వాహనాల కదలికలను గమనించడానికి అంటే బఫర్ గోదాముల నుండి ఎంఎల్ఎస్ పాయింట్ల వరకు తీసుకువెళ్ళిన సరుకులను II వ దశ - పిడిఎస్ బియ్యం, పాఠశాల బియ్యం రవాణా అంటే, ఎంఎల్ఎస్ పాయింట్లనుండి తీసుకువెళ్ళిన సరుకుల చౌకధరల దుకాణాలు, పాఠశాల పాయింట్లకు చేరేంతవరకు గమనించడానికి జిపిఎస్ డివైస్‌లతో ప్రారంభించడమయింది.

9) సిసిటివి ప్రాజెక్టు : ఈ శాఖ తెలంగాణ రాష్ట్రంలోని ఎంఎల్ఎస్ పాయింట్లు / గోదాములన్నింటిలో 1715 టూ (2) మెగా పిక్సెల్ ఐపి బేస్డ్ హెచ్‌డి కెమేరాలను అమర్చింది. వాటి మార్గాలనుండి పిడిఎస్ వాహనాల మళ్లింపును గుర్తించడానికి శాఖకు ఇవి వీలు కల్పిస్తాయి.

10) ఒకే దేశం, ఒకే రేషన్ : కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజా పంపిణీ వ్యవస్థ సమగ్ర నిర్వహణ (ఐఎంపిడిఎస్) క్రింద, కేంద్ర ప్రభుత్వం 2019, ఆగష్టు నుండి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య అంతర్ రాష్ట్ర పోర్టబిలిటీ క్రింద "ఒకే దేశం ఒకే రేషన్" ను ప్రారంభించింది.

11) జిపిఎస్ విధానం : రాష్ట్రమంతటా జిపిఎస్ విధానాన్ని అమలు చేయడమవుతున్నది. 1583 వాహనాలకు జిపిఎస్ పరికరాలను సమకూర్చడమయింది. అధిక సబ్సిడీ గల పిడిఎస్ బియ్యం, కిరనాయిలు అక్రమ మళ్లింపును అరికట్టడానికి మెస్సర్స్ ట్రాన్స్ గ్లోబల్ జియోమెటిక్స్ ప్రైవేటు లిమిటెడ్ ద్వారా 18,000 మార్గాలను జియోఫెన్సింగ్ చేయడమయింది.

12) టి వాలెట్ సర్వీసు : చౌకధరల దుకాణాల డీలర్లకు అదనపు ఆదాయాన్ని సమకూర్చడానికి, నగదు రహిత / డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడానికి మెస్సర్స్ ట్రాన్సాక్షన్ అనలిస్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ ద్వారా రాష్ట్రమంతటా ఇపిఓఎస్ పరికరాలతో చౌకధరల దుకాణాలన్నింటిలో టి వాలెట్ సర్వీసును అమలు చేయడమయింది.

13) టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ : టిపిడిఎస్ ఆపరేషన్ల క్రింద రిజిస్ట్రేషన్, సమస్యల పరిష్కారానికి 1967-టోల్ ఫ్రీ నెంబరుతో పౌరసరఫరాల కమీషనరు కార్యాలయంలో టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేయడమయింది. ఆన్‌లైన్‌లో ఫిర్యాదులను నమోదు చేయడానికి కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో గల వాట్సాప్ సెల్ నెంబరు 7330774444 ను కూడా ఏర్పాటు చేయడమయింది.

14) టి రేషన్ యాప్ : తెరిచివున్న చౌకధరల దుకాణాల ప్రదేశాలను గుర్తించడానికి చౌకధరల దుకాణాలలో ప్రస్తుతమున్న సరుకుల గురించి తెలుసుకోవడానికి వాటి రేషన్‌కార్డు లావాదేవీలను కనుగొనడానికి వినియోగదారుల సౌలభ్యం కోసం టి రేషన్ యాప్‌ను రూపొందించడమయింది.

15) పెట్రోలియం ఉత్పత్తుల కోసం ఏక వర్తాయ లైసెన్సు : ఎంఎస్, హెచ్ఎస్‌డి రిటైల్ అవుట్‌లెట్లు, ఎల్‌పిజి పంపిణీదారులు, కిరనాయిలు టోకు వర్తక డీలర్లు, కిరనాయిలు ట్యాంకర్ల నవీకరణ కోసం ఐలవంతం చేయకుండా ఒకసారి జారీచేసిన లైసెన్సులు జీవితకాలానికి చెల్లుబాటు అయ్యేటట్లు 1980, ఆంధ్రప్రదేశ్ పెట్రోలియం ఉత్పత్తులు (నరఫరాల లైసెన్సింగు, రెగ్యులేషన్) ఉత్తర్వు (2016, తెలంగాణ అనుసరణ ఉత్తర్వును సవరించడం ద్వారా ఉత్తర్వులను జారీ చేయడమయింది.

16) ఆన్‌లైన్ సేకరణ నిర్వహణ వ్యవస్థ : మధ్యవర్తుల ప్రమేయానికి అస్కారం కల్పించకుండా వరి సేకరణల సంస్కరణలో భాగంగా, తెలంగాణ ప్రభుత్వం వరి కొనుగోలు చేసిన 48 గంటలలోపు రైతుల బ్యాంకు ఖాతాలకు నేరుగా ఎంఎస్‌పి చెల్లింపులు జరిగేలా చూడడానికి 2016 సంవత్సరంలో ఓపిఎంఎస్ (ఆన్‌లైన్ సేకరణ నిర్వహణ వ్యవస్థ) ను అనుసరించింది.

17) నంక్షేమ వసతి గృహాలకు, పాఠశాలలకు నన్నబియ్యం : ప్రభుత్వ వసతి గృహాలలోని విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు నన్నబియ్యం తినే నమునాయం ఉండేలా చూసేందుకు తెలంగాణ ప్రభుత్వం, 2015, జనవరి నుండి మధ్యాహ్న భోజనం క్రింద నంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులు, పాఠశాలల్లోని విద్యార్థులకు దొడ్డు బియ్యం స్థానంలో, నన్నబియ్యాన్ని సరఫరా చేస్తున్నది.

18) నంక్షేమ నంస్థలు, ఎండిఎంలకు బియ్యం వంపిణీ : వరునగా 2019, జూలై, 2019, ఫిబ్రవరి, 2019 - అక్టోబరు నుండి పారదర్శకత, జవాబుదారీతనాన్ని కలిగివుండి, బియ్యం మళ్ళింపును అరికట్టడానికి అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలకు "నంక్షేమ నంస్థలు, వసతి గృహాల వథకం" క్రింద ఇ-పిఓఎన్ విధానం ద్వారా బియ్యం వంపిణీని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

అనుబంధం - II

1. ఆధార్ ల డీ-డూప్లికేషన్ వల్ల 17,76,192 రేషన్ కార్డులను తొలగించడమయింది. 2014 నుండి 2016 వరకు 30 లక్షల యూనిట్లను తొలగించడమయింది.

2. ఇ-పిఓఎన్‌లను ప్రవేశపెట్టడంతో లావాదేవీలలో పారదర్శకత, జవాబుదారీతనాలను సాధించడమయింది. బియ్యం మళ్ళింపుకు అస్కారం ఉండదు. తెలంగాణ రాష్ట్రంలో ఇపిఓఎన్‌ను అమలుచేయడం వల్ల 2019, ఆగస్టు వరకు బియ్యంపై రూ.2033.42 కోట్ల మొత్తాన్ని ఆదా చేయడమయింది.

3. 2019, జూన్ వరకు కిరోసిన్ పై రూ.7.28 కోట్ల మొత్తాన్ని ఆదా చేయడమయింది.

4. రాష్ట్రంలో టి-వాలెట్ నర్వీను క్రింద మొత్తం 69,460 ఇపిఓఎన్ అమ్మకపు లావాదేవీలు జరిగాయి. చౌకధరల దుకాణ డీలర్ల అకౌంట్లలో రూ.1,38,920/- మొత్తాన్ని జమచేయడమయింది.

5. ఇంటర్ స్టేట్ పోర్టబిలిటీ క్రింద, తెలంగాణ రాష్ట్రంలో ఏదేని చౌకధరల దుకాణం (ఎఫ్‌పిఎన్) నుండి కార్డు హోల్డర్లు వారికి అర్హత కలిగిన ఆహార ధాన్యాలను పొందవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 91,51,462 లావాదేవీలు జరిగాయి.

6. జాతీయ పోర్టబిలిటీ క్రింద కార్డు హోల్డర్ల జాతీయ ఆహార భద్రతా చట్టం (ఎన్ఎఫ్ఎస్ఎ) క్రింద ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఏదేని చౌక ధరల దుకాణం (ఎఫ్‌పిఎన్) నుండి అర్హత కలిగిన వారు ఆహార ధాన్యాలను పొందవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 1015 లావాదేవీలు జరిగాయి.

7. కార్డు హోల్డర్ల నుండి అందిన 6362 ఫిర్యాదులలో, 4613 ఫిర్యాదులను టోల్ ఫ్రీ నెం.-1967 ద్వారా పరిష్కరించడమయింది.

8. వాట్సాప్ సెల్ ద్వారా 764 ఫిర్యాదులు అందాయి. అందులో 469 ఫిర్యాదులను పరిష్కరించడమయింది.

9. 2018-19 కెఎంఎస్‌లో, ఐకెపి, పిఎసిఎస్ మున్నగు 6806 వరి కేంద్రాల ద్వారా రికార్డు స్థాయిలో 77.46 లక్షల ఎంటిల పరిమాణాన్ని కొనుగోలు చేసి ఒపిఎంఎస్ ద్వారా ప్రముఖంగా, వరిని సేకరించే రాష్ట్రాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని 2వ స్థానంలో ఉంచింది. నుమారు 14.87 లక్షల రైతులు లబ్ధి పొందారు. రూ.13,690.01 కోట్ల మొత్తం కనీన మద్దతు ధరను ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా రైతుల బ్యాంకు అకౌంట్లకు నేరుగా చెల్లించడమయింది.

శ్రీ హనుమంత్ షిండే:- ధన్యవాదాలు అధ్యక్షా. నిజానికి ఈ ప్రశ్న 16వ తారీఖున ఉండేది. ఆ తరువాత జరిగిన పౌర సరఫరాల శాఖ పద్దుల చర్చ సందర్భంగా గౌరవ మంత్రిగారు ఈ ప్రశ్నలన్నిటికి కూడా తెలంగాణ అవతరణ అనంతరం పౌర సరఫరాల శాఖలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిన విషయం వాస్తవమేనా వంటి అంశాలపైన చాలా స్పష్టంగా వివరించడం జరిగింది. అదే పద్దు చర్చలో భాగంగా నేను డీలర్ల నియామకం గురించి లేవనెత్తిన అంశాన్ని పురస్కరించుకుని, ఆ రోజు సభలో ఉన్నటువంటి గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా వివరంగా ఒక 15 నిమిషాలు ఈ శాఖ గురించి చెప్పి, చివరలో అతి త్వరలోనే డీలర్ల నియామకం కూడా చేపడతామని తెలపడం జరిగింది. అదే కాకుండా, పెరిగిన గ్రామ పంచాయతీలకు అనుగుణంగా కొత్త చౌకధరల దుకాణాలు ఏర్పాటు చేసే అవకాశం ఉందా అన్న ప్రశ్నకు కూడా మంత్రిగారు చాలా వివరంగా, త్వరలోనే అటువంటి చర్యలు తీసుకుంటామని చెప్పినందుకు నేను సంతృప్తి చెందుతూ, ఇక వివరణ అవసరం లేదని భావిస్తున్నాను.

శ్రీ గంగుల కమలాకర్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు సంతృప్తి చెందినా, ప్రజలకు సమాచారం తెలియవలసిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రం రాకముందు మనకు పంజాబ్ రాష్ట్రం నుండి బియ్యం వచ్చేవి. అక్కడ బియ్యం బాగా పండిస్తారు కాని, వాడకం ఉండదు. గతంలో పంజాబ్ నుండి ట్రాన్స్‌పోర్టు అయిన బియ్యం రానురాను ముక్కపట్టి, తినడానికి వీలుగా ఉండేది కాదు. అందుకే గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో చాలా మార్పులు తీసుకువచ్చారు. కొత్తగా కమాండ్ కంట్రోల్ సెంటర్ పెట్టడం అందులో ఒక భాగం. కొత్తగా మన బియ్యం అనే పథకం కూడా ప్రవేశపెట్టారు. ఉదాహరణకు కరీంనగర్ ప్రజలకు ఆ భూభాగంలో పండిన బియ్యమే రుచికరంగా ఉంటుంది. అలాగే నిజామాబాద్ ప్రజలకు ఆ భూమిలో పండే బియ్యమే అలవాటు ఉంటుంది కాబట్టి, మన బియ్యం పథకం ద్వారా ఏ జిల్లా ప్రజలకు అక్కడే పండిన బియ్యం ఇవ్వడం జరుగుతుంది. దీని వలన వారు సంతృప్తిగా ఉంటారు, అనవసరమైన ట్రాన్స్‌పోర్టు చార్జీలు ఉండవు. అలాగే హైదరాబాద్, రంగారెడ్డి ప్రాంతాల్లో బియ్యం ఎక్కువగా పండదు కాబట్టి, పక్క జిల్లాల్లో పండిన బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది. దీని వలన ప్రభుత్వానికి రవాణా ఖర్చులు తగ్గడానికి అవకాశం ఉంటుంది, మరియు ప్రజలకు కూడా సంతృప్తి ఉంటుంది. ఈ విధానాన్ని అధ్యయనం చేయడానికి ఇతర దేశాలనుండి వచ్చి, అక్కడ కూడా వారు ఈ పద్ధతులనే అవలంబిస్తున్నారని తెలియజేయడానికి నేను సంతోషిస్తున్నాను.

ప్రశ్న నెం. 15 (17)

సర్వశ్రీ చల్లా ధర్మారెడ్డి,రవిశంకర్ సుంకి,బొల్లం మల్లయ్య యాదవ్:- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ప్రభుత్వం ఆసుపత్రులలో చికిత్స పొందుతూ చనిపోయిన రోగుల మృతదేహాలను వారి స్వస్థలాలకు ఉచితంగా పంపడానికి ప్రభుత్వం హెర్సీ అంబులెన్స్ సర్వీసులను ప్రారంభించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, సదరు సర్వీసుల నిమిత్తం ఇప్పటివరకు ఏర్పాటు చేసిన వాహనాల సంఖ్య ఎంత;

(ఇ) సదరు వాహనాల సంఖ్యను పెంచే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా;

(ఈ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (శ్రీ ఈటల రాజేందర్):- (అ) అవునండీ.

(ఆ) 50 వాహనాలు.

(ఇ) మరియు (ఈ) లేదండీ.

శ్రీ చల్లా ధర్మారెడ్డి:- అధ్యక్షా, ఈ రోజు గ్రామీణ ప్రాంతాలలో కావచ్చు, చిన్న చిన్న నగరాలలో కావచ్చు, ప్రమాదవశాత్తు కావచ్చు లేదా గుండెజబ్బులో, ఇతర వ్యాధుల వల్ల కావచ్చు, ప్రజలు హుటాహుటిన ఆసుపత్రులకు వస్తుంటారు. జిల్లాల్లో లేదా మండల హెడ్ క్వార్టర్ల ఆసుపత్రుల నుండి హైదరాబాదుకి వెంటనే తరలించాలి అన్నప్పుడు, బంధువులు రాకముందే రోగులను షిఫ్ట్ చేయవలసిన అవసరం ఏర్పడుతుంది. అలాంటి సంఘటన జరిగినప్పుడు అధునాతనమైన అంబులెన్సులో తీసుకువెళ్లవలసిన పరిస్థితి ఉంటుంది. ఆసుపత్రిలో చేరకముందు కావచ్చు, లేదా చేరిన తరువాత కావచ్చు, రోగి చనిపోయే సందర్భాలు అనేకం ఉన్నాయి. అటువంటి సమయంలో పార్థివ దేహాన్ని వెంటనే వారి వారి స్థలాలకు తరలించడం కొరకు గౌరవ

ముఖ్యమంత్రిగారు 50 అధునాతనమైన వాహనాలను ఏర్పాటుచేసి, వాటిని నగరంలో ఉన్న గాంధీ ఆసుపత్రి మరియు ఉస్మానియా ఆసుపత్రులకు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.

ఈ సందర్భంగా గౌరవ మంత్రిగారికి తమరి ద్వారా నేను విజ్ఞప్తి చేసేది ఏమిటంటే రోగి చనిపోయినప్పుడు, వారి బంధువులు అవసరమైనంత డబ్బు తమ వద్ద లేక, ఆసుపత్రుల ముందే ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఉన్నాయి. అలాంటి అంబులెన్సులు ప్రతి జిల్లాకు, ప్రతి నియోజకవర్గానికి ఏర్పాటుచేసే ఆలోచన చేస్తున్నారా? ఆ రకంగా చేస్తే బాగుంటుందని నేను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాంటి అంబులెన్సులు ప్రతి నగరానికి, జిల్లాకు మరియు నియోజకవర్గానికి ఒకటో, రెండో ఏర్పాటుచేస్తే బాగుంటుందని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, మనం అనేక గ్రామాల్లో చూస్తూ ఉంటాము– ఇల్లులేని పేదవాడు చనిపోతే, వాకిట్లోనే, బయట రోడ్డు మీద శవాన్ని పెట్టుకుని దహన సంస్కార ఏర్పాట్లు చేసుకుంటుంటారు. వారి దగ్గర డబ్బులు లేకపోతే, చుట్టుపక్కల వాళ్లంతా తలా కొంత సహాయం చేసి, రెండువేలో, మూడువేలో పోగుచేసి, ఆ దహన సంస్కార కార్యక్రమాన్ని కొనసాగిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో, ఆసుపత్రిలో రోగికి తీవ్రత ఎక్కువైతే, నేరుగా నిమ్స్‌కో, గాంధీకో లేదా ఉస్మానియా ఆసుపత్రికో షిఫ్ట్ చేస్తారు. అలాంటి సందర్భంలో, గౌరవ సభ్యులు ధర్మారెడ్డిగారు చెప్పినట్లు, రోగి చనిపోయినప్పుడు ఆ డెడ్‌బాడీని తరలించడానికి కూడా డబ్బులు లేని కుటుంబాలు ఉంటాయి. ఆ సందర్భంలో ఇరవైవేల నుంచి పాతికవేలు అవసరమౌతుంది. పేపర్లలో మనం అటువంటివి కొన్ని వేల సంఘటనలు చూసి, చలించిపోయాము. పేదల డెడ్‌బాడీ విషయంలో ఇంత కష్టం, ఇన్ని ఇబ్బందులు ఉంటాయా అని ఆలోచించిన తెలంగాణ రాష్ట్రప్రభుత్వం, మన ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు పరమపద వాహనాలు అని చెప్పి, ఏర్పాటు చేయడం జరిగింది. ఇందుకొరకు హైదారాబాద్‌లోనే 30 వాహనాలు పెట్టాము. గాంధీ ఆసుపత్రి వద్ద 10, ఉస్మానియా వద్ద 10, మరొక పది స్పేర్‌లో పెట్టుకున్నాము. అన్ని జిల్లాల్లో ఈ వాహనాలు పనిచేస్తున్నాయి. ఈ వాహనాల్లో డెడ్‌బాడీ పాడైపోకుండా తగిన సౌకర్యాలు కల్పించాము. అంతేకాకుండా, మార్చురీల్లో కూడా చాలాకాలంగా కనీస సౌకర్యాలు లేకుండా ఇబ్బంది పడుతున్న సందర్భంలో, 113 ఆసుపత్రుల్లో డీప్ ఫ్రిజ్‌తో కూడిన ఆధునిక మార్చురీలను నిర్మించాలని రూ.17 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఏదేమైనా, గౌరవ సభ్యులు చెప్పినట్లు జిల్లా ఆసుపత్రినుండి వారి వారి గ్రామాలకు డెడ్‌బాడీలను తరలించడానికి పెద్ద సమస్య ఉండదు. కాని హైదరాబాద్ వంటి దూరప్రాంతాల నుండి తరలించడానికి ఇబ్బంది ఉంటుంది కాబట్టి, అవసరమైన వాహనాలను అందుబాటులో ఉంచాము. ఇంకా వాటి అవసరముంటే వాటి సంఖ్యను పెంచుకోవడానికి ఎటువంటి ఇబ్బంది లేదు. 2016 డిసెంబర్‌లో దీనికి సంబంధించిన జీ.ఓ.ను విడుదల చేశాము. ఈ వాహనాల ద్వారా ఇప్పటికి 33 వేల డెడ్‌బాడీలను తరలించడం జరిగింది. అలాగే రాబోయే కాలంలో కూడా అవసరాలకు అనుగుణంగా డెడ్‌బాడీలు పాడైపోకుండా మార్చురీలను ఆధునీకరించడం, వాటిని తరలించే వాహనాల్లో కూడా డీప్ ఫ్రీజర్లను ఏర్పాటుచేయడంతోపాటు, అవసరమైతే అదనంగా వాహనాలను కూడా ఏర్పాటుచేసే విషయాన్ని కూడా తప్పకుండా పరిశీలిస్తామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

MR. SPEAKER:- Remaining questions are deemed to have been answered.

LAQ No.48 (Starred)

Notice given by:Sarvasri Ramavath Ravindra Kumar, Abraham V.M. and Maha Reddy Bhupal Reddy:- Will the Minister for Panchayat Raj and Rural Development be pleased to state:

(a) whether it is a fact that the Government has taken up construction of crematoriums in villages;

(b) if so, the number of Crematoriums sanctioned so far and the funds being allocated for the same; and

(c) the details thereof and the present status of the said works?

MINISTER FOR PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT: (SRI ERRABELLI DAYAKAR RAO) :- (a) Yes Sir.

(b) Total 5670 works were sanctioned so far with an estimated cost of Rs. 563 crore

(c) No. of works taken up: 2039

No. of works completed : 162
No. of works in progress: 1877
No. of works yet to start: 3631
Total expenditure : Rs.83 crore

L.A.Q. No.52 (Starred)

Notice given by: Sarvasri Akbaruddin Owiasi, Mumtaz Ahmed Khan, Mohd. Moazam Khan, Jaffar Hussain, Syed Ahmed Pasha Quadri, Ahmed Bin Abdullah Balala and Kausar Mohiuddin:- Will the Minister for Forest & Environment and Law be pleased to state:

(a) whether it is a fact that the Government is planning to shift the Telangana High Court from the present premises in the Old City to Budvel near Shamshabad;

(b) whether it is also a fact that some lawyers of the High Court had started a campaign opposing the High Court relocation; and

(c) if so, the details thereof?

MINISTER FOR FOREST & ENVIRONMENT & LAW(SRI A. INDRAKARAN REDDY):- (a) No Sir.

(b) Yes Sir

(c) This office noticed about the campaign through media reports in last week of August 2019.

L.A.Q. No.8 (Starred)

Notice given by Smt. Gongidi Sunitha, and Sri Paila Shekar Reddy:- Will the Minister for Excise, Tourism & Culture be pleased to state:

(a) whether there is any proposal in the Government to establish New Tourism Circuit by connecting historical places in Yadadri Bhongir District;

(b) if so, the details thereof; and

(c) the time by which the said proposal will be implemented?

HON'BLE MINISTER FOR EXCISE, TOURISM & CULTURE (SRI V. SRINIVAS GOUD):- (a) No Sir.

(b) Does not arise

(c) Does not arise

11.30 ఉ. **MR.SPEAKER:-** Question Hour is over. Now, Adjournment Motions.

వాయిదా ప్రతిపాదన

మిస్టర్ స్పీకర్:- రాష్ట్రంలో ఎక్సైజ్ డ్యూటి తగ్గించకపోవడం వలన పెట్రోలు మరియు డీజిల్ ధరలు రోజువారీగా పెరుగుతూ సామాన్య ప్రజానీకానికి తీవ్ర ఇబ్బందులు కలుగచేస్తున్న విషయము గురించి చర్చించాలని కోరుతూ గౌరవ సభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

I request the Minister for Law to move the Motion for taking into consideration the Telangana Civil Courts (Amendment) Bill, 2019 (L.A. Bill No.10 of 2019)

SRI A. INDRAKARAN REDDY:- Speaker Sir, I beg to move:

"That the Telangana Civil Courts (Amendment) Bill, 2019 (L.A. Bill No.10 of 2019) be taken into consideration."

MR.SPEAKER:- Motion moved. I request the Minister to explain the aims, objects and salient features of the Bill.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:- అధ్యక్షా, తెలంగాణ సివిల్ న్యాయస్థాన చట్టం 1972లో సివిల్ జడ్జ్ కోర్టు ద్రవ్య సంబంధిత అధికార పరిధిని నిర్వచించారు. ఈ ద్రవ్య సంబంధిత విషయాలు కాలానుగుణంగా మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీని గురించి ఉన్నత న్యాయస్థానం రిజిస్ట్రార్లతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. రిజిస్ట్రార్ల కమిటి ఈ విషయంపై సమగ్రమైన అధ్యయనం చేసి న్యాయస్థానమునకు నివేదికను సమర్పించింది.

రాష్ట్రంలో ప్రస్తుతం భూమి మరియు ఆస్తి విలువలలో గణనీయమైన పెరుగుదలకు తగ్గట్టుగా సివిల్ ప్రస్తుత ద్రవ్య సంబంధిత భూమి మరియు ఆస్తుల విలువ హెచ్చుగా ఉందని సీనియర్ సివిల్ జడ్జిల న్యాయస్థానం మరియు జిల్లా న్యాయస్థానాలు వంటి న్యాయస్థానాలతో పోల్చుకుంటే, జూనియల్ సివిల్ న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న కేసులు చాలా తక్కువగా ఉన్నట్టుగా కమిటీ అభిప్రాయపడింది. అందువల్ల రాష్ట్రంలోని అన్ని న్యాయస్థానాలలో పరిష్కారానికై

తగినన్ని కేసులు హేతుబద్ధంగా ఉండేందుకు వీలుగా రాష్ట్రంలోని భూమి మరియు గృహం యొక్క ద్రవ్య సంబంధిత అధికార పరిధిని పెంచాలని కమిటి అభిప్రాయపడింది. కాబట్టి, కమిటి ఈ క్రింది విధంగా సివిల్ న్యాయస్థానాల్లో ద్రవ్య సంబంధిత అధికారాలను పెంచాలని తన నివేదికలో సిఫారసు చేసింది. ఉన్నత న్యాయస్థానం కమిటీ నివేదికను అంగీకరించి, తెలంగాణ సివిల్ న్యాయస్థానాల చట్టం 1972 యొక్క 5,9,16,17వ సెక్షన్లను సవరించాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఇప్పుడు జూనియర్ సివిల్ జడ్జి పరిధి రూ.3లక్షలుగా ఉంటే ఈ చట్టంలో దానిని రూ.20లక్షల వరకు ప్రతిపాదించారు.

సీనియర్ సివిల్ జడ్జి రూ.20లక్షల నుండి రూ.50లక్షల వరకు ద్రవ్య సంబంధిత అధికారాలను ప్రతిపాదించడం జరుగుతుంది. జిల్లా జడ్జి ద్రవ్యసంబంధిత అధికారాలను రూ.50లక్షలకు పైబడి పొందుపరచడం జరిగింది. ఈ సవరణల వలన కేసులు పరిష్కరించడానికి అన్ని కోర్టుల పనిభారంలో సమతుల్యత ఉంటుందని అలాగే, జూనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ద్రవ్య సంబంధిత అధికారాలను పెంచడం వలన స్థానిక క్షిదారులకు మరియు న్యాయవాదులకు ఎక్కువ సౌకర్యవంతంగా ఉంటుంది. వారి సమస్యల పరిష్కారానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా న్యాయస్థానాలను ఆశ్రయించే అవకాశం ఉంటుంది. అందుకోసం అన్ని రకాలుగా పరిపాలనా అనుమతులను పొంది బిల్లును రూపొందించి సభలో ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బిల్లు వలన ప్రజలకు, న్యాయవాదులకు సౌలభ్యంగా ఉంటుంది. కాబట్టి, ఈ బిల్లును ఆమోదించాల్సిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

MR. SPEAKER:- The question is:

"That the Telangana Civil Courts (Amendment) Bill, 2019 (L.A. Bill No.10 of 2019) be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

CLAUSES 2 - 5, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR. SPEAKER:- There are no amendments to Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER:- Now, I request Minister to move the Motion for passing of the Bill.

SRI A. INDRAKARAN REDDY:- Speaker Sir, I beg to move:

"That the Telangana Civil Courts (Amendment) Bill, 2019 (L.A. Bill No.10 of 2019) be passed."

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Civil Courts (Amendment) Bill, 2019 (L.A. Bill No.10 of 2019) be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

MR.SPEAKER:- Now, I request the Minister for Municipal Administration and Urban Development to move the Motion for taking into consideration the Telangana Municipalities Bill, 2019 (L.A.Bill No.11 of 2019)

SRI K. TARAKA RAMA RAO:- Speaker Sir, I beg to move:

"That the Telangana Municipalities Bill, 2019 (L.A. Bill No.11 of 2019) be taken into consideration."

MR.SPEAKER:- Motion moved. I request the Minister to explain the aims, objects and salient features of the Bill.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, ఈ బిల్లును రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల సౌలభ్యం కోసం ఆరు వేర్వేరు చట్టాలు అమలులో ఉన్నాయి. ఈ చట్టాలన్నీ చాలా పురాతనమైనవి. పట్టణ పరిపాలనలో ఎన్ని సంస్కరణలు అమలు చేసినా, ఎంత కచ్చితంగా వ్యవహరించినా ఆయా చట్టాల్లో ఉన్న లొసుగులు మరియు లోపాలు, అమలులో ఉన్న ఇబ్బందుల వలన వాటి ఫలితాలు సరిగా రావడంలేదు. దీనివలన అనుకున్న

విధంగా పనులు జరగడంలేదు. తెలంగాణ మున్సిపాలిటీల చట్టం 1965, తెలంగాణ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 1964, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ 1920 అర్బన్ డెవలప్‌మెంట్ చట్టం 1975, జిహెచ్ఎమ్‌సి చట్టం 1955, వివిధ సందర్భాల్లో తీసుకుని వచ్చిన పాత చట్టాలు ఉన్నాయి. చాలా సంవత్సరాల క్రితం అప్పటి అవసరాలకు తగ్గట్టుగా చట్టాలను రూపొందించారు. కానీ, ఇప్పటి మారిన పట్టణీకరణ, జనాభా కొత్త కొత్త అవసరాలు మారిన పరిస్థితులకు, ప్రస్తుతం ఉన్న చట్టాలకు పొంతన లేకుండా ఉంది.

అందుకే జులై 19వ తేదీనాడు గౌరవ ముఖ్యమంత్రిగారు తమరి అనుమతితో కొత్త మున్సిపల్ చట్టాన్ని ప్రవేశ పెట్టారు. టిఎస్ ఐపాస్ ఏ రకంగా పరిశ్రమలకు వేగవంతమైన అనుమతులు ఇస్తోందో, అదే మాదిరిగా పారదర్శకమైన అనుమతులు ఇచ్చే విధానాన్ని తీసుకుని రావాలని, పురపాలన అంటే పౌరుల భాగస్వామ్యంతో కూడిన పాలన. పౌరుడే కేంద్రబిందువు, పాలకుడు కావాలనే మంచి ఆలోచనతో సిటిజన్ ఫ్రెండ్లీ అర్బన్ పాలసీని ఈ ప్రభుత్వం తీసుకువస్తోంది. అవినీతికి ఆస్కారం లేకుండా చేయడం, త్వరితగతిన పౌర సేవలు అందించడం, పూర్తి పారదర్శకంగా పరిపాలన ఉండే విధంగా చూసుకోవడం, నగర మరియు పట్టణ పాలనను సంస్థాగతంలో చేయడం, పాలనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎక్కువగా వినియోగించుకుని, హ్యూమన్ ఇంటర్‌ఫేస్ తగ్గించి తక్కువ సమయంలో మరింత మెరుగైన సేవలు విశిష్టమైన పద్ధతుల్లో అందించే విధానాన్ని తీసుకురావడం, ప్రతి పనీ నిర్ణీత సమయంలో పూర్తి చేయడం, జవాబుదారీతనంతో, ఒక నిర్ణీత కాల వ్యవధితో పురపాలక సంఘాలు పని చేయడం, ప్రజల్లో విశ్వాసాన్ని, నమ్మకాన్ని కలుగచేయడం.

ప్రజాస్వామ్యంలో ప్రజలను కూడా భాగస్వాములను చేయడమే ముఖ్యమైన ఉద్దేశం. పురపాలన అంటేనే పౌరుల భాగస్వామ్యంతో కూడిన పాలన కాబట్టి, పౌరులకే బాధ్యతలను అప్పగిస్తూ, సెల్ఫ్ సర్టిఫికేషన్ వ్యవస్థను తీసుకుని వస్తూ, ఎవరైనా బాధ్యతారాహిత్యంగా సెల్ఫ్ సర్టిఫికేషన్ చేసినట్లైతే స్వీయ ధృవీకరణ విషయంలో ఏమైనా లోటుపాట్లు ఉంటే వారి మీద భారీ జరిమానాలు కూడా ఇన్సెంటివ్ గుడ్ అనే ఉభయ తారక మంత్రంతో ఈ బిల్లును ప్రతిపాదిస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రిగారు జులై 2019 న ప్రవేశ పెట్టారు. ఇందులో కేవలం 5 సవరణలు తీసుకువస్తూ, ఈ బిల్లును ప్రవేశపెడుతున్నాము. గౌరవ సభ్యులు ఈ సవరణలను ఆమోదించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.SPEAKER:- The question is:

"That the Telangana Municipalities Bill, 2019 (L.A. Bill No.11 of 2019) be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

CLAUSES 2 -301, SCHEDULES, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR. SPEAKER:- There are no amendments to Clauses 2 - 301, Schedules, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 -301, Schedules, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted and Clauses 2 -301, Schedules, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER:- Now, I request Minister to move the motion for passing of the Bill.

SRI K. TARAKA RAMA RAO:- Speaker Sir, I beg to move:

"That the Telangana Municipalities Bill, 2019 (L.A. Bill No.11 of 2019) be passed."

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Municipalities Bill, 2019 (L.A. Bill No.11 of 2019) be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

11.40 ఉ.

ANNOUNCEMENT

MR.SPEAKER:- I am to announce to the House that as per the Proviso to Rule 41 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, answers to 10 Starred Questions which were not included in the lists till 21.09.2019, are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.

I am also to announce to the House that in respect of the Starred, Un-starred and Short Notice Questions which were admitted and communicated to the Departments for which answers have not been received, the Ministers concerned are directed to furnish replies directly to the Members under intimation to the Legislature Secretariat.

Mr. Speaker:- Now, the House is adjourned for tea Break.

(The House then adjourned for Tea Break at 11.42 a.m.)

*L.A.Q.No. 94

Sarvasri Balka Suman, Kranthi Kiran Chanti and Ashannagari Jeevan Reddy:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Government is committed for the Welfare of Journalists working in the State;

(b) if so, the measures taken in this regard; and

(c) the details thereof?

On behalf of Chief Minister Minister for IT, Industries, MA&UD:- (a) Yes Sir.

(b) Following are the measures taken for the welfare of Journalists working in the State:

(1) Issue of Accreditation cards.

(2) Health Cards for Medical treatment to the Journalists and their families.

(3) Financial Assistance to families of deceased journalists and incapacitated working journalists.

(4) Insurancee under Social Security Scheme of Rs. 5.00 lakhs for accidental deaths.

(5) Free bus passes.

(6) Concessional Railway Pass.

(7) Accommodation at New Delhi at concessional fare.

(8) Re-imbursement of fees for higher Education in India and Abroad.

(9) Training Programmes for Journalists.

(10) Publication of Books for use of Journalists.

(11) Construction of New Multi Storied building for media Academy of Telangana State.

(12) Best Photography Cash Awards to Journalists.

(c) The details are enclosed at Annexure-I.

ANNEXURE-I

Annexure to the LAQ No. 94 (Starred) given notice by Sri Balka Suman and Other MLAs.

(1) Media Accreditations:

The Telangana Government after its formation has introduced a comprehensive media accreditation policy for the media representatives of the State. To facilitate journalists to have access to Government information. Accreditation Cards are issued by the Government at State, District, Constituency and Mandal level. As of now, for the year 2017 and 2018 a total number of 16,868 cards have been issued till now with validity extended up to 30-9-2019. The issued of accreditations cards for the period from 01-10-2019 to 30-09-2021 is in progress.

(2) Health Cards:

The State Government has introduced health cards to all the working journalists in the State on par with State Government employees. This scheme porvides cashless medical treatment in super speciality hospitals in the State to the journalists.

A total number of 12,469 journalists were issued Health Cards besides 38,072 cards to the family members. As such, a total number of 52,996 journalist family health cards have been issued till date.

(3) Telangana Journalist Welfare Fund:

The Government through Media Academy of Telangana State has sanctioned an amount of Rs. 2.25 crores towards financial assistance to the 225 dependants of the deceased journalist families @ Rs. 1.00 lakh each. As of now, an amount of Rs. 43.50 lakhs sanctioned towards financial assistance to the 57 ill-health and incapacitated journalists@ Rs.50,000 each. The Media Academy of Telangana has also sanctiond an amount of Rs. 1,19,34,000/- towards monthly pension @

Rs. 3,000 per month to the 225 dependants of the deceased journalist families and an amount of Rs. 76,11,000 towards Tuition Fee @ 1,000 per child per month, w.e.f. April 2017 to till date. A total of Rs. 4.22 Crores were incurred till now.

(4) Social Security Scheme:

A total number of 16,868 journalists are covered under the Social Security Scheme which envisages Accidental insurance coverage of Rs. 5.00 lakhs and is paid to the kith and kin of deceased Journalists.

(5) Free Bus Passes:

The Accredited Journalists of the State/District Level are issued free Bus Passes to facilitate them to move freely from one place to another and procure information within the State.

(6) Concessional Railway Passes:

South Central Railway extends 50% concessional railway passes to the Journalists who are accredited by the Department of I&PR to travel anywhere in the Country.

(7) Accommodation:

Accreditated Journalists at State Level are provided accommodation at Telangana Bhavan, New Delhi at concessional fare.

(8) Best Photography Awards to Photo Journalists:

Every year on 19th August, the Department organizes World Photography Day. Photo competitions are organized for press photographers and cash awards are given away to the best adjudged photos.

(9) Training Programmes for Journalists:

A total of 4475 journalists were given training through Media Academy of Telangana State in 25 newly formed districts.

(10) Publications of Books through Media Academy of Telangana State:

The Media Academy has brought out 10 books on different topics of journalism for the use of Journalists.

(11) Media Academy New Building:

The Government has sanctioned an amount of Rs. 15.00 Crores for the construction of multi storied building for Media Academy of Telangana State in Hyderabad.

*LAQ No. 58

Sri Balka Suman:- Will the Minister for Education be pleased to state:

(a) whether there is any proposal with the Government to provide Mid Day Meals to the students of Government Junior Colleges and Degree Colleges in the State;

(b) if so, the details thereof; and

(c) the time by which the said proposal will be implemented?

Minister for Higher Education:- (a) Yes.

(b) Under examination.

(c) Under examination.

*LAQ No. 72

Sri Nomula Narsimhaiah:- Will the Minister for Education be pleased to state:

(a) whether any complaints have been received by the Government on managements of private schools who are collecting exobitant free from students, against the rules;

(b) if so, the action taken in this regard; and

(c) whether there are any proposals to control the fees; if so, the details thereof?

Minister for Education:- (a) Yes Sir.

(b) Issued show-cause notices to such schools.

ఈనాటి వరకు బ్రాహ్మణ వెల్ఫేర్ ఫండ్ కింద నిధులు ఇచ్చామని చెప్పారు, అవి ఎంతవరకు ఖర్చు అయ్యాయి. ఈ ప్రభుత్వం ప్రతిపాదించిన 16, 17 పథకాలకు సంబంధించి కేవలం రెండు, మూడు ప్రోగ్రామ్స్ విషయంలోనే దృష్టి కేంద్రీకరించి నిధులు ఉన్నాయా లేదంటే కేవలం ప్రచారం వరకే ఉపయోగించారా అనేది చెప్పాలి. పార్టీలకు అతీతంగా గౌరవ శాసనసభ్యులందరూ CDF నిధుల గురించి ఎదురు చూస్తున్నారు. రేపు శాసనసభ సమావేశాలు పూర్తయిన తరువాత ఎల్లుండి నుంచి మనందరం గ్రామాలలో తిరుగుతుంటే ఆ గ్రామాలకు కావలసిన చిన్న రోడ్డో, పెద్ద రోడ్డో, డ్రైనేజో లేదంటే మంచినీటికి సంబంధించో ఏదో ఒక డెవలప్‌మెంట్ ప్రోగ్రాం విషయంలో ప్రజలు మనను అడుగుతారు. నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరేదేమంటే ACDP కింద మూడు కోట్ల రూపాయలు గత సంవత్సరం మాదిరిగానే ఇంకా వీలైతే కోటి రూపాయలు అదనంగా పెంచి మొత్తం నాలుగు కోట్ల రూపాయల నిధులిచ్చి గౌరవ శాసనసభ్యుల గౌరవాన్ని కాపాడతారని నేను ఆశిస్తున్నాను.

1.00 మ. You are the custodian of all our rights. మా అందరి పక్షానా మీరు మాముందు నిలబడతారని ఆశిస్తున్నాను.

లా డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన న్యాయస్థానాల గురించి రెండు, మూడు విషయాలు మీ ముందుకు తీసుకువస్తాను. ప్రధానంగా నల్సార్ అనే ఒక ప్రెస్టీజియస్ ఇన్‌స్టిట్యూషన్ ఉంది. దేశంలోనే గొప్పగా చెప్పుకునే నల్సార్ యూనివర్సిటీ విషయంలో చూస్తే దానికి 2018-19లో కేటాయించిన నిధుల్లో ఇంకా నాలుగు కోట్ల నిధులు వారికి రావాల్సి ఉందని వారు ఎదురు చూస్తున్నారు. ఒక ప్రక్క సచివాలయాన్ని క్రొత్తగా నిర్మిస్తామంటున్నారు. సచివాలయం ప్రారంభం నుండే అనేక సంవత్సరాలుగా దానికి సంబంధించిన రికార్డులు లైబ్రరీలో పొందుపరచడం జరిగింది. దానికి సంబంధించిన చట్టాలున్నాయి. దానికి సంబంధించి మనకు ఒక చిన్న డిపార్ట్‌మెంట్ ఉంది. సచివాలయ న్యాయశాఖకు సంబంధించిన గ్రంథాలయ అంశం ఇది. దానిని మాడ్రనైజేషన్ చేయవలసిన అవసరం ఉంది. కంప్యూటరైజేషన్ చేయాల్సిన అవసరం ఉంది. ఇందులో మొదటి నుండి ఏ, ఏ చట్టాలు పొందుపరిచారు. కొత్త చట్టాలు ఏవిధంగా తీసుకువస్తున్నామనేది ఫింగర్ టిప్స్ పరంగా ఉండే విధంగా ఆ గ్రంథాలయాన్ని నవీకరించాల్సిన బాధ్యత మనపైన ఉంది. కాబట్టి, దానిని నవీకరించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్రతి జిల్లాకు సంబంధించిన కోర్టు నిర్మాణాలు కొన్ని పెండింగ్‌లో ఉన్నాయి. ఉదాహరణకు సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు గానీ, మిర్యాలగూడకు సంబంధించి గానీ, సిరిసిల్లా జిల్లాకు సంబంధించి రెండు కోర్టులు మంజూరు చేయడం జరిగింది. కానీ, ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదు. మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్‌లలో రెండు కోర్టులు ఆవిధంగానే ఉన్నాయి. నల్లగొండ, దేవరకొండలో అదేవిధంగా ఉన్నాయి. 2019-20కి గాను ప్రభుత్వం ప్రతిపాదించిన ఎస్టిమేట్స్ నిధులు ఏవిధంగా సరిపోతాయో, ఆయా భవనాలను ఏవిధంగా ముందుకు తీసుకుపోతారో తెలియజేయాల్సిన అవసరం ఉంది.

అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్స్ రూ.100కోట్లు ఇచ్చినట్లే ఇచ్చి బార్ కౌన్సిల్‌కు ఇవ్వకుండా దానిని ఆపేశారు. కాబట్టి, వారి రైట్స్ వారికి ఇవ్వాల్సిన ధర్మం ఉంది. ఈ నూరు కోట్ల రూపాయలు కూడా బార్ కౌన్సిల్‌కే అందించాలని కోరుతున్నాను.

సాధారణంగా న్యాయవాదులు ఒకస్థాయివరకు వచ్చేవరకు వారికి ఎన్ని ఇబ్బందులుంటాయో మనందరికీ తెలుసు. ఆ కార్యచరణ భాగంలోనే ఈరోజు Advocate Welfare Fund పెట్టడం జరిగింది. న్యాయవాదులకు అందజేసిన హెల్త్

కార్డ్‌తోపాటు వారి తల్లితండ్రులకు కూడా హెల్త్ కార్డ్స్ ఇచ్చే కార్యక్రమం చేయాలని కోరుతున్నాను. అలాగే వారికి కావాల్సిన ఇండ్ల విషయంలో కూడా ఆలోచించాలని కోరుతున్నాను.

న్యాయస్థానాలకు సంబంధించి 41 Cr.PC కి సంబంధించి, 7 సంవత్సరాల లోపు వారికి సంబంధించిన అంశంలో పోలీస్ డిపార్ట్‌మెంట్ వారు బెయిల్ ఇచ్చేటువంటి ప్రక్రియలో ఏవిధంగానైతే misuse చేస్తున్నారో దానిని దృష్టిలో పెట్టుకొని 41 Cr.PC ని వెంటనే రద్దు చేయాలని కోరుతున్నాను. ఒకవేళ below 7 years కి సంబంధించిన అంశం ఏమైనా అడ్డమొస్తే కనీసం మూడు సంవత్సరాలనైనా పరిగణలోకి తీసుకొని ముందుకు పోవాలని కోరుతున్నాను.

మోటార్ వెహికిల్ యాక్ట్ ప్రకారం చనిపోయిన కుటుంబాలకు సంబంధించి ఇంతకుముందు లిమిటేషన్ పీరియడ్ లేకుండా ఉండేది. కానీ, మన ప్రభుత్వం వచ్చిన తరువాత 6 మాసాల limitation period పెట్టింది. ఈ లిమిటేషన్ వల్ల చనిపోయిన అనేకమంది కుటుంబ సభ్యులకు ఇబ్బంది కలుగుతుంది. ఇందులో చాలా పేద కుటుంబాలు ఉన్నాయి. వారికి అవేర్‌నెస్ వచ్చి, వారు లాయర్ దగ్గరకు పోయి కోర్టు పరంగా పోయేవరకు ఈ ఆరు మాసాల కాలం గడిచిపోతుంది. కాబట్టి, ఈ అంశాన్ని కూడా ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

మనం సాధారణంగా అసెంబ్లీ ద్వారా చట్టాలు చేస్తాం. వాటి అమలు కొరకు అధికారులుంటారు. మన అసెంబ్లీ గానీ, కౌన్సిల్ మెంబర్స్ ప్రివిలేజెస్ కాపాడే కార్యక్రమం నిమిత్తం ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన శాసనసభ్యుల విషయంలో గానీ, శాసన పరిషత్ సభ్యుల హక్కుల విషయంలో గానీ, ఒక స్పష్టత ఇచ్చి వారి గౌరవాన్ని కాపాడే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మొన్న జరిగిన బిఏసి సమావేశంలో Constitutional Club ను ఏర్పాటు చేసుకోవాలని మాట్లాడుకోవడం జరిగింది. దానిని ఏర్పాటు చేసుకోవాలి. దానివల్ల మనం చట్టాలు చేసే అనేక అంశాల విషయం సహచర శాసనసభ్యులతోపాటుగా, వివిధ అంశాల్లో experts గా ఉన్నవారితో గానీ కూలంకుశంగా చర్చించడానికి, ఒక మంచి ఆలోచనతో మనం తీసుకువచ్చే ఒక పాలసీ విధానంలో ప్రజలు బాగుపడాలనే ఉద్దేశంతో ఢిల్లీ లోని పార్లమెంట్‌లో ఏవిధంగానైతే Constitutional Club ను ఏర్పాటు చేసుకున్నామో, అదేవిధంగా ఇక్కడ కూడా Constitutional Club ను ఏర్పాటు చేసుకొని ఒక academic excellency ని తీసుకురావాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా అసెంబ్లీ సమావేశాలు చాలా తక్కువ దినాలు పెట్టుకోవడం జరిగింది. మీ నాయకత్వంలో చాలా రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి ప్రజలకు కావాల్సిన అవసరాలను దృష్టిలో పెట్టుకొని అర్థవంతమైన చర్చలు జరిపి, సరియైన విధానంలో ముందుకు తీసుకుపోయే భాగంలో ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే దిశలోనే ఈ సభ ముందుకు నడిపించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, మీకు గొప్ప అనుభవం ఉంది. ఈమధ్యలో కాంగ్రెస్ పార్టీ నుండి శాసనసభ్యులుగా ఎన్నికై టిఆర్ఎస్ పార్టీలోకి ఫిరాయించిన 12మంది శాసనసభ్యులపై ఫిర్యాదు చేసినప్పటికీ.....

(అంతరాయం)

1.10 మ. **శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి(బాల్కొండ):-** గౌరవ శాసన సభ్యులు శ్రీధరబాబుగారు పచ్చి అసత్యాలు మాట్లాడుతున్నారు అధ్యక్షా. వారు చెప్పింది సత్యదూరము. ఎందుకంటే శాసన సభ్యులు చేసినది ఫిరాయింపు కాదు. చట్టప్రకారం, రాజ్యాంగబద్ధంగా టిఆర్ఎస్ పార్టీలో వారు విలీనమయ్యారు. ఇప్పుడు ఆ పార్టీలో మిగిలి ఉన్నవారికంటే, double the strength, రాజ్యాంగబద్ధంగా 12మంది టిఆర్ఎస్ పార్టీలో విలీనం అయ్యారు. అది బులెటిన్ కూడా అయింది. ఆ విషయంలో వారు సత్యదూరమైన మాటలు మాట్లాడవద్దని తమరి ద్వారా వారిని కోరుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు సమాధానం చెప్పారండీ. ఏం జరిగిందో వారు చాలా వివరంగా చెప్పారు. కనుక, దాని గురించి ఇంకా చర్చ అవసరం లేదు. కాలేరు వెంకటేష్‌గారు, మీరు మాట్లాడండి.

శ్రీ కాలేరు వెంకటేష్ (అంబర్‌పేట్):- ధన్యవాదాలు అధ్యక్షా. ఈ రోజు న్యాయవాద వృత్తిలో అడ్వకేట్‌గా ప్రాక్టీస్

చేస్తున్న నాకు ఏ ఒక్కరితోటి చెప్పించకుండా, మన ముఖ్యమంత్రి గారు నన్ను పిలిచి, అంబర్‌పేట నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చి, మన మంత్రివర్యులు కేటిఆర్‌గారు ఉధృతంగా ప్రచారం చేసి, ఒక రాజకీయ ఉద్దండుడు మీద గెలిపించినందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ రోజు ఈ సభలో న్యాయవాదిగా న్యాయవాదుల సంక్షేమం గురించి మాట్లాడుతున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు న్యాయవాదులు కూడా ఒక ప్రత్యేకమైన పాత్ర పోషించడం జరిగింది. 2009లో జెఏసి ఏర్పడినప్పటి నుండి తెలంగాణ సాధించేవరకు రాజేందర్‌గారు, గండ్ర మోహన్‌గారు, తన్నీరు శ్రీరంగారావుగారు మరియు ఇతర నా సహచర న్యాయవాదులంతా ఉద్యమకారులకు ధైర్యాన్ని, శక్తినిచ్చి, ఎన్నోరోజులు వాళ్ల ప్రాక్టీసును వదిలిపెట్టుకుని ఉద్యమంలో పాల్గొన్నారు. కోటు, గౌను వేసుకుని, ఎండను, వానను లెక్కచెయ్యకుండా పట్టపగలు, నడిరోడ్డుమీద అడ్వకేట్లు నిలబడి, ధర్నాలలో పాల్గొన్నారు.

(అంతరాయం)

కొన్ని వేల కేసులు ఉద్యమకారుల మీద పెట్టినప్పుడు, వారిని పోలీసులు నిర్భందించినప్పుడు, ఉద్యమకారులను జైళ్లలో పెట్టినప్పుడు, అడ్వకేట్లు వారందరినీ విడుదల చేయించారు. మిత్రులు బాల్క సుమన్‌మీదనే 200 పైచిలుకు కేసులుండేవి. ఆ రోజు జమానత్ కట్టడానికి ఉద్యమకారుల దగ్గర డబ్బు లేకపోతే, హరీషన్న, కేటిఆర్‌గారు, ఈటల రాజేందర్‌గారు మరియు మన ముఖ్యమంత్రిగారు మాకు డబ్బులు పంపిస్తే, వేలు జమానత్‌లు కట్టి, జైళ్లనుండి విడిపించిన సందర్భాలున్నాయి. తన్నీరు శ్రీరంగారావులాంటి వాళ్లు ఎందరో అడ్వకేట్లు జైళ్లకు వెళ్లి, ఉద్యమ స్ఫూర్తిని ఇచ్చిన అడ్వకేట్ కమ్యూనిటి మాది.

ఉస్మానియా యూనివర్శిటీలో పిల్లలను నిర్భందించినప్పుడు, పోలీసులు అఘాయిత్యాలు చేసినప్పుడు మేము మానవ హక్కుల సంఘానికి మరియు హైకోర్టుని ఆశ్రయించి, వారిని విడిపించే ప్రయత్నం చేశాము. వీరి సమైక్య పాలనలో, భట్టివిక్రమార్కగారు, శ్రీధర్‌బాబుగారు ఉన్న కాలంలో, ముఖ్యమంత్రులను దోషులుగా నిలబెట్టి, పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ (పిల్) వేసి, మేము న్యాయపోరాటం చేశాము. ఆ విధంగా మేము పోరాడినందుకు, ఈ న్యాయవాద కమ్యూనిటీకి సాయం చేయాలని, న్యాయం చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు నాకు టిక్కెట్టు ఇవ్వడం జరిగింది. తెలంగాణ వచ్చిన తరువాత, ముఖ్యమంత్రిగారు ఎవరూ అడగకపోయినా కూడా వంద కోట్ల రూపాయలు అడ్వకేట్లకు ఇవ్వడం అ వందకోట్ల రూపాయలను ఒక ట్రస్టు కింద పెట్టి, ఆ డబ్బు మీద నెలనెల వచ్చే బ్యాంకు వడ్డీ ద్వారా, తెలంగాణలో ఉన్న 23 వేల మంది అడ్వకేట్లకు సంక్షేమ పథకాలు రూపొందించడం జరిగింది. ఆ పథకాలను రూపొందించడంలో మన మంత్రివర్యులు ఇంద్రకరణ్‌రెడ్డిగారి పాత్ర అభినందనీయం. ప్రతి నెల పారితోషికం ఇవ్వడం, హెల్త్ ఇన్సూరెన్సు చేయడం, రెండు లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా సౌకర్యం కూడా కల్పించారు. పది లక్షల రూపాయల ప్రమాద బీమా కూడా ఇవ్వడం జరిగింది. 2019-20లో 23 వేల మంది న్యాయవాదులకు రెండు లక్షల రూపాయల ఆరోగ్య బీమా, పది లక్షల రూపాయల ప్రమాద బీమా ఇవ్వడం జరిగింది. ఇందుకు గాను తెలంగాణలో ఉన్న న్యాయవాదులంతా హర్షం ప్రకటించారు.

ఇదే కాకుండా, న్యాయవాదులకే కాకుండా, వారి భార్యలకు కూడా ఈ బీమా సౌకర్యం కల్పిచాలంటే, మంత్రివర్యులు దాన్ని కూడా వెంటనే ఆమోదించారు. న్యాయవాదుల భార్యలు, వారి ఇద్దరు పిల్లలకు కూడా ఈ బీమా సౌకర్యం వర్తింపచేయడం జరుగుతుంది.

కొత్తగా ప్రాక్టీస్ చేపట్టిన యువ న్యాయవాదులు ఎవరైతే ఉన్నారో వారికి అవసరమైన శిక్షణ కొరకు నల్సార్ యూనివర్శిటీతో ఒప్పందం కుదుర్చుకుని, అక్కడ ఒక పర్మనెంట్ ట్రైనింగ్ సెంటర్‌ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. దాని కొరకు చెల్లించవలసిన ఫీజును కూడా ప్రభుత్వమే ఈ ట్రస్టుద్వారా చెల్లించడం జరిగింది. అయితే సోదరి అనసూయగారు చెప్పినట్లు, న్యాయవాదులకు కొన్ని డిమాండ్లు ఉన్నాయి. వాటిలో మొట్ట మొదటిది న్యాయవాదులకు ఇళ్లు. నగరంలో ఎంతోమంది న్యాయవాదులకు స్వంత ఇళ్లు లేకపోవడం వలన, అద్దె ఇళ్లలో ఉంటూ, ప్రాక్టీస్ చేసుకోవడం వారికి కష్టంగా ఉంటున్నదని అప్పీల్ చేసుకోవడం జరిగింది. Advocates Housing Society ఒకటి

ఏర్పాటు కూడా చేసుకున్నారు. ఈ సందర్భంగా నేను మంత్రివర్యులను కోరేది ఏమిటంటే– land and construction cost కొరకు ప్రభుత్వం ఏదైనా ఏర్పాటు చేయగలిగితే, అడ్వకేట్లందరూ కొనుక్కోవడానికి సిద్ధంగా ఉన్నారు.

అన్నిటికన్నా ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈరోజు మన ముఖ్యమంత్రిగారు గత ఐదు సంవత్సరాలలో చాలా విరివిగా హోం శాఖకు నిధులు కేటాయించడం, తెలంగాణలో అన్ని పోలీసు స్టేషన్లను అభివృద్ధి చేయడం, సిసిటివి కెమేరాలు పెట్టడం, షి టీమ్స్ ఏర్పాటు చేయడం, హైదరాబాద్‌లోనే కాకుండా, మొత్తం తెలంగాణలో శాంతి, భద్రతల విషయంలో చాలా కఠినమైన చర్యలు తీసుకోవడం జరిగింది.

1.20 మ. అధ్యక్షా, ఈ విధంగా కఠినమైన చర్యలు తీసుకోవడం వలన ఫారిన్ కంట్రీస్ నుండి వివిధ సాఫ్ట్‌వేర్ కంపెనీలు మన దేశంలో సంస్థలను నెలకొల్పుతున్నాయి. కేసులు పట్టుకోవడం కోసం పోలీసు శాఖ చేస్తున్న ఇన్వెస్టిగేషన్‌కు పటిష్టమైన బందోబస్తు చేశాము. రెండు మూడు నెలల్లో కమాండ్ కంట్రోల్ కూడా ఏర్పాటు అవుతుంది. మనం ఇన్వెస్టిగేట్ చేసిన కేసులన్నీ అల్టిమేట్‌గా కోర్టుకే పంపించాల్సి వస్తుంది. కోర్టులో అక్విటల్ రేటు 95 శాతం మన తెలంగాణ రాష్ట్రంలో ఉంది. అంటే 5శాతం కేసులే కన్విక్షన్ అవుతున్నాయి. కాబట్టి, సంపూర్ణ చర్యలు తీసుకోవాల్సి ఉందని నేను సూచిస్తున్నాను. ప్రాసిక్యూషన్ డిపార్ట్‌మెంటు పటిష్టంగా లేకపోతే కన్విక్షన్ రేటు పెరగదు. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్లో నిష్ణాతులైన క్రిమినల్ ప్రాక్టీస్ చేసే అడ్వకేటును డిసిపి వద్ద గాని, ఎస్పీ వద్ద గాని లీగల్ ప్రాసిక్యూషన్ ఆఫీసర్‌గా ఏర్పాటు చేస్తే, పోలీసులు చేసిన ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న తప్పులను సరిదిద్దడానికి అవకాశం ఉంటుంది. క్రిమినల్ కేసుల్లో న్యాయమూర్తి ముందు వాదనలు చేయడానికి ఆస్కారం ఉంటుంది.

మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి హైకోర్టులో 24 మంది న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారు. దీని వలన ఎన్నో కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. కాబట్టి, ఈ సంఖ్యను 42కు పెంచాలని చీఫ్ జస్టిస్‌గారు సుప్రీం కోర్టుకు లేఖ వ్రాయడం జరిగింది. దానిని అనుసరించి మన ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వానికి, సుప్రీం కోర్టుకు లేఖను వ్రాయడం జరిగింది. న్యాయమూర్తులు, గవర్నమెంటు అడ్వకేట్లు, ప్రాసిక్యూటర్ల కొరత ఉండకపోతే ప్రజలకు సత్వరమే న్యాయం జరుగుతుందని మంత్రి గారికి విన్నవించుకుంటున్నాను. ఒకరోజు ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, మనసు చలించే విషయం ఒకటి చెప్పారు. ఈ విషయాన్ని గౌరవ సభ్యులు శ్రీధర్‌బాబు గారు, భట్టి విక్రమార్క గారు కూడా వినాలని స్వతహాగా కోరుతున్నాను. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ, సుప్రీం కోర్టులో, హైకోర్టులో కేసులను వాదించేటప్పుడు చాలా మంది సీనియర్ అడ్వకేట్లకు లక్షల రూపాయలను చెల్లిస్తున్నాము. సుప్రీం కోర్టులో ఉన్న సీనియర్ అడ్వకేట్లకు ఒక అప్పియరెన్స్‌కు రూ.20లక్షల చొప్పున కోట్ల రూపాయలను చెక్కుల ద్వారా చెల్లిస్తున్నాము.

ఇన్ని కోట్ల రూపాయలను ఢిల్లీలో ఉండే అడ్వకేట్లకు మనం చెల్లిస్తున్నాము అని ముఖ్యమంత్రిగారు ఈ చెక్కుల మీద సంతకం పెట్టే సమయంలో అనుకుని, మన తెలంగాణ బిడ్డ ఒక్కడు కూడా ఢిల్లీలో ప్రాక్టీస్ చేయకపోవడంపై రీసెర్చ్ చేయాలని చెప్పారు. దీనికి సంబంధించి ఒక సూచనను మంత్రివర్యులకు చేయదలచుకున్నాను. ఐఏఎస్ స్టడీ సర్కిళ్లను ఏ విధంగా ప్రభుత్వం నిర్వహిస్తోందో అదే విధంగా జూనియర్ అడ్వకేట్లకు ప్రాక్టీస్ ట్రెయినింగ్ సెంటర్‌ను శాశ్వతంగా స్థాపించి ఆరు నెలలుగాని, సంవత్సరం పాటు గాని తర్ఫీదును ఇప్పిస్తే రాబోయే కాలంలో మన తెలంగాణ రాష్ట్రం నుండి మంచి అడ్వకేట్లు తయారవుతారని సభా ముఖంగా విన్నవించుకుంటున్నాను. ఈనాటి క్రిమినల్ జస్టిస్ పద్దును కట్ మోషన్స్ లేకుండా ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. క్రాంతి కిరణ్ (ఆందోల్):– అధ్యక్షా, నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు, గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కేసీఆర్ గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దిగ్విజయంగా ముందుకు సాగుతూ, రెండవసారి కూడా అధికారంలోకి వచ్చింది. నేను కూడా కేసీఆర్ గారి ఆశీస్సులతో మీతోపాటే ఈ సభలో కూర్చున్నందుకు గర్వపడుతున్నాను. ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాల్లో నేను కూడా జర్నలిస్టుగా పని చేశాను. ప్రభుత్వం చేపట్టిన అక్రిడేషన్ కమిటి, వెల్ఫేర్ కమిటి మరియు హౌసింగ్ కమిటీకి కూడా చైర్మన్‌గా

కొనసాగుతున్నాను. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను రూపొందించింది. ప్రభుత్వం వచ్చిన వెంటనే మొట్టమొదటి సారిగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అల్లం నారాయణగారిని ప్రెస్ అకాడమీ మరియు మీడియా అకాడమీకి నియమించడం జరిగింది. తెలంగాణ ఉద్యమంలో ఎన్ని కష్టాలు వచ్చినా మనతోబాటు జర్నలిస్టులు కూడా పని చేశారు. వారిని చూసుకోవాల్సిన బాధ్యత నాకు ఉందని గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక పథకాలను ప్రవేశ పెట్టడం జరిగింది. మీడియా అకాడమీ ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రిగారు సీనియర్ ఎడిటర్లను అందరినీ పిలిపించి, తెలంగాణ జర్నలిస్టుల కోసం ఏం చేస్తే బాగుంటుందని వారిని అడిగి, జర్నలిస్టుల సంక్షేమం కోసం అక్రిడేషన్ కమిటి, వెల్ఫేర్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.

ఏ సీనియర్ సంపాదకుని నేత్రుత్వంలో కమిటీని ఏర్పాటు చేశారో ఆ కమిటీతో చర్చించి ఒక రిపోర్ట్ తయారు చేసిన తర్వాత జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను చేపట్టింది. సమైఖ్య రాష్ట్రంలో 23 జిల్లాలు ఉన్నప్పుడు 28,500 అక్రిడియేషన్ కార్డులు ఉంటే మన రాష్ట్రం వచ్చిన తర్వాత 10 జిల్లాల్లో 18వేల అక్రిడేషన్ కార్డులను మన ప్రభుత్వం ఏర్పాటు చేసుకోగలిగింది. ఒక సందర్భంలో నేను షేవింగ్ చేసుకోవడానికి వెళ్లినప్పుడు ఒకాయన సార్ మీరు జర్నలిస్టా అని అడిగినప్పుడు ఔను అని నేను అంటే, సార్ నేను కూడా జర్నలిస్టునే. నా వద్ద కూడా అక్రిడేషన్ కార్డు ఉందని చెప్పాడు. కానీ, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎక్కడా మిస్ యూజ్ జరగకుండా అర్హత కలిగిన జర్నలిస్టులకు మాత్రమే అక్రిడేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపట్టింది. ఇంతకు ముందు కొంత మంది స్టాఫ్‌కి మాత్రమే అక్రిడేషన్ కార్డులు ఇచ్చేవారు. కానీ, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అందరు జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులను ఇచ్చారు. ఈ సంవత్సరం ఆన్‌లైన్‌లో కూడా అక్రిడేషన్ కార్డులను తీసుకునే విధంగా సమాచార శాఖ ప్రవేశ పెట్టింది. దీనిని బట్టి, మన జర్నలిస్టుల పట్ల ప్రభుత్వానికి ఎంత పారదర్శకత ఉంది అనే విషయాన్ని అర్థం చేసుకోవచ్చు.

ఇంతకు ముందు అక్రిడేషన్ కార్డుల విషయంలో మహిళలకు రిజర్వేషన్లు లేవు. కానీ, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత 33శాతం రిజర్వేషన్ మహిళా జర్నలిస్టులకు ఇవ్వడం జరిగింది. 33శాతం కోటా తప్పకుండా భర్తీ చేయాలి లేకపోతే ఆయా ఖాళీలు అలానే ఉంటాయని నిర్దేశించి మహిళా జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. డెస్క్‌లో పని చేసిన జర్నలిస్టులను ఏ ప్రభుత్వం కూడా పట్టించుకోలేదు. వాళ్లకు కూడా గుర్తింపును ఇచ్చి అక్రిడేషన్ కార్డులను ఇవ్వడం జరిగింది. ఇంతకు ముందు ఉన్న హెల్త్ కార్డు దేనికీ పనికి వచ్చేది కాదు. ఉద్యోగి వెయ్యి రూపాయలు కడితే, ప్రభుత్వం వెయ్యి రూపాయలు కట్టేది. అది లక్ష రూపాయల వరకు మాత్రమే పరిమితి ఉండేది. కానీ, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా అక్రిడేషన్ కార్డు ఉన్న ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డును ఇచ్చి, ప్రతి ఒక్కరు అపరిమితంగా వైద్య చికిత్స చేయించుకునే సౌకర్యాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు కల్పించారని గర్వంగా చెబుతున్నాను.

1.30 మ. హెల్త్ కార్డు పని చేయడం లేదని ఇప్పటివరకు చాలా మంది చెబుతున్నారు. నాకున్న సమాచారం ప్రకారం 4825మంది హెల్త్ కార్డులను వాడుకున్నారు. కుటుంబంలోని సభ్యులతో సహా 54వేల మందికి హెల్త్ కార్డులు ఉంటే 4825 మంది వాడుకున్నారంటే జర్నలిస్టులందరూ ఈ హెల్త్ కార్డును ఏ విధంగా ఉపయోగించుకుంటున్నారనేది అర్థం అవుతున్నది. గతంలో జర్నలిస్టులు అనారోగ్యంతో హైదరాబాదు నగరానికి చికిత్స కోసం వస్తే పట్టించుకునే నాధుడే ఉండేవారు కాదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అనారోగ్యంతో వస్తే అల్లం నారాయణగారు ప్రెస్ అకాడమి ఛైర్మన్‌గారు స్పందించి వాళ్లు హైదరాబాదుకు వచ్చే లోపే అన్ని ఏర్పాటు చేసి సర్జరీలు చేయించిన సంఘటనలు ఉన్నాయి.

సంక్షేమనిధి కోసం ముఖ్యమంత్రిగారు ఎవ్వరూ అడగక ముందే రూ.100కోట్లు కేటాయిస్తామని ప్రకటించారు. రూ.100కోట్లలో ఇప్పటి వరకు రూ.30కోట్లు ప్రెస్ అకాడమికి డిపాజిట్ అయ్యాయి. ప్రెస్ అకాడమికి ఉన్న డబ్బులతో వచ్చే కోటిన్నరతో అనేక సంక్షేమ పథకాలను మీడియా అకాడమి అమలు చేస్తున్నది. దురదుష్టవశాత్తు జర్నలిస్టులు మరణిస్తే వాళ్ల కుటుంబానికి లక్ష రూపాయలను ప్రభుత్వం ఇస్తున్నది. వాళ్ల కుటుంబాలకు 5సంవత్సరాల పాటు రూ.3000లు ఇస్తూ వాళ్లపిల్లల చదువుకు నెలకు రూ.1000ల స్టైఫండ్‌ను ప్రభుత్వం ప్రెస్ అకాడమి తరపున ఇస్తున్నది. ఇలాంటి పథకాలు దేశంలో

ఎక్కడా లేవు. మన రాష్ట్రంలో మాత్రమే ఉన్నాయి. అక్రిడేషన్ సంఖ్య కూడా దేశంలో ఎక్కడా లేదు ఒక్క తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఉన్నది. ఇవన్నీ కూడా తెలంగాణ రాష్ట్రం రావడం వల్లనే సాధ్యమయిందని తెలియజేస్తున్నాను. చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేయాలని మేమందరం అల్లం నారాయణగారి నేతృత్వంలో సిఎం గారి వద్దకు వెళ్లడం జరిగింది. మేము ఫిబ్రవరి 15తారీఖునాడు వారికి చెక్కులు పంపిణీ చేద్దామని ప్రపోజల్ పెడితే ఆ రోజు ముఖ్యమంత్రిగారి పుట్టిన రోజు చేయడం బాగుండదని కొంత మంది అన్నారు. కానీ, ముఖ్యమంత్రిగారు పెద్ద మనసు చేసుకుని చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు చెక్కులు ఇవ్వడం కంటే గొప్ప భాగ్యం నాకు ఏముంటుందని, ఆయన పుట్టిన రోజు నాడే వంద మంది జర్నలిస్టుల కుటుంబాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇప్పటివరకు దాదాపు 224మంది కుటుంబాలు ఆ చెక్కులను తీసుకుని బాగుపడుతున్నారు.

జర్నలిస్టులంటే ముఖ్యమంత్రిగారికి అమిత ప్రేమ ఉన్నది. తెలంగాణ ఉద్యమంలో తనతోపాటు నడిచిన వాళ్లందరికి కూడా సహాయం చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో పని చేసిన జర్నలిస్టులను యాజమాన్యులు ఎవరూ పట్టించుకోరు. వాళ్లను విపక్షకు, వేధింపుకు గురిచేశారు. జర్నలిస్టులందరూ ఫోరంగా ఏర్పడి ఉద్యమంలో పాల్గొన్నారు కనుక వాళ్లందరికి అండగా ఉండాలనే భావనతో కేసీఆర్‌గారు జర్నలిస్టులందరి సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు. ఆంధ్ర నాయకత్వంలో తెలంగాణ ఉద్యమ సమయంలో జర్నలిస్టులు చేపట్టిన కార్యక్రమాలు ఉద్యమానికి ఊపిరి పోశాయి. తెలంగాణలో ఉన్న జర్నలిస్టులు అనేక రకాలుగా చొరవ తీసుకుని వివిధ రాజకీయ పార్టీలను, సంఘాలను సమన్వయ పరుస్తున్న సంఘటనలు కూడా మీకు గుర్తు ఉండే ఉంటుంది. తెలంగాణ ప్రజా ప్రతినిధులందరూ అసెంబ్లీలో మాట్లాడే పరిస్థితి లేనప్పుడు తెలంగాణకు నేను నయా పైసా కూడా ఇవ్వను అని అక్కడి ఆంధ్ర ప్రాంత ముఖ్యమంత్రి హుంకరించినప్పుడు తెలంగాణ అసెంబ్లీకి పోటీగా తెలంగాణ ఎమ్మెల్యేలతో మాక్ అసెంబ్లీని నిర్వహించిన ఘనత తెలంగాణ జర్నలిస్టులది. ఆ విషయం మీకందరికి తెలిసే ఉంటుంది. ఇలాంటివన్నీ జర్నలిస్టుల ఫోరమ్ ద్వారా చేయడం జరిగింది.

తెలంగాణ ఉద్యమంపై తీవ్ర నిర్భందం పెడుతున్నప్పుడు రాజకీయ పార్టీలను సమన్వయ పరచడానికి క్రీమ్ ఆఫ్ తెలంగాణ సొసైటీతో ఆర్టిసి కళ్యాణమండపంలో తెలంగాణ జర్నలిస్టులు, తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్‌ల ఆధ్వర్యంలో సీనియర్ ఎడిటర్లతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశాము. మీరు కూడా ఆ సమావేశంలో పాల్గొన్న తర్వాత తెలంగాణ ఉద్యమ స్వరూపమే మారిపోయింది. దానికంతటికి జర్నలిస్టులు, జర్నలిస్టుల ఫోరమ్ తెలంగాణలో ఉన్న సీనియర్ జర్నలిస్టులు, సీనియర్ ఎడిటర్లు కారణమని సభకు తెలియజేస్తున్నాను. ఒక అస్థిత్వ ఉద్యమం కోసం జర్నలిస్టుల పోరాడటం అనేది బహుశా ప్రపంచంలోనే మొట్టమొదటిదని చెబుతున్నాను. తెలంగాణ కావాలని ఢిల్లీకి వెళ్లే క్రమంలో చాలా మంది ఢిల్లీలో ఉన్న జర్నలిస్టులు మీరు జర్నలిస్టులు వార్తలు రాసుకోవాలి. కానీ తెలంగాణ కోసం మీరు ఎందుకు పోరాడుతున్నారని అడిగారు. 60 సంవత్సరాలుగా ప్రజలు దోపిడికి గురవుతున్నారు తెలంగాణ రాష్ట్రం వచ్చే వరకు మేము కూడా భాగస్వాములవుతామని ఛలో ఢిల్లీ కార్యక్రమానికి వెళ్లడం జరిగింది. ఆ విధంగా పార్లమెంట్‌కు వెళ్లి పార్లమెంట్ ప్రక్కనే మేము సమావేశం ఏర్పాటు చేసి అనేక కార్యక్రమాలు చేయడం జరిగింది.

అనేక విషయాలను మిత్రుడు సుమన్ గారు గుర్తు చేస్తున్నారు. కలం కవాత్‌ను ఏర్పాటుచేసి మీ తుపాకులు, తూటాలు మమ్మల్ని ఆపలేవంటూ మేము జర్నలిస్టులందర్ని హైదరాబాదుకు తీసుకుని వచ్చి march-past చేసి ఉద్యమంలో మేము కూడా ఉన్నామని పిలుపునిచ్చాము. చివరగా పార్లమెంట్‌లో బిల్లు పెట్టే ముందు అసెంబ్లీకి బిల్లు వచ్చినప్పుడు అసెంబ్లీలో బిల్లు పాస్ చేయాలంటే స్ట్రాటజీ మీటింగు జర్నలిస్టుల ఫోరమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. రేపు బిల్లు అసెంబ్లీకి వస్తుందని తెలిసినప్పుడు ఈ బిల్లును ఏ విధంగా పాస్ చేయించాలనే విషయాన్ని అన్ని రాజకీయ పార్టీలు కాంగ్రెస్, టిడిపి, టిఆర్ఎస్ వంటి పార్టీల ఎమ్మెల్యేలతో ఒక ప్రైవేటు సమావేశం ఏర్పాటు చేసి వాళ్లందరితో ఏ విధంగా ఉండాలని వ్యూహం రచించిన తర్వాత తెలంగాణ బిల్లును పాస్ చేయడంలో ప్రజాప్రతినిధులందరూ ముందుఉన్నారనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. వీటన్నింటికి కర్త, కర్మ, క్రియ, ముఖ్యమంత్రిగారే. తెలంగాణ బిల్లు పాస్ అయిన తర్వాత తెలంగాణ రాష్ట్రం

రావడానికి కర్త, కర్మ, క్రియ అయిన కేసీఆర్‌గారితో నడవాలని తెలంగాణ జర్నలిస్టులందరూ నిర్ణయించుకోవడం జరిగింది.

జర్నలిస్టులందరికి కేసీఆర్‌గారి మీద నమ్మకం ఉన్నది. అధికారంలోకి వారు వచ్చినప్పుడు కాదు, అధికారంలోకి వారు రాకముందు కూడా మేము అదే విషయాన్ని చెప్పాము. మేము పది వేల మందితో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జాతర పెట్టాము. వారు ఇంకా అప్పుడు ముఖ్యమంత్రి కాలేదు, ఎన్నికలు కూడా జరగలేదు. అప్పుడే మేము తెలంగాణ జర్నలిస్టుల ఎజెండాను కేసీఆర్‌గారికి చెప్పడం జరిగింది. తెలంగాణలో జర్నలిస్టుల బ్రతుకులు ఏ విధంగా ఉన్నాయి వాళ్ల జీవితాల్లో మార్పు తేవలసిన అవసరం ఉందని ఆనాడు మేము చెప్పడం జరిగింది. ఆనాటి నుంచి ఇప్పటి వరకు కార్యసాధకుడైన కేసీఆర్‌గారి వెంటే నడుస్తూ తెలంగాణ జర్నలిస్టులందరికి అనేక సంక్షేమ పథకాలను అందజేస్తున్నారు. జర్నలిస్టుల జీవితాలు మీకు తెలుసు. వాళ్లు చాలా పేదరికంలో ఉంటారు. మండల స్థాయి రిపోర్టర్ల పరిస్థితి ఇంకా దయనీయంగా ఉంటుంది. వాళ్లకు జీతాలు కూడా సరిగా ఇవ్వరు. హైదరాబాదులో ఉన్న కొన్ని సంస్థల్లో ఉన్న జర్నలిస్టులకు జీతాలు కూడా ఇవ్వరు. జర్నలిస్టులకు ఎవరైనా అండగా ఉంటున్నారంటే అది తెలంగాణ ప్రభుత్వం మాత్రమేనని తెలియజేస్తున్నాను.

యాజమాన్యాలు పని చేయించుకుంటున్నారు తప్ప ఏ జర్నలిస్టు సంక్షేమం గురించి పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వంటి సంక్షేమ కార్యక్రమాలను చేస్తున్నది. ప్రభుత్వం ఇంత చేస్తుంటే కొందరు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారు. పని కట్టుకొని ఈ ప్రభుత్వం ఏమి చేయడం లేదని అంటున్నారు. ఒకరిద్దరూ ఎవరైతే సీమాంధ్రభావజాలం ఉన్న నాయకులు ఉన్నారో వాళ్లు ఢిల్లీకి వెళ్లి తెలంగాణలో అనేక మంది చనిపోతున్నారు అని ఒక పుస్తకాన్ని తయారు చేయించారు. ట్రాజిడీ ఆఫ్ జర్నలిజం అని ఒక టైటిల్ పెట్టి తెలంగాణ ప్రభుత్వం ఏమి చేయడం లేదని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేశారు. 224మందికి డబ్బులు ఇచ్చి వారికి ఆర్థిక సహాయం చేస్తుంటే ఏమి చేయడం లేదని ఒక దుష్ప్రచారం చేస్తున్నారు కనుక వాళ్లకు కూడా మనం సభాముఖంగా సభ్యులందరికి తెలియాలని నేను ఇవన్నీ చెబుతున్నాను. వాళ్లు ఇచ్చిన రిపోర్టులోనే నల్గొండ జిల్లాలో 25మంది చనిపోయారని ఉంది. ఆ రిపోర్టు వెరిఫై చేస్తే 15మందికి ప్రైస్ అకాడమి, మీడియా అకాడమి ప్రభుత్వం తరపున డబ్బులు ఇచ్చారు. 5మంది పేర్లు మాత్రం ఇప్పటివరకు ఆ పేర్లు ఎవరివో ఎవరికి తెలియదు. అంటే ఉద్దేశపూర్వకంగా ఈ ప్రభుత్వం మీద నిందలు వేయాలి - బట్ట కాల్చి మీద వేయాలి అనే ఉద్దేశం తప్ప వేరే ఉద్దేశం ఏమి లేదనే విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. జర్నలిస్టుల జీవితాలు మీకందరికి తెలుసు. నేను కూడా మొన్నటిదాక పని చేశాను కనుక వారి జీవితాలు నాకు తెలుసు. వారు పైకి చూడటానికి గంభీరంగా ఉన్నా లోపల జీవితాల్లో ఏమి ఉండదు. చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలతో మేము మాట్లాడాము. వారి పరిస్థితి చాలా దయనీయంగా ఉన్నది.

మిస్టర్ స్పీకర్:- భట్టి గారూ, మీరు కూర్చోండి, క్లారిఫికేషన్ సమయంలో మీకు మాట్లాడటానికి అవకాశం ఇస్తాను.

1.40 మ. **శ్రీ సి.హెచ్. క్రాంతి కిరణ్:-** అధ్యక్షా, మనకు ముఖ్యమంత్రిగా కేసీఆర్ గారు లేకపోతే, జర్నలిస్టుల సంక్షేమం గురించి పట్టించుకునే వారు కాదు. ఎవరికి ఏ ఆపద వచ్చినా, ఎటువంటి రోగం వచ్చినా, మేము వెంటనే స్పందించి, మాకు అందుబాటులో ఉన్న కేటీఆర్ గారిని సంప్రదిస్తాం. ఒక జర్నలిస్టు బ్రతికే పరిస్థితి లేనప్పుడు, లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ కోసం రూ.22 లక్షలు వెంటనే శాంక్షన్ చేశారు. మహబూబ్‌నగర్‌లో ఒక జర్నలిస్టు వేరే సంఘం నాయకుడు. అయినా ఆయన వైద్యానికి ప్రభుత్వం వెంటనే రూ.10 లక్షలు శాంక్షన్ చేయడం జరిగింది. 'హిందూ పేపర్'లో పనిచేసే ఒక జర్నలిస్టు క్యాన్సర్‌తో బాధపడుతుంటే, అప్పటికప్పుడు మంత్రి పద్మారావుగారి దగ్గరికి పంపిస్తే, ఆ చెక్కును వారు ఇవ్వడం జరిగింది. ఈ విధంగా అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రభుత్వం చేపట్టింది. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రభుత్వం నిబద్ధతతో ఉంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. దీనిని ఇంకా మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇప్పుడు ఉన్న జర్నలిస్టుల హెల్త్ కార్డులు కొన్ని సర్జరీలకు మాత్రమే వర్తిస్తున్నది. అలా కాకుండా పూర్తి స్థాయిలో ఏ రోగం వచ్చినా, కనీసం జ్వరం వచ్చినా గాని ఆసుపత్రులలో చూపించే విధంగా హెల్త్ కార్డులు ఉంటే బాగుంటుందని మెజారిటీ

జర్నలిస్టులు భావిస్తున్నారు. కాబట్టి ఈ విషయాన్ని మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. అలాగే దీని అమలు తీరును ఎప్పటికప్పుడు సమీక్షించడానికి ఒక కమిటీని కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. జర్నలిస్టులకు ఆసుపత్రులలో వైద్యం అందుతుందా, లేదా? ఒకవేళ అందులో లోటుపాట్లు ఏవైనా ఉంటే, వాటిని ఎప్పటికప్పుడు రివ్యూ చేసుకునే అవకాశముంటుందని ఈ సందర్భంగా మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

కేసీఆర్ గారు రూ.100కోట్లు నిధులను జర్నలిస్టుల కోసం మంజూరు చేస్తామని చెప్పిన మాట ప్రకారం ఇప్పటివరకు రూ.30 కోట్లు ఇవ్వడం జరిగింది. ఆ రూ.30 కోట్ల మీద వచ్చే బ్యాంకు వడ్డీతో ఆపదలో ఉన్న జర్నలిస్టులకు, చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వం డబ్బులు ఇస్తుంది. ఈ నిధి గనుక రూ.100 కోట్లకు చేరినట్లయితే, ఇంకా మెరుగైన సంక్షేమ పథకాలను అమలు చేసే అవకాశం ప్రెస్ అకాడమికి ఉంటుంది. ఎవరైతే రిటైర్ అయిన జర్నలిస్టులు ఉన్నారో, వారందరికీ పింఛను ఇచ్చే పథకాన్ని ప్రవేశపెట్టే అవకాశముంటుందని మీద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

అలాగే ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన సమస్య ఒకటి పెండింగ్‌లో ఉంది. దానికి సంబంధించి ఇంతకు ముందు భూమి కేటాయించే కమిటీ ఉండేది. అక్కడ ఉన్న ఎంఎల్‌ఏలకు మాత్రమే భూమి కేటాయించే అధికారం ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదనుకుంటాను. నా ప్రతిపాదన ఏమిటంటే, చాలా మంది జర్నలిస్టులు మన ప్రభుత్వం కోసం, ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం నీతి, నిజాయితీతో వార్తలను బయట పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. వారికి ఈరోజు సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లో ఉండి ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్‌లో చాలా మంది జర్నలిస్టులు వారి భార్య తాళి, మెట్టెలను తాకట్టు పెట్టి హౌజింగ్ సొసైటీలో చేరారు. కాని ఇంకా సమస్య పరిష్కారం కావడం లేదు. ఈ సమస్యను పరిష్కరించడానికి కలెక్టర్లకు ఒక విధానపరమైన ఆదేశాలిస్తే బాగుంటుంది. అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా పట్టాలు ఇస్తే ఇల్లు లేని వారికి ఇళ్లను కల్పించే అవకాశం వస్తుంది. కాబట్టి ఈ ప్రతిపాదనను ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించాలని నేను మీద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న జర్నలిస్టులు కూడా ఏమి సుఖంగా లేరు. ఇప్పటికి అద్దె ఇంట్లో ఉంటున్నారు. చూడటానికి పైకి సూటు, బూటు వేసుకుని బ్రహ్మాండంగా కనిపిస్తారు. కాని లోపల వారి జీవితాలు అంతంత మాత్రంగానే ఉంటాయి. వారిది కూడా హౌజింగ్ సొసైటీ కేసు ఉంది. నేను సొసైటీ తరపున సుప్రీం కోర్టులో అప్పీల్ అయ్యాను. అంతకు ముందు బాల్క సుమన్ గారు ఎంపిగా ఉన్న సమయంలో ఆయన కూడా సుప్రీంకోర్టుకు రావడం జరిగింది. కాని ఆ కేసు ఎటూ తేలడం లేదు. మన ముఖ్యమంత్రి గారు అన్ని సంఘాలను పిలిపించి, దీని పరిష్కారానికి ఒక సమావేశం ఏర్పాటు చేశారు. అక్కడే మాతో చర్చించిన తరువాత ఢిల్లీలోని సుప్రీం కోర్టు లాయర్లతో మాట్లాడి, ఈ సమస్యను ఎలాగైనా పరిష్కరించాలని చాలా ఒత్తిడి చేశారు. అయినా ఆ కేసు ఇంకా పెండింగ్‌లోనే ఉంది. వచ్చే నెల 3వ తేదీన సుప్రీం కోర్టులో దాని విచారణ ఉంది. అది గనుక వచ్చినట్లయితే మా అదృష్టంగా భావిస్తాం. దానికోసం ప్రభుత్వం ఏదైనా ప్రత్యామ్నాయ మార్గం ఆలోచించవలసిన అవసరముంది. హైదరాబాద్‌లోని జర్నలిస్టులందరికీ కూడా ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా ప్రభుత్వం ఒక ప్రణాళిక సిద్ధం చేస్తే బాగుంటుందని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

సిద్దిపేట, గజ్వేల్, జహీరాబాద్, సిరిసిల్ల, మహబూబ్‌నగర్ వంటి కొన్ని జిల్లాల్లో మంత్రులు చొరవ తీసుకుని, జర్నలిస్టులకు ఇళ్లను నిర్మించి ఇవ్వడం జరిగింది. కానీ నియోజకవర్గాలలో ఎంఎల్‌ఏలు ఇవ్వాలనుకుంటే, వారికి ఎటువంటి అధికారం లేదు. ఒకవేళ ఇస్తే, డబుల్ బెడ్రూం మాత్రమే ఇవ్వాల్సి వస్తుంది. ఇంతకు ముందు ప్రభుత్వం ఉన్నప్పుడు 200 గజాల స్థలాన్ని వారికి కేటాయించింది. ఇప్పుడు భూమి ధర పెరిగింది కాబట్టి కనీసం 150 గజాలైనా వారికి ఇవ్వగలిగితే, దానికి అనుగుణంగా 120 గజాలను ఇచ్చే అధికారం కలెక్టర్ గారికి ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం విధాన పరమైన నిర్ణయం తీసుకుని, కలెక్టర్ గారికి మంత్రిగారు ప్రభుత్వం తరపున సూచనలు ఇస్తే, అది సాధ్యమవుతుందని మీద్వారా చెప్పదలచుకున్నాను.

చివరగా అతి ముఖ్యమైన సమస్య ఒకటి ఉంది. తెలుగు మీడియా రంగం దేశంలోనే చాలా భిన్నమైనది. ఇక్కడ పత్రికలు, టివి ఛానళ్లు ఎక్కువ. ఒక్క తెలుగు రంగంలోనే ప్రధానమైన పత్రికకు ఒక tabloid ఉంటుంది. ఈ పద్ధతి వేరే రాష్ట్రంలో ఎక్కడా

లేదు. ఇక మండలస్థాయి రిపోర్టర్ల సంఖ్య 20 వేలకు మించి ఉన్నది. వేరే రాష్ట్రంలో జర్నలిస్టుల సంఖ్య రెండు వేలు లేదా మూడు వేల కంటే ఎక్కువ లేదు. అలాగే మండలస్థాయి రిపోర్టర్లకు జీతభత్యాలు, గుర్తింపు లేని సమస్యలు ఉన్నాయి. వాళ్లను ఎవరూ పట్టించుకోరు. వారికి జీతాలు ఇస్తే ఇస్తారు, లేకపోతే లేదు. లైన్ అకౌంట్ పేరుమీద వారిని దోచుకోవడం జరుగుతున్నది.

హైదరాబాద్‌లో ఉన్న జర్నలిస్టులకు వారు నివసించడానికి అపార్ట్‌మెంట్లలో వసతి కల్పించినా, సక్రమంగా వారికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉంది. అనేక కష్టాలతో వారు దినదిన గండంగా బ్రతుకు గడుపుతున్నారు. చివరికి ఈ రంగం మీద ఆధారపడిన జర్నలిస్టులందరూ పరాధీనమయ్యే పరిస్థితి వచ్చింది. వారి ఉద్యోగ భద్రత మీద దృష్టి పెట్టాలని తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. రెమ్యునరేషన్ పేరు మీద లైన్ అకౌంట్ తప్ప వారికి ఏమి లేదు. అందుకే జర్నలిస్టులు పేదరికంలో ఉండవలసి వస్తోంది. కాబట్టి దీనికి ఒక శాశ్వత పరిష్కారం చూపించవలసిన అవసరముంది. ఈరోజు ఏదైతే మన ప్రభుత్వం తరపున మీడియా సంస్థలకు అడ్వర్‌టైజ్‌మెంట్‌లను ఇస్తున్నామో, దాంట్లో నుంచి ఒక శాతం గాని, రెండు శాతం గాని తీసుకుని, జర్నలిస్టుల సంక్షేమం కోసం ఖర్చుపెట్టగలిగితే, కొంత వరకైనా వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించిన వారమవుతాం.

ఇప్పుడు ఉన్న యాజమాన్యాలు వాళ్ల ప్రయోజనం గురించే ఆలోచిస్తున్నారు తప్ప, జర్నలిస్టుల ప్రయోజనం గురించి గాని, వారి సంక్షేమం గురించి ఆలోచించిన పరిస్థితి లేదు. ఒక్క కేసీఆర్ గారు మాత్రమే జర్నలిస్టుల సంక్షేమం గురించి ఆలోచిస్తూ, తన సొంత బిడ్డలాగ చూసుకుంటున్నారు. మనం ఎక్కడైనా మాట్లాడితే, ఇది ఫలాన ఆయన ప్రభుత్వంలో ఉండి మాట్లాడాడు. ప్రభుత్వంలో ఉండి కూడా ఇలా మాట్లాడవచ్చా, అని సెటైర్‌లు వేస్తారు. వాళ్లకు ఆ స్వతంత్రం ఉంది గనుక అభ్యంతరం చెబుతారు. ప్రభుత్వంలో ఉండి, ప్రజా సమస్యల గురించి చర్చిస్తే, తప్పేమి కాదు.

సీమాంధ్ర నేతృత్వంలో నడుస్తున్న యాజమాన్యాలకు ఎజెండా ఉంది కాబట్టి మన తెలంగాణ సమాజంలో కె. శ్రీనివాస్, మురళి, కట్టా శేఖర్ రెడ్డి లాంటి సీనియర్ ఎడిటర్‌లు ఉన్నారు. ఇంకా అనేకమంది ఛానల్స్ ఎడిటర్‌లు కూడా ఉన్నారు. వీళ్లందరిని ప్రోత్సహిస్తూ, ప్రభుత్వం తెలంగాణకు సొంత మీడియాను గనుక ఏర్పాటు చేసుకోగలిగితే బాగుంటుంది. అదేవిధంగా తెలంగాణ ఎడిటర్‌లు మీడియా హౌజ్‌లను ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు వచ్చినట్లయితే ప్రభుత్వం వారికి చేయూతనివ్వాలని నా ప్రతిపాదన. ఎందుకు చెబుతున్నానంటే ఎన్నికల సమయంలో మనం చూశాం. అసలు టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో గెలుపొందదని, హెడ్డింగ్‌లు పెట్టి రాశారు. తీరా చూస్తే బంపర్ మెజారిటీతో మనం గెలిచాం. ప్రజల మనోభావాలకు విరుద్ధంగా వార్తలు రాసే యాజమాన్యాలు ఉన్నాయి. వాళ్లకు తెలంగాణ ఆత్మ లేదు. అందుకే తెలంగాణ ఆత్మ కలిగి ఉన్న వ్యక్తులను ప్రభుత్వం ప్రోత్సహించుకుంటే బాగుంటుందని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

హైదరాబాద్ హెడ్ ఆఫీసులలో ఉండే ఆంధ్ర ఛానల్స్‌లో పాజిటివ్ వార్తలు వస్తాయి, తెలంగాణ ఛానల్స్‌లో నెగిటివ్ వార్తలు వస్తాయి. వీటన్నిటిని మనం తప్పనడం లేదు. ఇవన్నీ మన తెలంగాణ జర్నలిస్టుల జీవితాల మీద ప్రభావం చూపుతాయి. ఏ వార్తలు రాసుకున్నా, ఎంత ఆదాయం సంపాదించుకున్నా మన జర్నలిస్టుల సంక్షేమం గురించి పాటుపడితే అదే గొప్ప. కాబట్టి తెలంగాణ మీడియాను ప్రోత్సహించవలసిన అవసరముందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మేము ఆంధ్ర మీడియాలో పని చేసుకుంటూ, ఎంత బాధపడ్డామో, మా అందరికి తెలుసు. ఆ బాధలు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కూడా ఉండకూడదని మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వడానికి ఎంఎల్‌ఏలకు అసైన్‌మెంట్ పవర్స్ ఇస్తారా, లేదా ఇంకో రకంగా అయినా ఇస్తారా, తెలియజేయాలని మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. ఇంతకు ముందు దానికి సంబంధించి జి.ఓ. ఉండేది. అది ఇప్పుడు లేనట్లుంది. ఆ జి.ఓ. గనుక విడుదల చేసినట్లయితే, వారి సమస్య పరిష్కారమవుతుందని మీద్వారా సభాముఖంగా మంత్రి గారిని కోరుతున్నాను.

1.50 మ. తెలంగాణ ప్రభుత్వం మీద జర్నలిస్టులకు ఆశ ఉంది. ముఖ్యమంత్రిగారి మీద నమ్మకం ఉంది. అందుకే వారి సంక్షేమం పట్ల మరిన్ని కార్యక్రమాలు చేపట్టాని కోరుతున్నాను. ఎందుకంటే జర్నలిస్టులందరు కూడా

ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు. జర్నలిస్టులందరు మనతోపాటు నడిచారు. తెలంగాణ ప్రభుత్వానికి కేసీఆర్‌గారు నాయకత్వం వహిస్తేనే తెలంగాణ బాగుపడుతుంది లేకుంటే బాగుపడదు అని మేమందరం నమ్మిన వారము. దాదాపు పదివేల మందితో సభ నిర్వహించుకున్నప్పుడు కేసీఆర్‌గారు విజన్ ఉన్న నాయకుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ సస్యశ్యామలం అవుతుందని బలంగా కోరుకున్నాము. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు "నీళ్లు, నిధులు, నియామకాలు" కావాలని కోరుకున్నట్లు వారి ఆకాంక్షలు నెరవేర్చడానికి తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తుంది. కనుక వారందరి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాలని మెరుగైన రీతిలో అమలు చేయాలని కొరుకుంటున్నాను. నేను కూడా క్రింది స్థాయి రిపోర్టర్ నుంచి లోకల్ స్టింగర్ నుంచి ఒక చానల్‌కు హెడ్‌గా తరువాత ఎడిటర్ స్థాయికి వచ్చి చివరికి కేసీఆర్ గారి ఆశీస్సులతో ఈ సభలో మా జర్నలిస్టుల సమస్యలపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి అలాగే తమరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. మీరు సభను చాలా ప్రజాస్వామ్యంగా నడిపిస్తున్నారు. మీరు ఎవరెవరు మాట్లాడలేదో వారిని వెతికి మరీ మాట్లాడిస్తున్నారు. ఈ అవకాశం మాలాంటి కొత్త శాసన సభ్యులకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుంది. ఇక్కడ మా సమస్యలను వేదికగా చర్చించడానికి మీలాంటి పెద్దల ఆశీస్సులతో సమస్యల పరిష్కారం కోసం ఈ వేదిక ఉపయోగపడుతుందని తెలుపుతూ, మంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండ్స్‌ను సమర్థిస్తూ, మా తరపున పూర్తిగా మద్ధతు తెలుపుతున్నాను.

శ్రీ కోరుకంటి చందర్ (రామగుండం):- అధ్యక్షా, మా రామగుండం నియోజకవర్గంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు గురించి మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. రామగుండం నియోజకవర్గంలో ఆనాడు ఉద్యమ సమయంలో మా అడ్వకేట్ మిత్రులందరు కూడా పోరాట కార్యక్రమం చేయడం జరిగింది. ఆనాడు మా టిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ కొప్పుల ఈశ్వర్ అన్న నాయకత్వంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని ఉద్యమ సమయంలో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దగ్గరికి వెళ్లి మా నియోజకవర్గంలో కోర్టు మంజూరు కోసం మద్ధతు తెలపాలని కోరడం జరిగింది. ఆనాడు కేసీఆర్ గారు హైదరాబాద్ నుండి గోదావరిఖనికి వచ్చి జూనియర్ సివిల్ జడ్జి కోర్టును మంజూరు చేయాలని ఉద్యమంలో పాల్గొనడం జరిగింది. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు భయపడి వెంటనే జూనియర్ సివిల్ జడ్జి కోర్టును మంజూరు చేస్తున్నామని ఒక ప్రకటన చేయడం జరిగింది. ఆ కృతజ్ఞత రామగుండం నియోజకవర్గంలోని ప్రజలకు, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాద మిత్రులకు కూడా ఉంది. ఈ రోజు రామగుండం నియోజకవర్గంలో ఉన్న పరిస్థితి, హిందూ వివాహిత చట్టం ప్రకారం చాలా సివిల్ కేసులు వస్తున్నాయి. మహిళలు కేసులు పెడుతున్న సందర్భంలో అన్ని కేసులకు పెద్దపల్లి వెళ్లాల్సి వస్తోంది. పెద్దపల్లి ముప్పై కి.మీల దూరం ఉంటుంది. కుటుంబ సభ్యులందరు అక్కడికి వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుంది కాబట్టి, రామగుండంలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు చేయాలని మేమందరం తెలంగాణ హైకోర్టుకు మరియు కేటీఆర్ గారిని కోరితే 2018వ సంవత్సరంలో మంజూరు చేయడం జరిగింది. దానికి సబంధించి ప్రజల కోరిక మేరకు మరియు న్యాయవాదుల కోరిక మేరకు సీనియర్ సివిల్ జడ్జి కోర్టుకు ఫైనాన్షియల్ మంజూరు చేయాల్సిన అవసరం ఉంది. న్యాయ శాఖ మంత్రివర్యులు ప్రత్యేకంగా జూనియర్ సివిల్ జడ్జి కోర్టును వెంటనే సీనియర్ సివిల్ జడ్జి కోర్టుగా మంజూరు చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను.

MR. SPEAKER:- Discussion on Demands for Grants is over. The concerned Ministers will give reply to their respective Demands. Now, I request the Minister for Finance on behalf of the Chief Minister to reply on Demand No.(II) (2) - Governor and Council of Ministers.

శ్రీ టి. హరీష్‌రావు (సిద్ధిపేట):- అధ్యక్షా, గౌరవ సభ్యులు కౌసర్ మొహినుద్దీన్ గారు, హనుమంత్ పిండే గారు, శ్రీధర్ బాబు గారు, వెంకటేష్ గారు, క్రాంతికిరణ్ గారు, కోరుకంటి చందర్‌గారు వారు కొన్ని సూచనలతో పాటు కొన్ని ప్రశ్నలు కూడా వేయడం జరిగింది. ముఖ్యంగా గౌరవనీయులు కౌసర్ మొహినుద్దీన్ గారు ప్రస్తుత సంవత్సరంలో ఎన్ని ACB కేసులు ఇప్పటి వరకు ప్రభుత్వం పెట్టడం జరిగిందని వారు అడగడం జరిగింది. 2018వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకు మొత్తం కలిపి ACB 131 కేసులు నమోదు చేయడం జరిగిందని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను. అదేవిధంగా కౌసర్ మొహినుద్దీన్ గారు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నాటి నుంచి ఎన్ని నోటిఫికేషన్ ఇచ్చారని, ఎంత మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారని వారు అడగడం జరిగింది. ఇప్పటివరకు రాష్ట్రప్రభుత్వం 1,49,382 ఉద్యోగాల నియామకానికి అనుమతి ఇవ్వడం జరిగింది. వాటిలో 1,17,714 ఉద్యోగాల ప్రక్రియ పూర్తి అయింది. మిగతా ఉద్యోగాలకు సంబంధించి ప్రక్రియ కొనసాగుతోంది. కొన్ని నోటిఫికేషన్ల విషయంలో కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి. అవి కూడా stay vacate చేయించడానికి అడ్వకేట్ జనరల్ గారు ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నారు. మిగతా నియమకాలను వేగవంతం చేయడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా కృషిచేస్తోందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలుయజేస్తున్నాను.

అదేవిధంగా గౌరవనీయులు శ్రీధర్‌బాబుగారు కూడా ఉద్యోగస్తుల ఫిట్మెంట్ గురించి, ఉద్యోగస్తుల పదవి విరమణ వయోపరిమితి పెంచే విషయం గురించి మాట్లాడినారు. ఒక విషయం గౌరవ సభ్యులు శ్రీధర్ బాబుగారు గుర్తుపెట్టుకోవాల్సింది ఏమంటే, గతంలో మీరు ఉద్యోగులతో వ్యవహరించిన తీరు, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రభుత్వ ఉద్యోగులతో మేము వ్యవహరిస్తున్న తీరు మీకంటే ఉద్యోగులకు బాగా తెలుసు. గతంలో 42శాతం ఫిట్మెంట్ అడిగితే ఉద్యోగులు అడిగిన దానికంటే ఒక శాతం పెంచి 43శాతం ఫిట్మెంట్ ఇచ్చిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. ప్రభుత్వ ఉద్యోగులు ఉచిత వైద్య సేవలు పొందడానికి మంచి హెల్త్ పాలసీ తీసుకువచ్చి ఒక్కరూపాయి కాంట్రిబ్యూషన్ లేకుండా కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తున్న ప్రభుత్వం భారత దేశంలో ఒక్క తెలంగాణ ప్రభుత్వం మాత్రమే అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ప్రస్తుతం ఫిట్మెంట్, ఐఆర్, వయోపరిమితి సడలింపుకు సబంధించిన విషయాలు గౌరవ ముఖ్యమంత్రిగారి పరిశీలనలో ఉంది. వాటిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా గౌరవ సభ్యులు జీతాలు పెంచే విషయం గురించి కూడా మాట్లాడారు. కానీ, ఒక విషయం వారు గుర్తు పెట్టుకోవాలి. అసలు తెలంగాణ ప్రభుత్వం రాకమందు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల, కాంట్రాక్టు ఉద్యోగులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు అనేక రకాలుగా ధర్నాలు చేసి ఇబ్బంది పడ్డటువంటి పరిస్థితి. ఇదే అసెంబ్లీ సమావేశాలు జరిగేటప్పుడు మేము కూడా అక్కడ కూర్చున్నాం. ఆశ వర్కర్లు వచ్చారు, వారికి న్యాయం చేయమని మేము మాట్లాడితే మా మైకులు కట్ చేశారు, బయట ఆశా వర్కర్ల మీద వాటర్ క్యాన్లను ప్రయోగించి, గుర్రాలతో తొక్కించిన ప్రభుత్వం మీ ప్రభుత్వమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని తెలియజేస్తున్నాను. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత హోంగార్డులు, అంగన్‌వాడి వర్కర్లు, అంగన్‌వాడి హెల్పర్లు, ఆశ వర్కర్లు, కాంట్రాక్టు లెక్చరర్లు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగస్తుల యొక్క వేతనాన్ని పెంచి, దాదాపు రెండు లక్షల మందికి ప్రతి సంవత్సరానికి 950 కోట్ల రూపాయలు చెల్లించడం జరగుతుందని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

2.00 మ. అధ్యక్షా, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల గురించి సభ్యులు అడిగారు. ఎవ్వరూ అడగకపోయినా వీరికి మంచి వేతనాలు ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకొని, వేతనాలు పెంచారు, దీని వల్ల రెండు లక్షల మందికి ప్రయోజనం చేకూరుతోంది. మొన్నటి వరకు గత ప్రభుత్వాలు వీళ్లతో వెట్టిచారికి చేయించుకున్నాయి. కనీస వేతనాలు ఇవ్వని పరిస్థితి ఉండె. వాళ్లకు కనీస వేతనాలు ఇవ్వడం కోసం, ఆ ఉద్యోగుల సంక్షేమం కోసం రూ.950 కోట్ల అదనపు భారాన్ని మోస్తున్న ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను.

సెక్రటేరియట్ షిఫ్ట్ చేస్తున్నారు, ఫైల్స్ భద్రత ఎలా అని వారు అడిగారు. సెక్రటేరియట్‌లో ఉండే ప్రతి శాఖకు సంబంధించిన ఫైల్స్‌ను చాలా జాగ్రత్తగా తరలిస్తున్నాం. వీటికి సంబంధించి ఉద్యోగుల పర్సనల్ రిజిస్టర్‌లోనే అది పొందుపరచడం జరుగుతోంది. ప్రతి ఫైలుకు కస్టోడియన్‌గా ఒక అధికారి ఉంటారు. ఫైల్స్ ఎక్కడికి షిఫ్ట్ చేసినా ఇన్‌వెంటరీ ఆధారంగా లెక్కబెట్టి చేయడం జరుగుతుంది. ఎటువంటి పరిస్థితుల్లో కూడా ఫైల్స్ మిస్‌ప్లేస్ అయ్యే అవకాశం లేదని తెలియజేస్తున్నాను. కౌసర్ మోహినుద్దీన్ గారు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిర్వహించే పరీక్షలలో ప్రశ్నాపత్రం ఉర్దూలో కూడా ఉంటే బాగుంటుందని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి గారు మొట్టమొదటిసారిగా నిర్ణయం తీసుకోవడంతో మన తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ ద్వారా ఉర్దూలో కూడా క్వశ్చన్ పేపర్ పెట్టి పరీక్షలు నిర్వహించిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. పోలీసు రిక్రూట్‌మెంటు

బోర్డులో పెట్టాం, పబ్లిక్ సర్వీసు కమిషన్ నోటిఫికేషన్ 10/2018, 11/2018లలో, 2018 సంవత్సరంలో గ్రూప్-4 నియామకాలకు సంబంధించి ఉర్దూలో కూడా ప్రశ్నాపత్రం పెట్టిన తొలి ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం.

శ్రీధర్‌బాబు గారు మాట్లాడుతూ, బ్రాహ్మణుల సంక్షేమం, న్యాయవాదుల సంక్షేమం గురించి ప్రస్తావించారు. ఒక బాధ ఏమంటే, ప్రభుత్వం ఇంత మంచి పనులు చేస్తున్నందుకు ఆ బ్రాహ్మణ సమాజంలో ఉన్నా, ఒక అడ్వకేటుగా ఈ ప్రభుత్వాన్ని వారు అభినందిస్తారని అనుకున్నాను, కానీ ప్రభుత్వాన్ని అభినందించడానికి వారికి మనసు రావడం లేదు. చరిత్రలో, ఈ దేశంలో, న్యాయవాదుల సంక్షేమం కోసం, జర్నలిస్టుల సంక్షేమం కోసం, బ్రాహ్మణుల సంక్షేమం కోసం ఒక ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి వాళ్ల గురించి ఆలోచించిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే, అది ఒక్క టిఆర్ఎస్ ప్రభుత్వమనే విషయాన్ని తెలియజేస్తున్నాను. డబ్బులు విడుదల చేశాం. ఎక్కడా ఫైనాన్స్‌లో పెట్టుకోలేదు. న్యాయవాదులతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసి వాళ్ల అకౌంటుకు మన రాష్ట్రప్రభుత్వం నుంచి నిధులు ఆల్‌రెడీ నిధులు ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఏ కార్యక్రమాలు చేయాలో, ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు చేయాలన్న విషయంలో వాళ్ల ట్రస్టుకే పూర్తి అధికారం గౌరవ ముఖ్యమంత్రి గారు కల్పించారు. అటు న్యాయవాదుల సంక్షేమ, బ్రాహ్మణుల సంక్షేమం, జర్నలిస్టుల సంక్షేమం చేపట్టాం. నాకు తెలిసి భారతదేశంలో ఏ రాష్ట్రమైనా రూ.100 కోట్లతో జర్నలిస్టుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిందంటే అది ఒక్క తెలంగాణ రాష్ట్రం మాత్రమే. ఇది జర్నలిస్టుల పట్ల మాకున్న చిత్తశుద్ధికి నిదర్శనం. గతంలో ఎవరూ కూడా ఈ దిశలో ఆలోచించలేదు. కనీసం జర్నలిస్టులు చనిపోయినా మీరు పట్టించుకున్న పరిస్థితి లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారి సంక్షేమం గురించి ఆలోచించింది.

టీచర్స్‌కి సంబంధించి గౌరవ సభ్యులు కొన్ని సూచనలు చేశారు. టీచర్స్ డెప్యూటేషన్స్ ఎక్కడైనా ఉన్నాయా? అని అడిగారు. ముఖ్యమంత్రిగారు ఎక్కడా కూడా వాటిని అనుమతించడం లేదు. ఎక్కడైనా డెప్యుటేషన్ రూపంలో ఉపాధ్యాయులు ఇతర శాఖల్లో పని చేస్తుంటే తప్పకుండా దాన్ని పరిశీలించి రద్దు చేస్తామని తెలియజేస్తున్నాను.

భాషా పండిట్లు, పిఇటిల అప్‌గ్రేడేషన్ విషయంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. చాలా సంవత్సరాలుగా వాళ్లు పోరాటాలు చేసినా, గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. మన తెలుగు మహాసభల సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా ప్రకటన చేసి దాన్ని తిరిగి అమలు చేస్తూ ప్రభుత్వం జీఓలు కూడా జారీ చేసింది. అయితే వాళ్లలో కొంతమంది కోర్టుకెళ్లి స్టేలు తేవడం వల్ల కొంత ఆలస్యం జరిగింది. ఆ స్టేలను వీలైనంత త్వరగా వెకేట్ చేయించి వాళ్లకు ప్రమోషన్స్ ఇవ్వడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

బ్రాహ్మణుల సంక్షేమం గురించి మాట్లాడుతూ, ఇదేదో ప్రచారం కోసం చేశారని వారన్నారు. ప్రచారం కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం చేయదు. ఏది చేసినా అమలు చేసే పని చేస్తాం, ఆచరణలో చేసి చూపిస్తాం తప్ప, ప్రచారం కోసం పని చేయం. మీకు ఆ అలవాటు ఉందేమో కానీ ఈ ప్రభుత్వానికి అటువంటి అలవాటు లేదు. నాకంటే మీకే బాగా తెలుసు శ్రీధర్‌బాబు గారూ. ఈరోజు చాలా మంది బ్రాహ్మణుల పిల్లలకు పెళ్లిల్లు కానటువంటి పరిస్థితి ఉంది. వాళ్లకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగావకాశాలు లేక రకరకాల ఇబ్బందుల్లో ఉన్నారు. ఓ.సి.లో పుట్టి బాధ పడుతున్నామనే వారి ఆవేదనను దృష్టిలో పెట్టుకొని, గౌరవ ముఖ్యమంత్రి గారు వారి విద్య కోసం, వారి సంక్షేమం కోసం, ఉన్నత చదువుల కోసం, వ్యాపారం కోసం ఈరోజు బ్రాహ్మణ పరిషత్‌ను ఏర్పాటు చేస్తూ ఇప్పటికే వేలాది మందికి దాని ద్వారా సహాయం చేయడం జరిగింది. మీరు ఇప్పటికైనా దాన్ని అభినందించండి. ఇంకా ఏవైనా మంచి సలహాలుంటే ఇవ్వండి, తప్పకుండా అమలు చేస్తాం. పేదవాళ్లకోసం, అలాంటి వాళ్ల కోసం సహాయం చేయడానికి ఈ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలియజేస్తూ, ఇచ్చిన కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకొని, ఈ పద్దును ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

MR. SPEAKER:- Now, I request the Minister for Municipal Administration and Urban Development to give reply to the discussion on Demands for Grants(Information & Public Relations) on behalf of the Hon'ble Chief Minister.

శ్రీ కె.తారక రామారావు(సిరిసిల్ల):- అధ్యక్షా, గౌరవ సభ్యులు కౌసర్ మోహినుద్దీన్ గారు, శ్రీధర్‌బాబు గారు,

క్రాంతికిరణ్ గారు, కాలేరు వెంకటేష్ గారు ఈ పద్దుల మీద మాట్లాడుతూ, వారి అభిప్రాయాలు, సలహాలు సూచనలు చేశారు. ముందుగా వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్‌కి సంబంధించిన పద్దుకు ఒక ప్రత్యేకత ఉంది. ఈరోజు దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా, మొట్టమొదటి రాష్ట్రంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉండే జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలు గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. ఎందుకంటే దానికి ఒక నేపథ్యం ఉంది. గతంలో తెలంగాణ ఉద్యమం జరుగుతున్న సమయంలో అనాడు పలు సందర్భాలలో గ్రామ స్థాయి, మండల స్థాయి నుంచి మొదలుపెడితే హైదరాబాదులో అత్యున్నత పదవుల్లో ఉండే ఎడిటర్స్ వరకు అందరూ కూడా తెలంగాణ బిడ్డలుగా మనతోబాటు ఉద్యమంలో కలిసి వచ్చిన జర్నలిస్టులపై గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేమైన అభిమానం, ప్రేమ ఉంది కాబట్టి చాలా కార్యక్రమాలు తీసుకున్నాం. అందులో భాగంగా ఈరోజు దేశంలో ఏ ప్రభుత్వం చేయని కార్యక్రమాలు మనం చేస్తున్నాం.

శ్రీధర్‌బాబు గారు గతంలో మంత్రిగా పని చేశారు. ప్రభుత్వంలో ఉండే పరిస్థితులు వారికి తెలుసు. గతంలో వారి ప్రభుత్వం ఏమి చేసిందో, ఏమి చేయలేదో తెలియదు కానీ వారు మేము చేస్తున్న కార్యక్రమాలను చూసి అభినందిస్తారని ఆశించాను. కానీ వారు అభినందించకపోయినా రాష్ట్రంలోని జర్నలిస్టులంతా కూడా ఈ ప్రభుత్వ విధానాల పట్ల సంతోషంగా ఉన్నారని క్రాంతి కిరణ్ గారు చెప్పారు. ఎందుకంటే వారు కూడా ఒక జర్నలిస్టుగా పని చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఒక జర్నలిస్టుగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి, కేసీఆర్ గారి ఆశీస్సులతో శాసనసభ్యునిగా శాసనసభలో జర్నలిస్టుల గొంతును వినిపించినందుకు క్రాంతి కిరణ్ గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని మీడియా ప్రతినిధుల కోసం ఒక సమగ్రమైన కొత్త గుర్తింపు కార్డుల విధానం ప్రవేశపెట్టింది. జర్నలిస్టులు ప్రభుత్వ సమాచారం పొందడానికి వీలుగా ప్రభుత్వం రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం మరియు మండల స్థాయిలో వేల సంఖ్యలో గుర్తింపు కార్డులు జారీ చేసింది. 30.9.2019 వరకు చెల్లుబాటు అయ్యేలా దాదాపు 16868 గుర్తింపు కార్డులు 2017-18 సంవత్సరంలో జారీ చేయడం జరిగింది. 1.10.2019 నుంచి 30.9.2020 వరకు గల కాలానికి గుర్తింపు కార్డుల జారీ పురోగతిలో ఉంది. వారు సూచించిన విధంగా ఏమైనా చిన్నచిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సవరించేలా అధికారులకు ఆదేశాలు ఇస్తాం.

ఏ దేశంలో ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా మొట్టమొదటిసారి ఆరోగ్య కార్డులను జర్నలిస్టులకు ప్రవేశపెట్టిన ఘనత మన ప్రభుత్వానికి, కెసిఆర్ గారికే దక్కుతుందని మనవి చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా రాష్ట్రంలో పని చేస్తున్న జర్నలిస్టులందరికీ రాష్ట్రప్రభుత్వం ఆరోగ్య కార్డులను ప్రవేశపెట్టింది. జర్నలిస్టులకు రాష్ట్రంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో నగదు రహిత వైద్య చికిత్సలు ఈ పథకం ద్వారా అందజేస్తున్నాం. జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు 38072 కార్డులతోబాటు 12469 మంది జర్నలిస్టులకు ఆరోగ్య కార్డులు జారీ చేయడం జరిగింది. ఇది చాలా పారదర్శకంగా చేశాం. ఆ రకంగా మొత్తం 52996 మంది జర్నలిస్టులు మరియు కుటుంబ సభ్యులకు ఆరోగ్యకార్డులు అందజేయడం జరిగింది. వాటి ద్వారా వారికి వైద్య సేవలు అందుతున్నాయి. అది వారికి సుపరిచితమే. గౌరవ ఫైనాన్స్ మినిస్టర్ గారు చెప్పినట్లు, ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా జర్నలిస్టుల కోసం ఒక ప్రత్యేక సంక్షేమ నిధి ఏర్పటు చేసిన ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానికి, కెసిఆర్ గారితే దక్కుతుంది. అందులో చాలా మానవీయ కోణంలో సంక్షేమ నిధిని ఖర్చు పెడుతున్నాం. విధి నిర్వహణలో ఎవరైనా జర్నలిస్టులు చనిపోతే, వారి కుటుంబాలను ఈ సంక్షేమ నిధి ద్వారా ఆదుకుంటున్నాం. ఇప్పటికి 225 మంది జర్నలిస్టు మిత్రులకు ఒక్కొక్కరికి లక్ష చొప్పున ఆర్థిక సహాయం తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ద్వారా రూ.2.25 కోట్లను మంజూరు చేయడం జరిగింది. ఇప్పటి వరకు 57 మంది అనారోగ్యం మరియు అశక్తులైన జర్నలిస్టు మిత్రులకు రూ.50 వేల చొప్పున ఇదే సంక్షేమ నిధి నుంచి రూ.43.50 లక్షలు మంజూరు చేయడం జరిగింది. చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాల 225 మంది వారసులకు నెలకు రూ.3వేల చొప్పున నెలవారీ పెన్షన్ నిమిత్తం రూ.1,19,34,000 ఇప్పటికే అందజేయడం జరుగుతోంది. వాళ్ల పిల్లలకు ఒక్కొక్కరికీ నెలకు వెయ్యి రూపాయల చొప్పున

2017 ఏప్రిల్ నుంచి ఈరోజు వరకు రూ.76,11,000 ట్యూషన్ ఫీజు నిమిత్తం ఆ పిల్లలకు మంజూరు చేయడం జరిగింది. ఇప్పటి వరకు ఈ సంక్షేమ నిధి ద్వారా మొత్తం రూ.4.22 కోట్లు ఖర్చు చేశాం. మనతోబాటు ఛత్తీస్‌ఘడ్‌లో ఇటువంటి పథకం అమలులో ఉంది. వాళ్లు కూడా పాక్షికంగానే చేస్తున్నారు. జర్నలిస్టుల కోసం అక్కడ సామాజిక భద్రత పథకం ఉంది. 16868 మంది ఈ సామాజిక భద్రత పథకం క్రింద కవర్ అవుతున్నారు. ఎవరైనా ప్రమాదంలో చనిపోతే వారికి రూ.5 లక్షల ప్రమాద బీమా ఈ పథకం క్రింద అమలు చేస్తున్న మరొక రాష్ట్రం ఛత్తీస్‌ఘడ్. ఉచిత బస్‌పాసులు, రాయితీలతో రైల్వే పాసులు, మన జర్నలిస్టులు ఢిల్లీ వెళితే అక్కడ తెలంగాణ భవన్‌లో వసతి కల్పించడం జరుగుతోంది. వీటితోబాటు ఫోటోజర్నలిస్టులకు మన ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆగస్టు 19న ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని బెస్ట్ ఫోటోగ్రాఫర్ అవార్డు ఇస్తున్నాం, నగదు ప్రోత్సాహకాలు కూడా రాష్ట్రప్రభుత్వం ఇస్తోంది.

2.10 మ. మీడియా అకాడమీ ద్వారా అల్లం నారాయణరావు గారి నేతృత్వంలో కొత్తగా ఏర్పడ్డ 25జిల్లాలలోని 4,475 మంది జర్నలిస్టు మిత్రులకు శిక్షణ అందించడం జరిగింది. భారతదేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా పది ముఖ్యమైన అంశాల మీద తెలంగాణ రాష్ట్రమీడియా అకాడమీ ద్వారా వారికోసం వారి ఉపయోగార్థం వారు విజ్ఞానాన్ని, విషయపరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంచుకోవాలని వారి అవసరార్థం పది పుస్తకాలను మీడియా అకాడమీ ప్రచురించింది. తెలంగాణ మీడియా అకాడమీ కోసం 15కోట్ల రూపాయలతో జర్నలిస్టుల సంక్షేమానికి ఒక భవనాన్ని నిర్మించి పెద్దదిక్కుగా మీడియా అకాడమీ ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఇన్ని కార్యక్రమాలను చేస్తుంటే మిత్రులు కొన్ని కట్ మోషన్లను ప్రతిపాదించారు. అందులో కొన్ని కట్ మోషన్లు బాధాకరంగా ఉన్నాయి. జర్నలిస్టుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోనందుకు నిరసనగా అని చెప్పారు. ఇది చాలా దారుణం, ఎందుకంటే, అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకున్న ప్రభుత్వం భారతదేశంలో ఎక్కడా లేదు. ఆ విషయాన్ని మిత్రులు శ్రీధర్‌బాబు గారు మరియు వారి పార్టీ ప్రతిపాదించిన దానిని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. మంచి పని చేసినప్పుడు అభినందించాలి, మన వార్తలను కూడా మన జర్నలిస్టు మిత్రులే ప్రచురిస్తారు. మనం సత్యదూరమైన మాటలు చెబితే వారు పునరాలోచిస్తారు. ఇలాంటి కట్‌మోషన్లు మీరు ఇచ్చి ఉండరు, ఎవరో రాసి ఉంటారు. నా విజ్ఞప్తి ఏమంటే వారి ఆత్మకు, అంతరాత్మకు తెలుసు, బ్రాహ్మణ పరిషత్తు కేసీఆర్‌గారే పెట్టారు, వంద కోట్ల రూపాయల నిధులను కేసీఆర్ గారే కేటాయించారు, అడ్వకేట్ మిత్రులకు కేసీఆర్‌గారే న్యాయం చేస్తున్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఇవన్నీ జరగలేదు. ఆ విషయం వారి మనస్సాక్షికి తెలుసు. కానీ, అంగీకరించడానికి భేషజలం అడ్డం రావచ్చు. కనీసం వారు కట్‌మోషన్లను ఉపసంహరించుకుంటే పరోక్షంగా అభినందనలు తెలిపినట్లు అవుతుంది. దయచేసి మిత్రులు శ్రీధర్‌బాబుగారు ఆ విషయంలో ఆలోచించాలని కోరుతున్నాను. వారు ఇంకా రెండు మూడు మాటలు అన్నారు. చిన్న పత్రికలను మేము ఎంకరేజ్ చేయడం లేదని అన్నారు. అది పూర్తి సత్యదూరమైన మాట. దాదాపు 223 చిన్న పత్రికలకు ఇప్పటివరకు empanel చేశాము. అందులో 182 పీరియాడికల్స్‌ను empanel చేశాము. దాదాపు కోటి రూపాయలు విలువ చేసే అడ్వర్టైజ్‌మెంట్స్ ఆగస్టు, 2018 నుంచి ప్రతి నెలా చిన్న పత్రికలకు ఇవ్వడం జరుగుతున్నది. ఇప్పటివరకు రాష్ట్రంలో చిన్న పత్రికలకు రూ.2.41కోట్లు అడ్వర్టైజ్‌మెంట్స్ రూపంలో ఇచ్చాము. తెలంగాణలో సమాచార హక్కు చట్టం గురించి ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు స్టేట్ ఇన్ఫర్మేషన్ కమీషన్ సమాచారం ప్రకారం ఇరవైవేల డెబై అయిదు అప్లికేషన్లు వస్తే ఇప్పటికే పదివేల మూడు వందల యాభై నాలుగు కేసులు అంటే దాదాపు 50శాతానికి పైగా డిస్‌పోస్ చేయడం జరిగింది. ఒక వెయ్యి ఒక వందా నలభై అప్లికేషన్లు ఆర్‌టిఐ పరిధిలోకి రావు. వారికి తెలియక వేశారు. వాటిని రీక్లాసిఫై చేయడం జరిగింది. ఎనిమిది వేల ఎనిమిది వందల యాభై అప్లికేషన్లు పెండింగులో ఉన్న మాట వాస్తవం. అవి కేవలం 14.09.19నాటికి 8580 అప్లికేషన్లు పెండింగులో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషనరేట్‌కు నెలకు 500 ఆర్‌టిఐ అప్లికేషన్లు వస్తాయి. డిస్‌పోజల్ స్పీడ్‌ని చూస్తే దాదాపు నెలకు 600పైచిలుకు చేస్తున్నాము. వచ్చిన అప్లికేషన్ల కంటే ఎక్కువ అప్లికేషన్లనే డిస్‌పోస్ చేస్తున్నాము. ఆ విషయంలో మీకు ఎలాంటి అనుమానం అవసరం లేదు. బ్యాక్‌లాగ్ ఉంటే తప్పకుండా క్లియర్ చేస్తాము. అందులో ఇబ్బంది లేదు,

ప్రభుత్వం సమాచార శూన్యాన్ని సృష్టించే ప్రయత్నం చేయడం లేదు. నిబద్ధతతో చట్టంలో ఏదైతే ఉందో దాన్ని యధాతథంగా అమలు చేస్తాము. ఇన్ఫర్మేషన్ కమీషనర్లను అపాయింట్ చేయాలని వారన్నారు. అది ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. తప్పకుండా సమయానుకూలంగా చేస్తాము. ఇప్పటికే ఒకరో, ఇద్దరో ఉన్నారు. మిగతావారిని నియమించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది.

మిత్రులు క్రాంతి కిరణ్‌గారు జర్నలిస్టుల ఇండ్ల స్థలాల గురించి మాట్లాడారు. దాదాపు పది ప్రాంతాలలో మెదక్, వరంగల్ రూరల్, అదిలాబాద్, మహబూబాబాద్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో ఇప్పటికే ఇండ్ల స్థలాలు, 2బిహెచ్‌కె అలాట్‌మెంట్ జరిగింది. అక్కడ స్థానికంగా ఉన్న మంత్రులు కానీ, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని చేశారు. బాన్సువాడలో కూడా చేశారు. మిత్రులందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. శాసనసభ్యులకు కూడా ప్లాట్లు ఇవ్వాలని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇందిరా సొసైటీని ఏర్పాటు చేశారు. చాలా మంది సీనియర్ సభ్యులు ఆ సొసైటీలో ఆనాడు సభ్యులుగా కొప్పుల ఈశ్వర్‌గారు, హరీష్‌రావు, శ్రీధర్‌బాబు గారు, పద్మా దేవేందర్‌రెడ్డిగారు, లక్ష్మారెడ్డిగారు ఉన్నారు. ఆ అంశం సుప్రీం కోర్టులో విచారణలో ఉన్నది. శాసనసభ్యుల స్థలాలు, ఇండ్ల స్థలాలు, జర్నలిస్టులకు సంబంధించిన ఒక సిమిలర్ ఇష్యూ సుప్రీం కోర్టు పరిధిలో ఉన్నది. మనం అనుకున్నంత వేగంగా ఈ విషయంలో నిర్ణయాలు తీసుకోలేకపోతున్నాము. గౌరవ ముఖ్యమంత్రిగారి పక్షాన తప్పకుండా ఆ కేసును సాధ్యమైనంత వేగంగా ఫాలోఅప్ చేసి లాజికల్ కన్‌క్లూజన్‌కు తీసుకుని వచ్చిన తర్వాత అటు జర్నలిస్టు మిత్రులకు, ఇటు శాసనసభ్యులకు తప్పకుండా న్యాయం చేస్తుందని హామీ ఇస్తున్నాను. సవివరంగా వారి కట్‌మోషన్లకు సంబంధించి చెప్పాననుకుంటున్నాను. దయచేసి వారు కట్‌మోషన్లను ఉపసంహరించుకుని ఈ పద్దుకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- బ్రాహ్మణ పరిషత్ ద్వారా 15రోజుల క్రితం నేనే వెళ్లి పేద బ్రాహ్మణ పిల్లలకు ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్స్‌రూ.20లక్షలు వరకు 50మందికినేనే పంచి వచ్చాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, నేను అన్న మాట గౌరవ ఆర్థిక మంత్రి గారికి, అదే విధంగా మునిసిపల్ శాఖకు సంబంధించిన మంత్రి గారికి సంబంధించినది. మీరు ఎన్ని పథకాలను అమలు చేస్తామని దాంట్లో చెప్పారు? ఇప్పుడు ఎన్ని పథకాలను అమలు చేస్తున్నారని అడిగాను. దానికే మంచి చేశారా, చెడు చేశారా అనేది నేను చెప్పకుండానే వారే కంక్లూజన్‌కు వస్తే ఎలా? నిధులు కేటాయించిన సంగతి అందరికీ ప్రత్యక్షంగా కనబడుతున్న తరుణంలో ఈ ప్రభుత్వం నిధులను ఇచ్చినట్లే ఇచ్చి జేబులో పెట్టుకున్నది. సంక్షేమానికి సంబంధించిన అంశం విషయంలో అనేక సందర్భాలలో నాలుగైదు డిమాండ్ల పరంగా చెప్పిందే చెప్పారు. కట్ మోషన్స్‌కు సంబంధించి ఈ ప్రభుత్వం ప్రతిపాదించిన బడ్జెట్ సరిపోవని కట్ మోషన్స్ ఇచ్చిన సంగతి గౌరవ మంత్రి గారికి కూడా తెలుసు.

ఐ అండ్ పిఆర్‌కు సంబంధించి మొన్ననే న్యాయస్థానం ఏం చెప్పిందంటే ఈ ప్రభుత్వం జారీ చేస్తున్న వేలాది జి.ఓలు అప్‌లోడ్ కావడం లేదు. ఎందుకు జి.ఓలను అప్‌లోడ్ చేయడం లేదు. ఎందుకు సమాచారాన్ని దాస్తున్నారు? వీటికి గల కారణాలేమిటి? ఈరోజు ఆ విషయం ప్రస్తావన చేస్తారను కున్నాను. న్యాయస్థానం మొట్టికాయలు వేసిన తరువాతనైనా, కనీసం సభ ద్వారానైనా రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తారని అనుకున్నాను.

2.20 మ. ఐ అండ్ పిఆర్ శాఖకి సంబంధించి 203 చిన్న, మధ్య తరహా పత్రికలకు empanelment చేశారు. వాటికి ఆరు సంవత్సరాల్లో కోటి రూపాయలు ఇచ్చామని చెబుతున్నారు. ఎక్కడ చూసినా, ఏ రాష్ట్రంలో చూసిన భాషకు సంబంధం లేకుండా పత్రికా ప్రకటనలు ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాల గురించి గానీ, సంక్షేమ పథకాల గురించి గానీ, మన రాష్ట్ర ప్రజలకు తెలియజేసే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కానీ, ఎక్కడో సిక్కిం ప్రాంతంలో ఆ భాషలో ప్రకటనలు ఎందుకు అధ్యక్షా? అదేవిధంగా Northeastలో, West Bengalలో కూడా ఇతర అన్ని రాష్ట్రాల్లో పూర్తి పేజీతో ప్రకటనలు వస్తున్నాయి.

మిస్టర్ స్పీకర్:- శ్రీధర్ బాబు గారు ఒక్క నిమిషం. ఉదాహరణకు నేను వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రైతుబంధు పథకం గురించి తమరు అన్నట్లుగా అన్ని రాష్ట్రాలలో వారి, వారి భాషలలో ప్రకటనలు ఎందుకు ఇచ్చామంటే,

తెలంగాణ రైతులకు న్యాయం కాదు, అన్ని రాష్ట్రాల రైతులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని చెప్పడానికే ఆ ప్రకటనల ఉద్దేశం.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- మీరు చెప్పిన రైతుబంధు పథకానికి సంబంధించి, వివిధ రాష్ట్రాలకు సంబంధించిన ప్రభుత్వాలు, వారి అధికారులకు బిహార్‌లో ఏమి జరుగుతుందో, ఏ రాష్ట్రంలో ఏమి జరుగుతుందో అంతా తెలుసు. ప్రకటన వేస్తేనే తెలుస్తుందా అధ్యక్షా? బిహార్‌కు సంబంధించిన అంశాలు, అక్కడ జరుగుతున్న సంక్షేమ పథకాలు మన అధికారులకు తెలియదా సార్. అధికారులు ఎప్పటికప్పుడు అనలైజ్ చేస్తూ ఆయా ప్రభుత్వాల్లో ఏ విధమైన సంక్షేమ పథకాలు నడుస్తున్నాయి, మనం చేస్తే బాగుంటుందా? లేదా అని అనలైజ్ చేసుకుంటూ ముందుకు వెళతారు. స్టార్ టీవీల్లో చూడండి అదే ప్రకటన, పత్రికల్లో చూడండి అదే ప్రకటన. ఎక్కడపడితే అక్కడ ప్రకటనలు. ఈ ప్రకటనలు ఆపితే, ఆ ప్రకటనలకు చెల్లిస్తున్న డబ్బులతో ప్రభుత్వం వారి మ్యానిఫెస్టోలో పెట్టుకున్న అనేక కార్యక్రమాలు, పథకాలకు సంబంధించిన వాగ్దానాలు పూర్తి చేయవచ్చు. దానికి సంబంధించి మనం కూడా ఒకసారి ఆలోచన చేయాలి.

అలాగే Right to Information Act అమలు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతుంది. Right to Information Act క్రింద దాదాపు 9వేల అప్లికేషన్స్ redressal కాలేదని చెప్పారు. Right to Information Act క్రింద Commissionners ని appointment చేసే బాధ్యత ఉంది. G.O.s upload చేయడం లేదు. Information Commissioners ని వేయకుండా, ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, ఒక్కరో, ఇద్దరి కమీషనర్స్‌తో పని చేయిస్తూ, ఉన్నారంటే ఉన్నారు అని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. మిగతా కమీషనర్స్‌ని ఎన్ని రోజుల్లో అపాయింట్ చేస్తారో తెలియచేయాలని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు డి. శ్రీధర్ బాబు గారు ఇప్పుడైనా బేహజాలు వదిలిపెట్టి, వాస్తవాలు ఏమైనా చెబుతారేమోనని అనుకున్నాను. కాకపోతే వారికి ఇంకా కూడా బేహజం అడ్డువస్తున్నట్టు ఉంది, ఫరవాలేదు. ఇక్కడ రెండు విషయాలు అధ్యక్షా. మీ ప్రకటనలు ఇతర రాష్ట్రాల్లో మరియు దేశవ్యాప్తంగా ఎందుకు వేస్తున్నారు, దానివల్ల మనకు వచ్చేదేమిటి అనే పద్ధతిలో మాట్లాడుతున్నారు. ఇప్పుడే తమరు చెప్పారు, తమరు వ్యవసాయ మంత్రిగా ఉన్నప్పుడే దేశం మొత్తానికే ఆదర్శంగా రైతుబంధు పథకం పెట్టింది గౌరవ ముఖ్యమంత్రి గారు తరువాత వ్యవసాయ మంత్రి అనాడు మీరు. రైతుబంధు పథకానికి అనాడు అంత విశేష ప్రాచుర్యం కల్పించడం వల్లనే, దేశవ్యాప్తంగా చెప్పడం వల్లనే ఒక్క రాష్ట్రం కాదు. ఒరిస్సా, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు అలాగే ఆరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి చంద్రబాబు నాయుడు గారు కాపీ కొట్టారు. వీటన్నింటికి మించి కేంద్ర ప్రభుత్వం మొత్తానికి మొత్తంగా ప్రధానమంత్రి గారే మన నుండి నేర్చుకొని పి.యం. కిసాన్ అనే పథకం ప్రవేశపెట్టిన మాట కూడా మిత్రులు శ్రీధర్ బాబు గారికి గుర్తు చేస్తున్నాను.

అలాగే వారికి ఒక మాట చెప్పదలచుకున్నాను. తెలంగాణ ప్రవేశపెట్టిన పథకం వల్ల, తెలంగాణ రాష్ట్ర రైతాంగానికే కాకుండా దేశ వ్యాప్తంగా ఉండే భారతీయ రైతులకి లాభం అయితే వారికెందుకు బాధ అని అడుగుతున్నాను. అధ్యక్షా, వారి పార్టీ నాలుగు రాష్ట్రాల్లో ఉంది, వారి రాష్ట్రాల్లో కూడా అమలు చేయవచ్చు. తప్పకుండా అమలు చేయవచ్చు, తప్పకుండా అమలు చేయవలసిన అవసరం కూడా ఉంది.

కాబట్టి, దానిలో కూడా తప్పులు వెతకడం మంచిది కాదు. రెండవది, మనది కొత్త రాష్ట్రం. మొన్న జూన్ 2 నాటికి మన రాష్ట్రం ఏర్పడి కేవలం ఐదు సంవత్సరాలే అయింది. ఎన్నో అనుమానాలు, అపోహల మధ్య ఏర్పడిన ఈ కొత్త రాష్ట్రం ఎంత వేగంగా పురోగతి సాధిస్తున్నది, ఎంత అద్భుతంగా ముందుకు పోతున్నది తదనుగుణంగా తెలంగాణ ప్రజల శక్తి, సామర్థ్యాలు దేశం మొత్తంగా తెలియజెప్పేవిధంగా ఇక్కడి సంక్షేమ కార్యక్రమాలు గానీ, ఇక్కడి అభివృద్ధి కార్యక్రమాలు గానీ, మిగతా 28 రాష్ట్రాల్లో ఈ పత్రికా ప్రకటనల వల్ల చర్చనీయాంశంగా మారితే అది తెలంగాణకు లాభమా, నష్టమా. ఒక పార్టీకి అని కాదు, తెలంగాణ రాష్ట్రానికి మొత్తంగా గుర్తింపు వస్తే వీరికేంటి అధ్యక్షా. ఏదో ఎయిర్‌పోర్టులో పెద్ద బొమ్మ పెట్టింది చూశానని వారన్నారు. అందులో కేసీఆర్ బొమ్మ ఉంటే మీకు నచ్చకపోవచ్చు, కానీ తెలంగాణ బొమ్మ అయితే ఉంది కదా. తెలంగాణ గురించి, తెలంగాణ చేస్తున్న మంచి పనుల గురించి సవివరంగా

ఎయిర్‌పోర్టులో పెట్టి తెలంగాణ రాష్ట్ర గౌరవాన్ని పెంచే దిశగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తే దానికి అంత బాధ వారికెందుకు అధ్యక్షా?

నేను గడచిన నాలుగు సంవత్సరాలు పరిశ్రమల మంత్రిగా మరియు ఇప్పుడు పెట్టుబడుల విషయంలో దేశవిదేశాలు తిరుగుతుంటాం. దేశంలో కూడా గుజరాత్ మరియు ఇతర రాష్ట్రాలకు వెళ్తుంటాం, అయ్యా మాదగ్గర పెట్టుబడులు పెట్టండి, మా పిల్లలకు ఉపాధి అవకాశాలు కల్పించండని దేశీయంగా ఉండే పెట్టుబడిదారులందరినీ కూడా ఆహ్వానిస్తాం. అధ్యక్షా, ఈ ప్రకటనల వల్ల తెలంగాణ ఒక ప్రగతిశీల రాష్ట్రం, ఒక ప్రొగ్రెసివ్ స్టేట్ ఇక్కడికి పోతే బాగుంటుందనే ఆలోచన వారికి ముందే స్ఫురిస్తోంది కదా. ఒకవేళ వారు ఏదైనా పెట్టుబడి పెట్టాలనుకున్నప్పుడు తెలంగాణ వైపు అనివార్యంగా చూసే పరిస్థితి కూడా ప్రకటనల వల్ల వారి దృష్టిని ఆకర్షించే ఒక ఆశ కూడా ఉంటుంది కదా. అంతే గానీ దీనిని కూడా ఒక నెగెటివ్ ఫ్రేమ్‌లో చూసి దురుద్దేశాలు ఆపాదించి మిత్రులు మాట్లాడడం మంచిది కాదు.

ఈ బడ్జెట్ సరిపోదు, ఇవి మానేస్తే ఇంకేదో చేయవచ్చని వారన్నారు. అవి కూడా చేస్తాం, ఇవి కూడా చేస్తాం వారికేమీ అనుమానం అక్కరలేదు. రెండు పనులు చేస్తాం. తెలంగాణ చేసే మంచి పనులు దేశం మొత్తం గొంతెత్తి చెబుతాం. అధ్యక్షా, వారు జర్నలిస్టులకు ఏనాడు చేసిందేమీ లేదు. బ్రాహ్మణులకు, అడ్వకేట్‌లకు చేసిందేమీ లేదు, మేము చేస్తుంటే వారికి ఎందుకు అంత బాధ. మాట ఇచ్చింది మేము, వారు నమ్మి ఓట్లు వేసింది మాకు. అలా తప్పకుండా పని చేస్తాం, వారికి ఏవిషయంలో అనుమానం అక్కరలేదు.

మేమేదో సమాచారాన్ని గోప్యంగా ఉంచుతున్నామని, కోర్టు ఏదో మొట్టికాయలు వేసిందని వారన్నారు. మేము అలాంటి ప్రయత్నాలు ఏమీ చేయడం లేదు. సమాచార లోపం వారికే ఉన్నట్లుంది. నాకు తెలిసి ప్రజలకు-ప్రభుత్వానికి మధ్య ఎలాంటి సమాచార లోపం లేదు, ఎలాంటి లోటు లేదు, సమాచార శూన్యం లేదు. వారికే ఏదో సమాచారం అందనట్లు ఉంది, సవరించుకుంటే మంచిదని మిత్రులకు చెబుతున్నాను. ఇంకోమాట చెప్పేవారు, what Bengal thinks today, India will think tomorrow అని, ఒకప్పుడు గుజరాత్ నమూనా అనేవారు. కానీ, ఈరోజు అది మారింది. ఈరోజు దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తున్నది. ఇక్కడి అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూస్తే, what Telangana thinks today, the Country will think tomorrow అనే పద్ధతిలో రైతుబంధు గానీ, రైతు బీమా గానీ, జర్నలిస్టుల సంక్షేమం గానీ, అడ్వకేట్‌ల సంక్షేమం గానీ వీటన్నింటినీ దేశం ఆదర్శంగా తీసుకునేదానికి తప్పకుండా ప్రచారం చేస్తాం, విస్తృతంగా ప్రచారం చేస్తాం, మిద్దెలెక్కి అరుస్తాం, పత్రికా ప్రకటనలు ఇస్తాం. తెలంగాణ ఔన్నత్యాన్ని, తెలంగాణ జాతి ఔన్నత్యాన్ని సమున్నతంగా నిలబెడతామని మిత్రులకు తెలియజేస్తూ ఇకనైనా పద్దుకు సహకరించాలని కోరుతూ, పద్దును ఆమోదించాలని తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

MR. SPEAKER:- I request the Minister for Legislative Affairs to reply on the Demands for Grants.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు కౌసర్ మొహినుద్దిన్ గారు, హన్మంత్ షిండే గారు, శ్రీధర్ బాబు గారు, కాలేరు వేంకటేష్ గారు, క్రాంతి కిరణ్ గారు పద్దులపై మాట్లాడుతూ, కొన్ని సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. వారికి ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శాసనసభ, శాసన మండలి ఏ రాష్ట్రంలోనైనా, ఏ దేశంలోనైనా అత్యుత్తమైన ప్రజావేదిక. దాని గౌరవం, దాని మర్యాద కాపాడుతామని మనందరం కూడా భావిస్తామనే నమ్మకంతో నేను ఉన్నాను. తమరు తెలంగాణ రెండవ శాసనసభకు స్పీకర్ అయినప్పటి నుండి, అట్లాగే కేసీఆర్ గారు ఈ సభా నాయకుడిగా ఈ రెండవ శాసనసభ సమావేశాలు ఇప్పటివరకు కూడా బ్రహ్మాండంగా, అత్యుత్తమంగా నడిపించారని చెప్పి నేను, అట్లాగే రాష్ట్ర ప్రజలు కూడా భావిస్తున్నారు.

2.30 మ. నేను శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా కొత్తగా నేనుబాధ్యతలు చేపట్టిన సందర్భంలో, నాకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రిగారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అప్పటినుంచి కూడా ఈ సభ ఎన్నో గంటలు, అది కూడా క్వాలిటేటివ్ అవర్స్ పనిచేసిందని నేను భావిస్తున్నాను. అన్ని పద్దులపై వివరంగా చర్చలు జరిగాయి. ఇందులో అన్ని పార్టీల సభ్యులు పాల్గొన్నారు. కొత్త సభ్యులు కూడా ముమ్మరంగా ఈ చర్చల్లో పాలుపంచుకున్నారు. తమరు కూడా ప్రశ్నోత్తరాల సమయంలో చాలా సప్లిమెంట్సుకి, ఈ పార్టీ,

ఆ పార్టీ అనే తేడా లేకుండా, అందరికీ అవకాశం కల్పించారు. జీరో అవర్‌లో కూడా కొత్త శాసన సభ్యులు కూడా మాట్లాడేవిధంగా తమరు సభను నడిపిస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఇదే కోరుకుంటున్నారు. అందరు శాసనసభ్యులు ఈ సభలో చురుకుగా చర్చల్లో పాల్గొనాలని వారు పదేపదే చెబుతుంటారు. కొత్త శాసనసభ్యులు కూడా తమ నియోజక వర్గ సమస్యల గురించి ప్రస్తావించే అవకాశం వారికి కలగాలని చెబుతూ ఉంటారు.

ముఖ్యమంత్రిగారి ఆలోచనలకు అనుగుణంగా తమరు ఈ సభను నడిపిస్తున్నారని నేను భావిస్తున్నాను. డాక్టర్ ఆనంద్‌గారి లాంటి కొత్త శాసన సభ్యులు కూడా తమకు అంత ఎక్కువసేపు మాట్లాడే అవకాశం లభించినందుకు నా దగ్గర ఆశ్చర్యం వ్యక్తం చేయడం జరిగింది. అందుకు అన్ని పక్షాల నాయకులు కూడా సహకరిస్తున్నారు. వారికి కూడా నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. శాసన సభ మరియు శాసన పరిషత్తు సమావేశాలు చక్కగా జరగాలంటే ముందు ప్రభుత్వంతో మంచి సమన్వయం ఉండాలని, ప్రశ్నలకు సమాధానాలు రెండు రోజుల ముందే ఆయా శాఖలనుండి వచ్చే విధంగా, పద్దుల పుస్తకాలు కూడా రెండు రోజుల ముందే ప్రింటింగ్ పూర్తై, సభ్యులకు సమాచారం అందుబాటులో ఉండెటట్లు, తమరు చీఫ్ సెక్రటరీతో సమావేశం నిర్వహించి, అందరితో సమన్వయం ఏర్పాటుచేయడం ఎంతో ప్రయోజనకరంగా మారింది. పూర్తి సమాచారం అడ్వాన్స్‌గా మనం పొందగలిగాము.

అదే విధంగా మన ప్రాంగణంలో మంచి లైబ్రరీ ఉన్నది. అందులో లక్షవరకు పుస్తకాలు ఉన్నాయి. కాబట్టి ఈ అవకాశాన్ని బాగా ఉపయోగించుకోవలసిందిగా మన గౌరవ సభ్యులకు నేను మనవి చేస్తున్నాను. అలాగే శాసనసభ మరియు శాసన పరిషత్తు సభ్యుల కొరకు 120 ఫ్లాట్స్ రూ.119 కోట్ల వ్యయంతో అధునాతనంగా నిర్మించుకోవడం జరిగింది. మొన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారు దానిని ప్రారంభించడం, ఆ కార్యక్రమానికి తమరు కూడా హాజరు కావడం జరిగింది.

ఈ సందర్భంలో గౌరవ శాసనసభ్యులు శ్రీధర్‌బాబుగారు మాట్లాడుతూ కొన్ని అంశాలు లేవనెత్తారు. కొన్ని సలహాలు కూడా వారు ఇవ్వడం జరిగింది. సభ్యుల ప్రివిలేజెస్ కాపాడే నిమిత్తం ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నదని అడిగారు. మొన్న బిఏసి సమావేశంలో ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో చాలా స్పష్టంగా చెప్పారు. ఇందు కొరకు ప్రత్యేకంగా ఒక కమిటీ వేసుకుని, జిల్లాల్లో, నియోజక వర్గాల్లో శాసన సభ్యులకు సముచిత గౌరవం దక్కేవిధంగా, వారి హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా ఉండే విధంగా ఏఏ చర్యలు తీసుకోవాలో నిర్ణయించడం కొరకు కాంగ్రెస్ పక్ష నాయకులు, ఎంఐఎం శాసనసభ పక్ష నాయకులు, అందరు ఫ్లోర్ లీడర్స్‌తో ఒక కమిటీ వేసుకొని, ఆ కమిటీ ద్వారా తమరికి విన్నవించడం జరుగుతుందని బిఏసి సమావేశంలో నిర్ణయించడం జరిగింది. త్వరలోనే ఈ దిశగా చర్యలు తీసుకుంటామని తెలియజేసుకుంటున్నాను.

అలాగే ఎసిడిపి నిధుల గురించి కూడా శ్రీధర్‌బాబుగారు చెప్పారు. శాసనసభ్యులందరూ ఈ నిధులు కావాలని కోరుకుంటారు. ప్రజల సమస్యలు పరిష్కరించాలంటే ఈ ఫండ్స్ కావలసి ఉంటుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతాము. ఇంతకుముందు ఈ ఎసిడిపి నిధులను ఇన్‌చార్జి మినిస్టర్‌ద్వారా ఖర్చు పెట్టించేవారు. ఈ విషయంలో అందరు నాయకులు గౌరవ ముఖ్యమంత్రిగారిని కలిసి, సార్ ఈ విధానం వద్దు, ఎసిడిపి ఫండ్స్‌ని ఖర్చుపెట్టే అధికారం పూర్తిగా శాసనసభ్యులకే ఇవ్వాలని అడిగితే, ముఖ్యమంత్రిగారు వెంటనే, ఉదారంగా అంగీకరించడమేగాక, ఆ ఫండ్ రూ.1.50 కోట్లు ఉంటే, దానిని రూ.3 కోట్లుకు పెంచి, అపోజిషన్ శాసనసభ్యుల మీద ఇన్‌చార్జి మంత్రుల పెత్తనం వద్దు, మీరే ఖర్చుపెట్టుకోండని ఉదారంగా నిర్ణయం తీసుకున్నారు. వారి ఉదారత్వాన్ని దయచేసి మీరు అర్థం చేసుకోవాలి. మంచి జరిగినప్పుడు దానిని గుర్తించి, మంచిగా చెప్పాలి. ముఖ్యమంత్రిగారు మంచి పని చేశాడని మీరు అనాలి.

అసెంబ్లీ సమావేశాల సమయాన్ని పెంచాలని కూడా శ్రీధర్‌బాబుగారు చెప్పారు. మనం ఒకసారి ఇప్పుడు జరుగుతున్న సమావేశాల పనితీరు, ఇంతకుముందు అంటే 2000వ సంవత్సరం తరువాత జరిగే సమావేశాలు ఒకసారి గుర్తుచేసుకుంటే, ఇంత క్వాలిటేటివ్‌గా జరగలేదు. ఇది మనం ఒప్పుకోవలసిన విషయం. గతంలో సమావేశాలు సగం రోజు నడిచేవి. అందులో సగం ధర్నాలు, ఒకరినొకరు తిట్టుకోవడం ఇలా జరిగేది. ఇప్పుడా పరిస్థితి లేదు. ప్రశాంతంగా, సజావుగా జరుగుతున్నదంటే దానికి ప్రతిపక్ష సభ్యుల సహకారం కూడా

ఒక కారణమే. మనందరం కూడా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నాము కాబట్టే, ఈ శాసనసభ పనిదినాలు నాణ్యమైన పనిదినాలు, అంటే క్వాలిటేటివ్ వర్కింగ్ డేస్ జరిగాయి. వర్కింగ్ అవర్స్ కూడా బాగా జరిగాయి. అందులో ఎలాంటి సందేహం అవసరం లేదు. ఒక్కొక్కవద్దమీద కనీసం పది మంది సభ్యులు, ఒక్కొక్కరు అరగంట సేపు మాట్లాడారు. మా సభానాయకుడు అందరికీ అవకాశం ఇవ్వాలని, చర్చలు బాగా జరగాలని, ఏ పార్టీ అయినా సరే, అందరికీ అవకాశం ఇవ్వండని చెప్పారు. తమరు కూడా ఆ విధంగానే సభను జరిపారు. పనిదినాలు కూడా పెంచుకుందాం. కాని పనిదినాల కంటే, పని గంటలు బాగా జరగాలి.

అలాగే కాన్‌స్టిట్యూషన్ క్లబ్ గురించి కూడా సభ్యులు ప్రస్తావించారు. ఈ సంస్థ యొక్క గౌరవం పెంచడంలో పాత్ర వహించినటువంటి సభ్యుల గౌరవం, అది మాజీ సభ్యులు కావచ్చు, సిట్టింగ్ సభ్యులు కావచ్చు. వారి గౌరవాన్ని కాపాడేవిధంగా ఇటువంటి ఒక ఇన్‌స్టిట్యూషన్ ఏర్పాటు కావాలని ముఖ్యమంత్రిగారు కూడా అభిప్రాయపడుతున్నారు. మొన్న బిఎసి సమావేశంలో భట్టివిక్రమార్కగారు కూడా ఈ అంశాన్ని లేవనెత్తారు. ఢిల్లీలో ఎం.పి.ల కొరకు ఇలాంటి కాన్‌స్టిట్యూషన్ క్లబ్ ఉన్నది. అక్కడ అందరూ ఎంపిలు పార్టీలకతీతంగా కలుస్తారు. నాలెడ్జి ఎక్స్చేంజ్ చేసుకుంటుంటారు. మీ ప్రాంతంలో ఏం సమస్యలుంటాయి, మా ప్రాంతంలో ఎలా ఉంది, ఎక్కడెక్కడ ఏమి జరుగుతున్నది, భారతదేశం కేంద్రంగా అక్కడ మంచి చర్చలు జరుగుతుంటాయి. అలాగే ఇతర దేశాలనుండి పార్లమెంటు సభ్యులు వచ్చినప్పుడు వారు అక్కడికి రావడం, చర్చలు జరగడం, అంతా చాలా బ్రహ్మాండంగా ఉంటుందని ముఖ్యమంత్రిగారు చెబుతుంటారు. అదే తరహాలో మన రాష్ట్రంలో కూడా కాన్‌స్టిట్యూషన్ క్లబ్ ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని వారు తరచు మాతో చెబుతుంటారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాజీలు, సిటింగ్‌లు అందరూ అందులో సభ్యులుగా ఉండి, పాతతరం నాయకులు వారివారి అనుభవాలు యువకులు, కొత్త శాసనసభ్యులు తెల్సుకుని, ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందిస్తూ, మంచి చేసే విషయంలో Knowledge Exchange Centreగా ఈ Constitution Club ఉపయోగపడుతుంది. ఈ క్లబ్‌కి వేరే రాష్ట్రాల్లో అఫిలియేషన్ ఉంటుంది. ఆ రాష్ట్రాల్లో ఉన్న క్లబ్‌లకు చెందిన శాసనసభ్యులు ఇక్కడికి వస్తారు. ఈ విధంగా మంచి వాతావరణం ఏర్పడుతుంది.

2.40 మ. అదే విధంగా శాసన సభ, శాసన మండలి మరియు రెండింటికీ సంబంధించిన సంయుక్త కమిటీలను కూడా తొందరలోనే ఏర్పాటు చేసుకుంటున్నాము. అన్ని కమిటీల్లో అందరు శాసన సభ్యులకు ప్రాతినిధ్యం ఉండాలనేది గౌరవ సభా నాయకుల యొక్క ముఖ్య ఉద్దేశం. కోటా ప్రకారం ఒకటో రెండో తక్కువైతే కూడా, గౌరవ సభ్యులు మల్లు భట్టి విక్రమార్క గారు ముఖ్యమంత్రిగారిని కోరారు. ముఖ్యమంత్రిగారు ఏం పరవాలేదు ఇవ్వండి అని చెప్పారు. ప్రజాస్వామ్య పద్ధతిలో అందరు సభ్యులకు సభ్యత్వం ఉండాలి. కమిటీల నిర్వహణ కూడా గుణాత్మకంగా ఉండాలి. అది రెండవ శాసన సభలో నిరూపిద్దామని అన్ని కమిటీలను తొందరలోనే ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. కమిటీ మెంబర్లు కూడా తరచుగా వేరే రాష్ట్రాలకు వెళ్లి సందర్శించి, ఆయా రాష్ట్రాల్లో జరుగుతున్నది ఏమిటి అనే విషయాలను తెలుసుకోవాలి. వేరే రాష్ట్రాల వారిని మన రాష్ట్రాలకు పిలుచుకుని knowledge exchange చేసుకోవాలన్నది ముఖ్యమంత్రి గారి ఉద్దేశం. అంటే పరిపాలనలో ఒక మంత్రిగా లేకపోయినప్పటికీ కమిటీల ద్వారా అందరు శాసన సభ్యులు భాగస్వామ్యం పొందే విధంగా కమిటీల కార్యాచరణ రూపొందించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు చెప్పడం జరిగింది. శాసన సభ సభ్యులు మరియు శాసన మండలి సభ్యులు ఈ కమిటీల్లో సభ్యులుగా ఉంటారు కాబట్టి, అందరు శాసన సభ్యులను కమిటీల్లో చురుకుగా పని చేయాలని గౌరవ సభా నాయకులు భావిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ సభ్యులు నిరసన తెలుపుతాం, ప్రొటెస్ట్ చేస్తాం అనే ఉద్దేశంతో ఉన్నట్టు ఉన్నారు. ఇది మన సభ. కాబట్టి, సొంత సంస్థ మీదనే ప్రొటెస్ట్ చేయవద్దు. ఈరోజు లెజిస్లేచర్ మీద పద్దు ఉంది. కాబట్టి, ఈ పద్దు సందర్భంగా అటువంటి ఆలోచన ఏమైనా ఉంటే గౌరవ కాంగ్రెస్ సభ్యులు విరమించుకోవాలని కోరుకుంటున్నాను. ఏది ఏమైనా సరే, మనందరం బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు, ప్రజల కోసం, ప్రజలకు ఉపయోగపడే చట్టాలను రూపొందించే అత్యుత్తమ ప్రజా వేదిక ద్వారా

మనందరం బాధ్యత వహించి సభా గౌరవాన్ని కాపాడాలని, అదే విధంగా కట్‌మోషన్స్‌ను విరమించుకుని నేను ప్రవేశపెట్టిన పద్దును ఆమోదించాలని తమరి ద్వారా గౌరవ సభ్యులందరికీ మనవి చేస్తున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు శాసనసభ చాలా బాగా నడుస్తోందని, శాసనసభా వ్యవహారాలకు సంబంధించి చాలా స్వీట్‌గా చెప్పారు. కానీ, ఈరోజు మాకు చాలా బాధ కలిగిన అంశం ఒకటి ఉంది. ఈరోజు చాలా మంది ఛీఫ్ విప్ గారు గాని, విప్స్ గాని పార్లమెంటరీ ఎఫైర్స్ మంత్రిగారికి సహకరించి ఫ్లోర్ కో-ఆర్డినేషన్ అంశంలో ఆలోచన చేసే కార్యక్రమాన్ని మరిచిపోతున్నారనేది మా ఆవేదన. ఉదయం ఐ.టి.ఐ.ఆర్.కి సంబంధించిన అంశంలో ప్రశ్నోత్తరాల సందర్భాన్ని పురస్కరించుకుని మాకు పూర్తి స్థాయిలో సమాధానం రాలేదని పత్రికా సమావేశాన్ని నిర్వహిస్తున్న తరుణంలో, ఆ సమయం చూసి మున్సిపాలిటీకి సంబంధించిన ప్రధానమైన చట్టాన్ని పాస్ చేసే కార్యక్రమం దొంగచాటున చేసినందుకు బాధపడుతున్నాము.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, బిల్లు ప్రవేశ పెట్టే సమయంలో వారు సభలో ఉండకూడదన్న ఉద్దేశం మాకు లేదు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభలో ఉన్నా మాకు పెద్ద నష్టం ఏమీ లేదు. వారు ప్రెస్ మీట్‌కి వెళ్తున్నారని మాకు తెలిసి ఉంటే తప్పకుండా వెళ్లి వారిని పిలిచేవాళ్లం. వాళ్లు సభ నుండి వెళ్లిపోయారని అనుకున్నాము. అంతే తప్ప వేరే ఉద్దేశం ఏమీ లేదు. ఒకవేళ మా విప్‌లు, ఛీఫ్ విప్‌ల మధ్య ఏమైనా కోఆర్డినేషన్‌లో వారికి ఏమైనా పొరపాట్లు కనిపిస్తే తప్పకుండా వాటిని సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తాం. కానీ, వాళ్లు లేకుండా బిల్లు ప్రవేశ పెట్టి పాస్ చేసుకోవాలనే ఉద్దేశం మాకు లేదు. వాళ్లు ఉన్నా ఒకటే, లేకున్నా ఒకటే, బిల్లు పాస్ కాదు అనే భయం మాకు లేదు. కాబట్టి, మేము లేని సమయం చూసి బిల్లు ప్రవేశ పెట్టారనే మాట మాత్రం అనవద్దని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

(గౌరవ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులు శ్రీధర్ బాబు గారికి నా విజ్ఞప్తి ఏమంటే, ప్రతి శాసన సభ్యునికి ఈరోజు జరిగే అజెండా వచ్చింది. మేము అజెండా ప్రకారం పోతున్నాము తప్పితే అజెండాను కాదని పోవడంలేదు. అజెండా ప్రకారం సభలో ఉండాల్సిన బాధ్యత మీది. ప్రెస్ మీట్ పెట్టాలని అనుకున్నప్పుడు కొంత మంది సభ్యులు అక్కడికి వెళ్లి కొంత మంది సభ్యులు సభలో ఉండవచ్చు. మీరు సభలో లేకుండా చూసి బిల్ పాస్ చేసే ఉద్దేశం మాకు లేదు. అది మంచి సంప్రదాయం కాదు. మీరంటే మాకు గౌరవం ఉంది. భట్టి విక్రమార్క గారు, శ్రీధర్ బాబు గారు, ఇద్దరూ చాలా సీనియర్ సభ్యులు. చాలా కాలం నుండి మనం శాసన సభలో ఉన్నాము. కాబట్టి, ఆ మాటలను విరమించుకోవాలని కోరుతున్నాను.

(గౌరవ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర):- అధ్యక్షా, ఒకవేళ మిమ్మల్ని అన్నామని మీరు భావిస్తే అది కరెక్ట్ కాదు. మీకు ఆ ఉద్దేశం ఆపాదించడం లేదు. ఒకవేళ మీకు అటువంటి ఉద్దేశం కలిగిస్తే మేము విత్‌డ్రా చేసుకుంటాము. కానీ, ప్రభుత్వానికి తప్పనిసరిగా తెలుసు. ఐ.టి.ఐ.ఆర్ అంశం మీద స్పష్టమైన సమాధానం రాలేదు. తప్పనిసరిగా ఈ విషయాన్ని బయటకి వెళ్లి చెప్పాలని ప్రొటెస్ట్‌లో భాగంగా మేము మైక్ కూడా అడగడం జరిగింది. కానీ, మీరు మైక్ కూడా ఇవ్వలేదు. అటువంటి సమయంలో మేము బయటకి వెళ్లి చెప్పి వచ్చేలోపు మీరు బిల్లును ప్రవేశ పెట్టి, పాస్ కూడా అయిపోయిందని అన్నారు. ఇది తప్పు అని మేము అన్నాము. ఫ్లోర్ కోఆర్డినేషన్‌లో మీరు బిల్లు ప్రవేశ పెట్టే సమయంలో మినిమమ్ కర్టసీగా ఆల్ ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడడం, మేము బిల్ పెడుతున్నామని చెప్పడం జరగాలి. మేము మీకు తప్పుని ఆపాదించడంలేదు. ఇది కరెక్ట్ కాదని ప్రభుత్వాన్ని అడుగుతున్నాము. ఇది రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమైన బిల్లు.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- అధ్యక్షా, శాసనసభకు సంబంధించి పద్దుల అంశం వచ్చినప్పుడు యాంటి డిఫెక్షన్ లాకు సంబంధించిన విషయం ప్రస్తావన తీసుకొచ్చాను. గౌరవ శాసనసభాపతిగా ఉన్న మీకు సి.ఎల్.పి. నాయకులు భట్టి విక్రమార్కగారు మేమందరం కలిసి 14.04.2019లో మా పార్టీకి సంబంధించిన గౌరవ శాసనసభ్యులు టి.ఆర్.ఎస్. పార్టీలో చేరుతున్నామని లేఖలు ఇవ్వడం జరిగింది.

2.50 ప.మ. ఆ విషయాన్ని మీ దృష్టికి తీసుకుని వచ్చాము. మొదటి పిటీషన్ ఇచ్చిన తరుణంలో మీరు తప్పకుండా చర్య

తీసుకుంటారని మేము ఆశించాము. ఆ తర్వాత రెండవ పిటీషన్‌ను తేది.24.04.2019నాడు ఇవ్వడం జరిగింది. మరో ఆరు మంది సభ్యులు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. గౌరవ శాసనసభ్యులు లింగయ్యగారు తేది.9.3.2019నాడు, గౌరవ శాసనసభ్యులు ఉపేందర్ రెడ్డిగారు తేది.14.4.2019, సోదరీమణి శ్రీమతి హరిప్రియ నాయక్‌గారు తేది.10.03.2019 నాడు టిఆర్ఎస్ పార్టీలో చేరారు.

మిస్టర్ స్పీకర్:- శ్రీధర్ బాబుగారూ, మీరిచ్చిన డిస్‌క్వాలిఫికేషన్ పిటిషన్లు పెండింగ్‌లో లేవు. అన్నింటిని డిస్‌పోస్ చేశాము. మీరు పిటిషన్ ఇచ్చిన వెంటనే చర్యలు తీసుకోవడానికి వీలు కాదు. మేము కూడా సదరు పిటిషన్లు పరిశీలించాల్సి ఉంటుంది. అన్ని పిటిషన్లను కూలంకషంగా పరిశీలించి డిస్‌పోస్ చేశాము. There is no Petition pending with me. I had already disposed of all the Petitions after examining them.

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి (భూపాలపల్లి) :- అధ్యక్షా, శాసనసభ్యులు శ్రీధర్‌బాబుగారు పార్టీ డిఫెక్షన్ మీద మాట్లాడారు. 12 మంది శాసనసభ్యులు రాజ్యాంగబద్ధంగా టీఆర్ఎస్ పార్టీలో చేరారు. రాజస్థాన్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది, ఆరు మంది బిఎస్‌పి పార్టీ శాసనసభ్యులను ఏ రకంగా అధికార పార్టీలోకి మెర్జ్ చేసుకున్నారో చెప్పాలని వారిని కోరుతున్నాను. భారత పార్లమెంట్ అందరికి దిక్సూచి. తెలంగాణ రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యులు, రాజ్యసభ ఉపాధ్యక్షులను మెర్జ్ చేసుకున్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. గోవాలో గోమాంతక్ పార్టీ సభ్యులను మెర్జ్‌చేసుకున్న సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను. ఇది కొత్తగా ఈ శాసనసభలో జరిగిన అంశం కాదు, ఇలాంటి సంఘటనలు భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో అనేక రాష్ట్రాల్లో జరుగుతున్నాయి. జరిగిపోయిన విషయాన్ని మీకు ఆపాదిస్తూ వారు మాట్లాడటం మంచి పద్ధతి కాదు. వారు ఇంకా చాలా విషయాలు మాట్లాడారు, కోర్టుకు కూడా వెళ్లి పిటిషన్లు వేసుకున్నారు. మేము ఏ పరిస్థితినైనా ఎదుర్కొవడానికి, సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. అయిపోయిన అంశాన్ని పదేపదే ప్రస్తావన చేయడం మంచి పద్ధతి కాదు. తక్షణమే వారు మాట్లాడిన మాటలను ఉపసంహరించుకోవాలని, ఇలాంటి వ్యాఖ్యలను పదేపదే చేసి శాసనసభ గౌరవాన్ని తగ్గించవద్దని కోరుతున్నాను.

MR. SPEAKER:- Now, I request the Minister for Law to reply to the Demand for Grants relating to Administration of Justice.

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి (నిర్మల్):- అధ్యక్షా, న్యాయశాఖ పద్దులపైన గౌరవ సభ్యులు కౌసర్ మొహినుద్దీన్ గారు, హనుమంత్ పిండేగారు, శ్రీధర్‌బాబు గారు, కాలే వెంకటేష్ గారు, క్రాంతి కిరణ్‌గారు మరియు కోరుకంటి చందర్‌గార్లు మాట్లాడి తగు సూచనలు చేయడం జరిగింది. వాటన్నింటిని స్వాగతిస్తున్నాను. తెలంగాణ రాష్ట్రన్యాయశాఖ ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు కృషిచేస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు గారి నాయకత్వంలో తెలంగాణకు ప్రత్యేక హైకోర్టును పోరాడి సాధించుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఒప్పందంలో హైకోర్టు సపరేట్‌గా ఉండాలన్న భావనతో దాదాపు నాలుగున్నర సంవత్సరాలు పోరాటం చేశారు. ముఖ్యమంత్రి గారు ఎన్నో సందర్భాలలో సుప్రీం కోర్టులో, కేంద్రంలో ఉన్న న్యాయశాఖ మంత్రిగారికి, ప్రధానమంత్రిగారికి ఇవన్నీ విషయాలను ప్రస్తావించిన తర్వాత చివరకు జనవరి1, 2019వ సంవత్సరం నుంచి నూతనంగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టును సాధించుకొని ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగింది. ఇది గొప్ప విషయమని తెలియజేస్తున్నాను.

రాష్ట్రప్రజలకు సత్వర న్యాయం అందించే విధంగా అనేక కోర్టులను అవసరానికి అనుగుణంగా ఏర్పాటు చేయనున్నాము. హైకోర్టు, జిల్లా కోర్టు, మున్సిఫ్ కోర్టులు, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, స్పెషల్ కోర్టులు ఇందులో భాగమై ఉన్నాయి. పేదలు బలహీనవర్గాల వారికి న్యాయపరమైన భరోసా కలిగించడానికి రాష్ట్రన్యాయసేవలు స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీని సమర్థవంతంగా నడుపుతున్నావు. పెండింగు కేసుల పరిష్కారానికి లోక్‌అదాలత్‌ను నిర్వహిస్తున్నాము. న్యాయపరమైన అవగాహన కార్యక్రమాలు చట్టపరమైన విషయంలో చట్టపరమైన అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహిస్తున్నావు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం జాతీయంగా ఉత్తమ న్యాయ విశ్వవిద్యాలయంగా గుర్తించబడింది. నేషనల్ అక్రిడేషన్ కౌన్సిల్ ప్రకారం మొత్తం 4 పాయింట్ల స్కోరులో 3.60 శాతంగా

దేశంలోనే అత్యధికమైన స్కోరును సాధించింది. నల్సార్ విశ్వవిద్యాలయంలో న్యాయ విద్యకు సంబంధించినకోర్సులను నిర్వహించడమే కాకుండా న్యాయవాదులకు వివిధ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తుంది.

తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సంక్షేమ ట్రస్టు గురించి తెలంగాణ రాష్ట్ర పోరాటంలో ముఖ్యమంత్రి గారే స్వయంగా న్యాయవాదుల సలహాలు సూచనలు తీసుకుని సంక్షేమ ట్రస్టుకు వంద కోట్ల రూపాయలను కేటాయించి వాటి మూలధనంతో వచ్చిన ఇంట్రెస్ట్‌తో వారి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ఈ ట్రస్ట్ ద్వారా న్యాయవాదుల సంక్షేమానికి అనేక పథకాలను వినియోగంలోకి తెచ్చాము. న్యాయవాదుల కుటుంబ సభ్యులకు రూ.2లక్షలను హెల్త్ ఇన్సురెన్స్ చేయడం జరిగింది. ఆరోగ్య బీమా క్రింద రూ.10లక్షలు వ్యక్తిగత ప్రమాద బీమాను కూడా చేయడం జరిగింది. గతంలో అడ్వకేట్ల సంఖ్య తక్కువగా ఉండేది, ఇప్పుడు 23,000 అడ్వకేట్లు నమోదు చేసుకోవడం జరిగింది. అడ్వకేట్లతోపాటు వారి కుటుంబసభ్యులైన భార్య, ఇద్దరు పిల్లలకు హెల్త్ ఇన్సురెన్స్ వర్తింపచేయడం జరిగింది. 23,000 మంది అడ్వకేట్లు వారి కుటుంబ సభ్యులు అంటే దాదాపు 85వేల మంది న్యాయవాదుల కుటుంబాలకు హెల్త్ ఇన్సురెన్స్‌ను ఇవ్వడం మూలంగా వాళ్లంతా సంతోషంగా ఉన్నారు. వాళ్లు ఆసుపత్రికి వెళితే ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా రెండు లక్షల రూపాయల వరకు ఆరోగ్య బీమా ద్వారా వైద్యం చేయించుకోవచ్చు.

శ్రీధర్ బాబుగారు నల్సార్ విశ్వవిద్యాలయానికి సంబంధించిన అంశాలు చెప్పారు. నల్సార్ విశ్వవిద్యాలయం సహకారంతో ఉన్నత న్యాయస్థానం మరియు క్రింది న్యాయస్థానంలోని న్యాయవాదులకు శిక్షణ కోర్సులు ఇవ్వడానికి 274మంది యువ న్యాయవాదులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. రెండు సంవత్సరాలకు మించి 5 సంత్సరాల లోపు ప్రాక్టీసు కలిగిన యువ న్యాయవాదులకు పుస్తకాలు, బీరువాలు, ఫర్నిచర్ మఱియు కార్యాలయాలు ఏర్పాటు కొరకు రూ.10వేలు శిక్షణ అయిన తర్వాత ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది.

3.00 మ. అదేవిధంగా శ్రీధర్‌బాబు గారు బార్ అసోసియేషన్‌లకు ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం లేదని చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 90 బార్ అసోసియేషన్‌లకు ఒక్కొక్క దానికి రూ.90/- లక్షల వరకు ఇవ్వడం జరిగిందని మీద్వారా తెలియజేస్తున్నాను. పూర్తి స్థాయి హైకోర్టును కూడా ఏర్పాటు చేసుకున్నాం. దీనితోపాటు రెవిన్యూ జిల్లాలలో కొత్తగా ఏర్పాటు చేయనున్న 23 అదనపు జ్యుడిషియల్ కోర్టుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు చేయడం జరిగింది. నూతన జిల్లాలకు, జిల్లా కోర్టుల ప్రతిపాదన చేయడం కూడా జరిగింది. న్యాయపాలన, మౌలిక సదుపాయాల కోసం అత్యధిక ప్రాధాన్యతను ప్రభుత్వం ఇస్తుంది.

సబార్డినేట్ మరియు న్యాయ స్థానాలలో మినిస్టీరియల్ సిబ్బందితో వివిధ కేటగిరిలలో అటెండర్ స్థాయి నుండి జూనియర్ అసిస్టెంట్ వరకు 1554 ఖాళీలను అతి తొందరలోనే భర్తీ చేయడం జరుగుతుంది. గౌరవ శాసనసభ్యులు కొన్ని ప్రశ్నలను అడగడం జరిగింది. కౌసర్ మొహినుద్దీన్ గారు హైకోర్టు తరలింపు గురించి ప్రస్తావించారు. హైకోర్టును షిఫ్ట్ చేయడానికి ఎటువంటి ఆదేశాలు లేవు. ప్రభుత్వ పరంగా ఎవరూ కూడా దాని గురించి చెప్పలేదు. హైకోర్టు సమాచారం ప్రకారం తరలింపు ప్రతిపాదన ఎక్కడా లేదు.

ہائی کورٹ کو پرانے شہر سے منتقل کرنے کا حکومت کا کوئی ارادہ نہیں ہے۔ اس سلسلہ میں کوئی جی او جاری نہیں کیا گیا۔ اسی طرح لوور کورٹس میں انڈر سیکرٹریز جونیئر اسسٹنٹ تک کی 1554 خالی جائیدادوں کو جلد سے جلد پُر کرنے کی تجویز ہے۔ یہ ہم آپ کو بتانا چاہتے ہیں۔

శ్రీధర్ బాబుగారు నల్సార్ విశ్వవిద్యాలయానికి బడ్జెట్ తక్కువగా ఇచ్చారని చెప్పారు. ఈసారి దానిని దృష్టిలో పెట్టుకుని రూ.15/- కోట్లు బడ్జెట్‌లో అదనంగా ప్రతిపాదించడం జరిగింది. నల్సార్ విశ్వవిద్యాలయానికి సంబంధించిన అవసరాలు దీనిద్వారా పూర్తిగా తీరుతాయని నేను భావిస్తున్నాను.

కోర్టు భవనాలకు కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నది. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న అన్ని భవనాలను పూర్తి చేయడం జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అలాగే ట్రస్ట్ న్యాయవాదుల తల్లిదండ్రులకు ఆరోగ్య బీమా కల్పించాలని వారు కోరడం జరిగింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో

మళ్లీ శాసనసభ సమావేశంలో చర్చించి, ముఖ్యమంత్రి గారి ఆమోదంతో, వారి తల్లిదండ్రులు కూడా దీంట్లో లబ్ధి పొందే విధంగా తప్పకుండా ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు కాలేరు వెంకటేష్ గారు న్యాయవాద వృత్తిలో ఉండి, శాసన సభ్యులుగా ఎన్నికయ్యారు. న్యాయవాదులకు సంబంధించిన విషయంలో అన్నింట్లో ముందుండాలని వారు కూడా జిల్లా పోలీస్ ప్రాసిక్యూషన్‌లో సలహా ఇవ్వడానికి ప్రతిపాదన తీసుకురావడం జరిగింది. ఈ విషయాన్ని హోంశాఖ దృష్టికి తీసుకువచ్చి, పరిశీలించడం జరుగుతుంది. అలాగే అడ్వకేట్ హౌజింగ్ సొసైటీ గురించి కూడా వారు అడిగారు. న్యాయవాదులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చే విషయం గురించి ప్రస్తావన చేయడం జరిగింది. అదేవిధంగా జూనియర్ అడ్వకేట్‌లకు శిక్షణ ఇవ్వాలని వారు కోరడం జరిగింది. కాబట్టి వీటన్నింటి పైన దృష్టి పెట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శాసన సభ్యులు కోరుకంటి చందర్‌గారు గోదావరిఖనిలోని రామగుండం నియోజకవర్గంలో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టును, సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టుగా ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. బార్ అసోసియేషన్ ద్వారా మాకు గాని, హైకోర్టుకి గాని ప్రతిపాదన పంపినట్లయితే, దానిని పరిశీలించి, అక్కడ అవసరమనుకుంటే తప్పకుండా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం తరపున ప్రయత్నం చేస్తామని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. న్యాయశాఖలో కట్ మోషన్స్ ఏమి లేవు కాబట్టి ఈ పద్దులను ఆమోదించాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ దాస్యం వినయ్ భాస్కర్ (వరంగల్ వెస్ట్):- అధ్యక్షా, తమరి అధ్యక్షతన గత వారం నుండి సభ సజావుగా నడుస్తోంది. గౌరవ శాసన సభ్యులు శ్రీధర్‌బాబు గారు మాట్లాడుతూ, చీఫ్ విప్ మరియు విప్‌ల బాధ్యతల గురించి ప్రస్తావించడం జరిగింది. మేము మా బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నాం. పద్దుల మీద మాట్లాడేది ఐదు, ఆరుగురు సభ్యులే. వాళ్ల సభ్యుల్లో రోజు ఇద్దరో, ముగ్గురో హాజరవుతున్నారు. వారి దగ్గరికి వెళ్లి స్వయంగా అడగడం, సమాచారం కూడా ఇవ్వడం జరుగుతున్నది. వారితోపాటు ఎంఐఎం సభ్యుల దగ్గరికి కూడా వెళ్లడం జరుగుతోంది. నేను, మా విప్‌లు బ్రహ్మాండంగా పని చేస్తున్నాం. మీరు చూస్తున్నారు. మేము ఇంత సక్రమంగా చేసినా కూడా వారు ఆ విధంగా మాట్లాడటం బాధాకరం. కాబట్టి వారు మాట్లాడిన మాటలను రికార్డుల నుంచి తొలగించాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

MR. SPEAKER:- I request the Minister for Finance to reply the Demands for Grants relating to Fiscal Administration, Planning, Surveys and Statistics.

శ్రీ టి. హరీష్‌రావు:- అధ్యక్షా, మా శాఖకు సంబంధించి ఎవరికి ఎటువంటి అనుమానాలు రాలేదు. ఎవరూ కూడా దీనిమీద మాట్లాడలేదు. ఒకవేళ రేపు సబ్జెక్ట్ గురించి ఎవరైనా మాట్లాడదలచుకుంటే, రేపు అప్రాప్రియేషన్ బిల్లు ఉంది. దాంట్లో గౌరవ సభ్యులు మాట్లాడితే, నేను సమాధానం చెబుతాను. కాబట్టి, ఈ పద్దును గౌరవ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

DEMAND NO. XIX - INFORMATION AND PUBLIC RELATIONS

Mr. Speaker:- The question is:

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 250,06,05,000/- for Information and Public Relations Rs. 100/-

పౌర సేవా హక్కుల అమలు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 250,06,05,000/- for Information and Public Relations Rs. 100/-

వివిధ పథకాలకు సంబంధించి ప్రభుత్వం ప్రసార మాధ్యమాలకు జారీ చేసే అడ్వర్టయిజ్‌మెంట్‌ల జారీలో పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 250,06,05,000/- for Information and Public Relations Rs. 100/-

ప్రభుత్వ శాఖలు అందించే సేవలకు సంబంధించి కాల పరిమితిని సక్రమంగా అమలు పరచనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 250,06,05,000/- for Information and Public Relations Rs. 100/-

వివిధ వార్త మాధ్యమాలకు చెందిన ఫొటో గ్రాఫర్లను, ఫొటో జర్నలిస్టులుగాను, వీడియో గ్రాఫర్లను, జర్నలిస్టులుగాను గుర్తించనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 250,06,05,000/- for Information and Public Relations Rs. 100/-

చిన్న వార్త పత్రికల అభివృద్ధికి ప్రభుత్వం సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 250,06,05,000/- for Information and Public Relations Rs. 100/-

రాష్ట్రంలో జర్నలిస్ట్‌ల సంక్షేమానికి తగిన చర్యలను తీసుకొనందుకు నిరసనగా.

(PAUSE)

The Motion was negatived and the Cut-Motions were lost.

MR. SPEAKER:- Now, voting on Demands for Grants. The question is:

"That the Government be granted a sum not exceeding Rs.21,81,39,000/- under Demand No.II (2) - Governor and Council of Ministers."

"That the Government be granted a sum not exceeding Rs.169,74,29,000/- under Demand No.IV (4) - General Administration and Elections."

"That the Government be granted a sum not exceeding Rs.250,06,05,000/- under Demand No.XIX (19) - Information and Public Relations."

"That the Government be granted a sum not exceeding Rs.140,28,47,000/- under Demand No.I (1) - State Legislature."

"That the Government be granted a sum not exceeding Rs.578,29,40,000/- under Demand No.III (3) - Administration of Justice."

"That the Government be granted a sum not exceeding Rs.18303,38,62,000/- under Demand No.IX (9) - Fiscal Administration, Planning, Surveys and Statistics."

(PAUSE)

The Motion was adopted and Demands were granted.

MR. SPEAKER:- The House is adjourned to meet at 10.00 a.m.,on Sunday, the 22nd September, 2019.

(The House then adjourned at 03.08 PM to meet again at 10.00 a.m., on Sunday, the 22nd September, 2019)

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."